

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 199 పేజీలు: 8+16 వెల: 6.50

## ఆందోళనలతో బెంగాల్ ఉక్కిరి బిక్కిరి

5లో

## హిందూ మైనార్టీల భద్రతకు కట్టుబడి ఉన్నాం: యూనస్

## అంతరిక్షంలోకి బుల్లి రాకెట్లు



### షార్‌లో ఎస్ఎస్ఎల్‌వి డి3 రాకెట్ ప్రయోగం సక్సెస్

### కక్ష్యలోకి ప్రవేశించిన ఇఒఎస్-08, మరో సూక్ష్మ ఉపగ్రహం

### ఈ విజయం చిన్నదైనా పెద్ద ప్రయోగం: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట, ఆగస్టు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** వరలక్ష్మీ వ్రతం పర్వదినం రోజున భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు 'లక్ష్మీ' కటాక్షం లభించింది. విదేశీ రాకెట్లు ప్రయోగించుకోవడానికి శాస్త్రవేత్తలకు మరో అస్త్రం చేతి కొచ్చింది. ఇప్పటిదాకా పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి, ఎల్‌విఎం3 వంటి పెద్ద రాకెట్ల ద్వారా స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న ఇస్రో ఇకపై ఎస్ఎస్ఎల్‌వి రాకెట్లను కూడా ప్రయోగించుకోవచ్చు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌ను మొదలుపెట్టిన తర్వాత శాస్త్రవేత్తలు ఇప్పటికి రెండు బుల్లిరాకెట్లు ప్రయోగించారు. శుక్రవారం ఉదయం మూడవ డెవలప్‌మెంటల్ రాకెట్ శ్రీహరికోట నుంచి రివ్వున >>2

# బిజెపిలో బిఆర్ఎస్ విలీనం తథ్యం!

- ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- కెసిఆర్‌కు గవర్నర్, కెటిఆర్‌కు కేంద్ర పదవి!
- కవితకు బెయిల్ పక్కా, రాజ్యసభ సీటు ఖాయం!
- అసెంబ్లీ విపక్ష నేతగా హరీష్ రావు..
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం సంచలన అంచనాలు



శుక్రవారం న్యూఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేతో భేటీ అయిన సిఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు16:** తెలంగాణ పిసిసి అధ్యక్షుడు,ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేస్తూ త్వరలోనే బిజెపిలో బిఆర్ఎస్ విలీనమవుతుందని జోస్యం చెప్పారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం తర్వాత కెసిఆర్‌కు గవర్నర్ పదవి,కెటిఆర్‌కు కేంద్ర మంత్రి పదవిని బిజెపి ఇస్తుందని పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా హరీశ్‌రావు నియమితులవుతారని చెప్పారు. బిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బిజెపిలో విలీనం కాగానే లిక్కర్ స్కామ్‌లో ఉన్న కవితకు బెయిల్ కూడా వస్తుందని పేర్కొన్నారు. నాలుగు రాజ్యసభ సీట్లకు సమానంగా బెయిల్ ఇస్తారని వ్యాఖ్యానించారు. విలీనంలో భాగంగా ఆమెను రాజ్యసభకు పంపుతారని అన్నారు.

ఇప్పుడు తన వ్యాఖ్యలను బిఆర్ఎస్ నేతలు ఖండించినా అది ఎప్పటికైనా విలీనం తథ్యమన్నారు. బిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బిజెపిలో విలీనమయ్యే అవసరం ఉందని, వీరి అవసరం బిజెపికి ఉందని చెప్పారు. రేవంతన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క పథకం కూడా ఆగలేదని, ప్రతి నెలా ప్రతి నెలా 1వ తేదిన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. గతంలో కెసిఆర్ నిధులన్నీ కాంట్రాక్టర్లకే ఇచ్చాడని ఆరోపించారు. తమ ప్రభుత్వం ప్రాధాన్యత ప్రకారం రుణమాఫీ చేసిందని తెలిపారు. >>2

### అతి త్వరలోనే కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం

### సిఎం రేవంత్ వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్

2లో



మానసి పరేఖ్



రిషబ్ శెట్టి



నిత్యా మీనన్

## జాతీయ చలనచిత్ర పురస్కారాలు

### ఉత్తమ నటుడు: రిషబ్ శెట్టి

### ఉత్తమ నటి: నిత్యామీనన్, మానసి పరేఖ్

### ఉత్తమ చిత్రం : ఆట్టం









### ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రం: కార్తికేయ-2

### ఉత్తమ ప్రాంతీయ కన్నడ చిత్రం: కెజిఎఫ్-2

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** కేంద్ర ప్రభుత్వం 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రకటించింది. ఉత్తమ చిత్రం అవార్డు మలయాళ సినిమా 'ఆట్టమ్'ను వరించింది. ఉత్తమ నటుడు పురస్కారం 'కాంతార' సినిమాకుగాను రిషబ్‌శెట్టికి దక్కింది. ఇక ఉత్తమ నటి పురస్కారానికి తిరుచిత్రంబళం చిత్రంలో నటించిన నిత్యామేనన్, కచ్ ఎక్స్‌ప్రెస్‌లో నటించిన మానసి పరేఖ్‌లను జ్యూరి సంయుక్తంగా ఎంపికచేసింది. >>7

# వికసిత నగరం హైదరాబాద్

### పరిశ్రమలు, సేవారంగాల్లో సత్తా ఉన్న నగరం

### ఫోర్త్ సిటీ ఏర్పాటులో సిఎం రేవంత్ రెడ్డి విజన్ అద్భుతం


### త్వరలో హైదరాబాద్‌కు వస్తానన్న యాంగ్ లియూ

### ఫాక్స్‌కాన్ చైర్మన్ లియూ ఢిల్లీలో సిఎంతో భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు16:** ఇండస్ట్రీ,సర్వీస్ సెక్టార్లతో పాటు అన్ని రంగాల్లో విస్తరించే సత్తా హైదరాబాద్ నగరానికి ఉందని అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూ అన్నారు. ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూ నేతృత్వంలోని ఆ కంపెనీ ప్రతినిధి బృందం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయన అధికారిక నివాసంలో శుక్రవారం ఉదయం సమావేశమైంది. హైదరాబాద్ నగరానికిఉన్న చరిత్ర... పారిశ్రామిక సంస్థల విస్తరణకు ఉన్న అనుకూలత,అద్భుతమైన వాతావరణ పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫాక్స్‌కాన్ బృందానికి వివరించారు. 430 ఏళ్ల కింద పునాది రాయి పడిన హైదరాబాద్ కాలక్రమంలో మూడు నగరాలుగా అభివృద్ధి చెందిన తీరును ముఖ్యమంత్రి తెలియజేశారు.

ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక అభివృద్ధిలో వైరుధ్యాలు లేకపోవడం తోనే హైదరాబాద్ వేగంగా పురుగోతి చెందుతోం దన్నారు. ఆ అభివృద్ధిని మరింతగా పరుగులు పెట్టించేందుకే తాము ప్రస్తుత ప్రపంచ అవసరా లకు తగినట్లు ఫ్యూచర్ సిటీ పేరుతో నాలుగో నగరానికి (ఫోర్త్ సిటీ) రూపకల్పన చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. ఫోర్త్ సిటీలో విద్యా, వైద్యం, క్రీడా, ఎలక్ట్రానిక్స్- ఎలక్ట్రి కల్, స్కిల్ డెవలప్ మెంట్ ఇలా బహుముఖంగా అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ప్రస్తుత ప్రపంచానికి అవసరమైన స్కిల్స్‌ను యువతకు అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నామన్నారు.

నవతరం పరి శ్రమల అవసరాలు,వాటికి అవసరమైన నైపు ణ్యాలు, భవిష్యత్తులో తాయా పరిశ్రమల అవస రాలు తీర్చే మానవ వనరులను అందించేందుకు అవసరమైన సిలబస్ రూపకల్పనలో ప్రముఖ పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ >>2



ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూ శుక్రవారం న్యూఢిల్లీలో సిఎం రేవంత్‌తో భేటీ దృశ్యం

# అక్టోబర్ 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్

### నేటి నుంచి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్‌కి అవకాశం: టిజిపిఎస్‌సి కార్యదర్శి నవీన్ నికోలస్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వశాఖల్లో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం నిర్వహించనున్న మెయిన్స్ పరీక్షలను అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. మెయిన్స్‌కి అర్హత సాధించిన అభ్యర్థులు తమ హాల్ టికెట్స్‌ను నేటి(ఆగస్టు 17) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి) కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అక్టోబర్ 21నజనరల్ ఇంగ్లీష్(క్వాలీఫైయింగ్ టెస్ట్), అక్టోబర్ 22న పేపర్-1 జనరల్ ఎస్సె, అక్టోబర్ 23న పేపర్-2 హిస్టరీ, కల్చర్ అండర్ జియోగ్రఫీ, అక్టోబర్ 24న పేపర్-3 ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్, అక్టోబర్ 25న పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్, అక్టోబర్ 26న పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్, అక్టోబర్ 27న పేపర్-6 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ >>2



## సెప్టెంబర్, అక్టోబర్‌లో కాశ్మీర్, హర్యానా ఎన్నికలు

### షెడ్యూలు విడుదల చేసిన సిఇసి

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** జమ్ముకాశ్మీర్, హర్యానా రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులమేరకు సెప్టెంబరునెలాఖరులోపు ఎన్నికలు నిర్వహించాలన్న ఆదేశాలకు అనుగుణంగా జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల నిర్వహణకు సిఇసి నోటిఫికేషన్ జారీచేసింది. జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు 2014నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. 2018 నుంచి గవర్నర్ పాలనలో కొనసాగుతోంది. మూడుదశల్లో ఎన్నికలు జరుగతాయని సిఇసి రాజీవ్‌కుమార్‌ప్రకటించారు.

సెప్టెంబరు 18, సెప్టెంబరు 24, అక్టోబరు ఒకటవ తేదీన ఎన్నికలు పోలింగ్ జరుగుతుందని, అక్టోబరు నాల్గవ తేదీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎన్నికల సంఘం శుక్రవారం ప్రకటించింది. ఇందుకోసం ఓటర్ల తుదిముసాయిదా జాబితాను ఈనెల 20వతేదీ ప్రకటిస్తారని, అమర్‌నాథ్ యాత్ర ముగిసిన తర్వాత ఓటర్ల జాబితా ఉంటుందని, సుమారు 87 లక్షలమంది >>2

# మళ్లీ కాళేశ్వరం విచారణ!



### హైదరాబాద్ చేరుకున్న జస్టిస్ పిసి ఘోష్

### ఈసారి విచారణలో కెసిఆర్, హరీష్ రావు!

### సెప్టెంబర్ 5న భూపాలపల్లి కోర్టుకు వెళ్లే అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పిసిఘోష్ శుక్రవారం సాయంత్రం ఐదుగంటలకు హైదరాబాద్‌కు చేరుకున్నారు. రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాశ్ జస్టిస్ ఘోష్ ముందు హాజరయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ప్రాణహిత -చెవెళ్ళ ప్రాజెక్టు రీ ఇంజనీరింగ్ చేయడానికి దారితీసిన పరిస్థితులు వివరించే అవకాశం ఉంటుందని తెలిసింది. మాజీ న్యాయమూర్తి జస్టిస్ పిసిఘోష్ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలను క్షేత్ర స్థాయిలో సందర్శించి వాటి స్థితిగతులను అధ్యయనం చేశారు.ఆ డ్యామ్‌ల భౌతిక పరిస్థితిపై అవగాహన పెంచుకోవడానికి విచారణలో సహకరించడానికి నిపుణుల కమిటీ రూపొందించుకున్నారు. వారి సౌజన్యంతో ఇప్పటికే ఐఎఎస్ క్యాడర్ అధికారులను, ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, రిటైర్డు ఐఎఎస్, ఇంజనీర్ అధికారులను కూడా ఆయన విచారణ చేశారు. కేంద్రజలశక్తి సలహాదారు వెదిర శ్రీరాం, విద్యుత్‌రంగ నిపుణులు కె.రఘు కూడా జస్టిస్ పిసిఘోష్ ముందు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వైఫల్యాలకు కారణమైన లోసుగులను వారు వివరించారు. వారిని కూడా అఫిడవిట్ రూపంలో వాటిని అందించాలని సూచించారు. గత నెలరోజులుగా జస్టిస్ అఫిడవిట్లను విష్లేశించారు. అందులో ఆధారాల ఫలితంగా తదుపరి విచారణ ప్రక్రియను కొనసాగిస్తారు. సాక్ష్యాల నమోదు, క్రాస్‌ఎగ్జామినేషన్ కూడా చేపట్టనున్నారు.

సాంకేతిక అంశాలపై కమీషన్ కసరత్తు దాదాపు పూర్తి కాగా, ఆర్థిక అంశాలపై కూడా దృష్టి సారించే అవకాశం ఉంది. అందుకు సంబంధించిన విషయాలు కాగ్ రిపోర్టులను ప్రామాణికంగా తీసుకొనే అవకాశాలు ఉన్నాయి. కాళేశ్వరం రీడిజైనింగ్ కారణమైన ప్రజాప్రతినిధులను కూడా సమన్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఆగస్టు 31తో జస్టిస్ పిసి ఘోష్ పదవి కాలం ముగయబోతున్నది. విచారణ మధ్యలో ఉండటంతో మరోమారు ఆయన విచారణ కాలపరిమితి పెంచే అవకాశం ఉంది. ఇదిఇలా ఉండగా కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం విషయంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ నీట పారుదలమంత్రి హరీష్‌రావులను సెప్టెం బర్5న విచారణకు హాజరు కావాలని భూపాలపల్లి కోర్టు నోటీసులు జారీ చేసింది.



### 2020 ఆగస్టు 26కు ముందు రిజిస్ట్రేషన్ అయితేనే ఎల్ఆర్ఎస్

### దరఖాస్తుదారుల సందేహాల నివృత్తికి ప్రత్యేక హెల్ప్ డెస్కులు

### మొబైల్ నంబర్ ఒటిపి ద్వారా సవరించుకునే అవకాశం

### ఈ యేడాది జనవరిలో మొదలైన దరఖాస్తుల పరిశీలన

### తాజాగా పురపాలక పట్టణాభివృద్ధి శాఖ నియమ నిబంధనలు జారీ

# ఎల్ఆర్ఎస్‌కు కొత్త నిబంధనలు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** తెలంగాణలో అనుమతి లేని, చట్ట విరుద్ధమైన లేఔట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త నియమ నిబంధనలను జారీ చేసింది. 2020లో జారీ చేసిన జీఓ 131, జీఓ 135 ప్రకారం రాష్ట్రంలో అక్రమ లేఔట్లు ప్లాట్ల క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2020 ఆగస్టు 26 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసిన లే అవుట్లకు మాత్రమే ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని ఉత్తర్వులలో పేర్కొంటూ 2020 అక్టోబర్ 15వ తేదీ లోపు స్వీకరించిన దరఖాస్తులనూ పరిగణనలోనికి తీసుకుంటామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి నియమ నిబంధనలు 2020లో విడుదల చేసినప్పటికీ ఈ ఏడాది జనవరిలో దరఖాస్తుల పరిశీలన మొదలైందని తెలిపారు.

ఇప్పటి వరకు 4,28,832 దరఖాస్తులను ప్రాసెస్ చేసినట్లు వెల్లడించారు. ఎల్ఆర్ఎస్‌కు 60213 దరఖాస్తులు ఆమోదం పొందగా, రూ.96.60 కోట్లు రుసుము రూపేణా వసూలైనట్లు తెలిపారు. దాదాపు 75 శాతం దరఖాస్తులకు సంబంధించి పూర్తి వివరాలను దరఖాస్తుదారులు సమర్పించలేదన్నారు. తగిన డాక్యుమెంట్లు లేవని దరఖాస్తుదారులకు ఇప్పటికే తెలియజేశామనీ, వాటిని అప్‌లోడ్ చేయడం కుదరకపోగా సకాలంలో ప్రాసెస్ చేయలేకపోయామన్నారు. డాక్యుమెంట్లను అందజేసేందుకు దరఖాస్తుదారులకు అవకాశం కల్పించామనీ, సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ విలువ సర్టిఫికెట్, లే అవుట్ కాపీలను అప్‌లోడ్ చేయవచ్చని వివరించారు. దరఖాస్తుదారులు తమ మొబైల్ నం, చిరునామా, ఇతర వివరాలను మొబైల్ నంబర్ ఒటిపి ఉపయో >>2



## రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ సింఘ్వి

### 19న నామినేషన్ దాఖలు

3లో



## పిఎసి చైర్మన్‌గా కెసి వేణుగోపాల్

### 29 మందితో ప్రజాపద్దుల కమిటీకి స్పీకర్ ఆమోదం



శుక్రవారం వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలో ఆయన సమాధివద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# కాశ్మీర్, హర్యానా ఎన్నికలు

>> ఓటర్లు ఉన్నట్లు సిఇసి వెల్లడించారు. ప్రజలు మార్పు కోరుతున్నారని, కొత్త భవిష్యత్తును నిర్దేశించుకుంటున్నారని రాజీవ్‌కుమార్‌చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే భారీ స్థాయిలో పోలీస్ అధికారులను బదలీలు చేసారు. ఎన్నికల బృందం రెండురోజులముందే జమ్ముకాశ్మీర్‌లో పర్యటించి అన్ని రాజకీయ పార్టీలతోసమావేశం నిర్వహించింది. సెక్యూరిటీ అధికారులతోను చర్చలుజరిపింది. సీనియర్‌పోలీస్ అధికారులు, జిల్లాచీఫ్‌లను కూడా కొందరిని మార్చివేసింది. జమ్ముకాశ్మీర్ ఇంటెలిజెన్స్ యూనిట్ హెడ్‌ను కూడా మార్చివేసారు. 2019 నుంచి మూడు సార్లు ఎన్నికల సంఘం పర్యటనలు జరిపింది. అంతకుముందు రెండు పర్యటనలు 2019,2024 లోక్‌సభ ఎన్నికల నిమిత్తం జరిపింది. రెండుపర్యాయాలు కూడా ఎన్నికల సంఘం ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు తిరస్కరించింది. అలాగే హర్యానాలో కూడా ఒకేదశలో అంటే అక్టోబరు ఒకటవ తేదీ ఎన్నికలు నిర్వహించేందుకునిర్ణయించింది. ఎన్నికల ఫలితాలను మాత్రం అక్టోబరు నాల్గవ తేదీనే ప్రకటిస్తుంది. మొత్తం 20,629 పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని, 7132 పట్టణ్‌రపాంతం, 13,497 గ్రామీణ్‌రపాంతాల్లో ఉన్నాయని, రెండు కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు సిఇసి రాజీవ్‌కుమార్ చెప్పారు. గురుగ్రామ్, సోనేపట్, ఫరీదాబాద్ పట్టణ ప్రాంతాల్లో బహుళ అంతస్తులభవనాల్లో పోలింగ్ కేంద్రాలుంటాయని ప్రకటించారు. హర్యానా అసెంబ్లీలో 90స్థానాలున్నాయి. 73 జనరల్, 17 ఎస్సీ స్థానాలున్నాయి. 10,321 మంది శతాధిక వృద్ధులు కూడా ఉన్నారు. సెప్టెంబరు ఐదో తేదీ ఎన్నికల గజిట్‌నోటిఫికేషన్ వెలువడనున్నది. నామినేషన్లకు 12వ తేదీ చివరి తేదీ, సెప్టెంబరు 13 పరిశీలన, 16వ తేదీ ఉపసంహరణకు గడువుగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. హర్యానా ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి నవంబరు మూడో తేదీతో ముగుస్తుంది. ఇటీవలే ఎన్నికల సంఘం అధికారులు హర్యానాలో కూడా పర్యటించి చర్చలు సమీక్షలు చేసిన తర్వాతనే నోటిఫికేషన్ ప్రకటించారు.

జమ్ముకాశ్మీర్‌లో తొలి విడత 24 నియోజకవర్గాలకు 20వ తేదీ వెలువడుతుంది. రెండో విడత ఎన్నికలకు 29వ తేదీ నోటిఫికేషన్ ఇస్తారు. మూడో విడత 40 నియోజకవర్గాలకు సెప్టెంబరు ఐదో తేదీ విడుదలచేస్తారు. నామినేషన్లకు తుదిగడువు మొదటి విడత ఈనెల 27వ తేదీకాగా రెండో విడత సెప్టెంబరు ఐదోతేదీ, మూడో విడతకు సెప్టెంబరు 12వ తేదీలుగా నిర్ణయించారు. ఇక పరిశీలనకోసం మొదటి విడత ఈనెల 28వ తేదీ, రెండో విడత వచ్చేనెల ఆరవ తేదీ, మూడో విడత వచ్చేనెల 13వ తేదీలుగా నిర్ధారించారు. ఇక నామినేషన్ల ఉపసంహరణకు మొదటి విడత ఈనెల 30వ తేదీ కాగా, రెండో విడత సెప్టెంబరు తొమ్మిది, మూడో విడతకు సెప్టెంబరు 17వ తేదీగా నిర్ణయించారు. ఇక పోలింగ్ మొదటి విడత 18వ తేదీ, రెండో విడత సెప్టెంబరు 25, మూడో విడత అక్టోబరు ఒకటవ తేదీ జరుగుతుంది. ఎన్నికల ఫలితాలు అక్టోబరు పదవ తేదీ ప్రకటిస్తారు.

కాగా మహారాష్ట్ర,హరియాణా అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం గత మూడు పర్యాయాలుగా కొనసాగుతోంది. జమ్ముకాశ్మీర్‌లో భారీ స్థాయిలో బలగాలు మోహరించాల్సి రావడంతో వీటిని వేర్వేరుగా నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘంప్రకటించింది. అందుకే జమ్ముకాశ్మీర్, హరియాణా రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని నిర్ణయించామని సిఇసి తెలిపారు. మరోవైపు వర్షాలు, వినాయక చవితి, నవరాత్రి, దీపావళి వంటి పండుగలు వరుసగా ఉండటంతో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఆలస్యంగా నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం చెపుతూ సరైన సమయంలో వాటినినిర్వహిస్తామని తెలిపింది.

# బిఆర్‌ఎస్ విలీనం తథ్యం!

>> ఢిల్లీ వాళ్లకు రాజ్యసభ ఎలా ఇస్తారని బిఆర్‌ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను తాను పట్టించుకోవడం లేదన్నారు. బిఆర్‌ఎస్ నేతలు కంటి నొప్పి, పంటి నొప్పికి కూడా ఢిల్లీకే వస్తారు కదా, ఆ మాత్రం వైద్యం చేసేటోళ్లు తెలంగాణలో లేరా? అని సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి,ఢిల్లీలో మీడియా అడ్వయిజర్ పోస్ట్ ఎవరికి ఇచ్చారో కెసిఆర్ గుర్తు చేసుకోవాలన్నారు. బిఆర్‌ఎస్ నేతల తీరును ప్రశ్నించారు. మరోవైపు పిసిసిపై నిర్ణయం నా చేతిలోలేదని, అధిష్ఠానమే నిర్ణయం తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. నా అభిప్రాయం ఎప్పుడో అధిష్టానానికి చెప్పాని స్పష్టం చేశారు. వి.హనుమంతరావు కాంగ్రెస్ సీనియర్ నేత, హనుమంతరావును మించిన కాంగ్రెస్ విధేయుడు లేదన్నారు. అధిష్ఠానం నిర్ణయం ప్రకారమే రాజ్యసభ అభ్యర్థి ఎంపిక జరిగిందన్నారు.రాజ్యసభ అభ్యర్థిగా కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వి రాకను ఆహ్వానిస్తున్నానమని తెలిపారు.

**ప్రభుత్వంలో నా సోదరులకు ఎలాంటి పదవులు లేవు**

నా సోదరులకు ప్రభుత్వంలో,పార్టీలో ఎలాంటి పదవులు ఇవ్వలేదని ఎవరూ ప్రోటోకాల్ వాడటం లేదని తెలిపారు. తన కుటుంబ సభ్యులు ఎన్నో ఏళ్లగా అమెరికాలో ఉంటున్నారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. అమెరికాలో నా కుటుంబ సభ్యులు ఎన్నో ఏళ్లగా ఉంటున్నారన్నారు. ప్రభుత్వంలో ఎటువంటి బాధ్యతలు నా సోదరులకు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులు హైదరాబాద్ రానున్నట్లు సిఎం రేవంత్ చెప్పారు. ఇక ఖర్గే అపాయింట్‌మెంట్ కోరామని, ఆయనను కలుస్తా మని తెలిపారు. ఇక రైతు రుణమాఫీకి రూ.5వేల కోట్ల రిజర్వ్ నిధులు ఉంచామన్నారు. రుణమాఫీ కాని వారు కలెక్టరేట్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలనిఇ సూచించారు, ఒకే కుటుంబంలో వారికి రూ.2 లక్షల పైగా రుణం ఉంటే వారిని ఒక యూనిట్‌గా పరిగణించి రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని వివరించారు.తన మార్క్ ఉండాలనే ఆగస్టు 15 వరకు రుణమాఫీ తేదీ ప్రకటించా మన్నారు. కేంద్ర బడ్జెట్‌పై రేవంత్ మాట్లాడుతా... తెలంగాణ ఒక్క పైసాకూడారాలేదని మండి పడ్డారు.

**ఇలా వచ్చి... అలా వెళ్లారు...**

విదేశీ పర్యటన ముగించుకుని బుధవారం హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గురువారం రోజున మళ్లీ రాష్ట్రాన్ని వీడి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. శుక్రవారం ఢిల్లీలో ఫాక్స్‌కాన్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం అధిష్ఠానంతో భేటీ అవనున్నారు. ఈ భేటీలో రాష్ట్ర నూతన పిసిసి చీఫ్ ఎన్నిక, నామినేటెడ్‌పోస్టుల భర్తీ, మంత్రివర్గ విస్తరణపై పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీలతో చర్చిస్తారు. సిఎం ఒకటి,రెండు రోజుల పాటు ఢిల్లీలో ఉండే అవకాశం ఉంది. పార్టీలో తాజా పరిణామాలు,కొత్త పిసిసి చీఫ్,మంత్రివర్గ విస్తరణ,నామినేటెడ్ పదవులపై పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ,కేసీ వేణు గోపాల్‌తో చర్చించనున్నారు. మరోవైపు రైతు రుణ మాఫీ అంశాన్ని రాహుల్‌గాంధీకి రేవంత్ వివరించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని సిఎం ఆహ్వానించ నున్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహ విష్కరణ కార్యక్రమానికి పార్టీ అధినేత్రి సోనియా గాంధీని ఆహ్వానించనున్నట్లు సమాచారం.



శుక్రవారం న్యూఢిల్లీలో ఫ్యాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూను సత్కరిస్తున్న సిఎం రేవంత్

# వికసిత నగరం హైదరాబాద్

>> మహేంద్రను చైర్మన్‌గా,మరో పారిశ్రామికవేత్త శ్రీనివాస్‌రాజును వైస్‌చైర్మన్‌గా నియమించామని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్),రీజినల్ రింగురోడ్డు (ఆర్ఆర్ఆర్)తో పాటు హైదరాబాద్‌కు ఉన్న అన్ని అనుకూలతలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు.

ఫోర్త్ సిటీలో ఫాక్స్‌కాన్ సంస్థ పరిశ్రమలు పెట్టేందుకు అవసరమైన అన్ని అమనుతులు ఇవ్వడంతో పాటు అవసరమైన మద్దతు అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగన లియూకి హామీ ఇచ్చారు. ఫోర్త్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తమ బృందం అమెరికా,దక్షిణ కొరియాలో పర్యటించి దిగ్గజ పారిశ్రామిక సంస్థలతో జరిపిన చర్చలు,చేసుకున్న ఒప్పందాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు... చైర్మన్ యాంగ్ లియూకి వివరించారు. ఫోర్త్ సిటీ రూపకల్పనలో ముఖ్యమంత్రి దార్శినికత, పారిశ్రామిక అనుకూల విధానాలను తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూ అన్నారు. తాము సాధ్యమై నంత త్వరలోనే హైదరాబాద్‌ను సందర్శిస్తానని తెలిపారు. అంతకు ముందే తమ చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్,సంస్థ భారతదేశ ప్రతినిధి వీలీ నేతృత్వంలోని బృందం హైదరాబాద్ వస్తుందని ఆయన చెప్పారు.

భేటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (ఐటీ,ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ జయేశ్ రంజన్,ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ విష్ణువర్దన్‌రెడ్డి, (ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ ఎక్సటర్నల్ ఎంగేజ్‌మెంట్), ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఎలక్ట్రానిక్స్,సెమీకండక్టర్స్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ డాక్టర్ ఎస్కే శర్మ,ఫాక్స్‌కాన్ నుంచి సంస్థ ఎస్బీజీ ప్రెసిడెంట్ బాబ్ చెన్,సిబిజీ జీఎం జో వూ,చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్, సిఎస్‌బిసీ డిప్యూటీ జీఎం సూషో-కూ, సీగ్రూప్ మేనేజర్ సైమన్ సంగ్,సంస్థ భారతదేశ ప్రతినిధి వీలీ తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలోనే కాంగ్రెస్‌లో బిఆర్‌ఎస్ విలీనం

## కెసిఆర్‌కు ఎఐసిసి వర్కింగ్ ప్రెసిడెంట్

## కెటిఆర్‌కు పిసిసి చీఫ్, కవితకు రాజ్యసభ సీటు

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు16:** కవితకు బెయిల్ ఇవ్వాలా? వద్దా? అనేది న్యాయ స్థానం పరిధిలోని అంశమని, కవిత బెయిల్‌కు బిజెపికి ఏం సంబంధమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. బిజెపిలో బిఆర్‌ఎస్ పార్టీ త్వరలో విలీనమవుతుందని,అందులో భాగంగానే కవితకు బెయిల్ రాబోతుందంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఆమ్ అద్మీ పార్టీని బిజెపిలో విలీనం చేసుకుంటేనే ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిందా? అని బండి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతూ రాజకీయ లబ్ది కోసం గౌరవ న్యాయస్థానంపై బురద చల్లి కోర్టుల ప్రతిష్ఠతను తగ్గించడం దుర్మార్గమని బండి సంజయ్ మండిపడ్డారు. బిజెపిని బద్నాం చేసేందుకు కాంగ్రెస్ నేతలు దిగజారి మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్‌ది ముగిసిన అధ్యాయమని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ప్రజలు ఛీత్కరించిన ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ బిజెపికి లేదన్నారు. బిఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ తహతహలాడుతోందని బండి సంజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. పథకం ప్రకారమే ఆ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అతిత్వరలోనే కాంగ్రెస్‌లో బిఆర్‌ఎస్ విలీనమవడం తథ్యమని జోస్యం చెప్పారు. కెసిఆర్‌కుఎఐసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, కెటిఆర్‌ను పిసిసి చీఫ్,హరీశ్‌రావుకు మంత్రి పదవి,కవితకు రాజ్యసభ సీటు ఖాయమన్నారు. త్వరలో రాజ్యసభఎన్నికలొస్తున్నందున కవితను కాంగ్రెస్ పక్షాన రాజ్యసభకు పంపినా ఆశ్చర్య పోనక్కర్లేదని సంజయ్ పేర్కొన్నారు. గతంలోనూ బిఆర్‌ఎస్‌తో పొత్తుపెట్టుకోవడంతో పాటు మంత్రి పదవులు పంచుకున్న చరిత్ర కాంగ్రెస్‌ది అని పేర్కొన్నారు. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ సహా అనేక అవినీతి అక్రమాలు అరాచకాలకు పాల్పడ్డ కెసిఆర్,కెటిఆర్ సహా బిఆర్‌ఎస్ నేతలు జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. బిఆర్‌ఎస్‌తో కాంగ్రెస్ దాగుడు మూతల వ్యవహారం జగమెరిగిన సత్యమన్నారు. నువ్వుకొట్టినట్లు చేయ్, నేను ఏడ్చినట్లు చేస్తాన్నన్నట్లుచెస్తాఅని కాంగ్రెస్, బిఆర్‌ఎస్ తీరుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ది ఉన్నా కాళేశ్వరం సహా అనేక అంశాల్లో వేల కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ కెసిఆర్,కెటిఆర్‌లను జైలుకు పంపాలని ఆయన సవాల్ విసిరారు. కెసిఆర్ కుటుంబ ఆస్తులను జప్తు చేయాలని బండి డిమాండ్ చేశారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 240642
2nd Prize Rs.7000/- 44129
3rd Prize Rs.3500/-
11503 38497 41835 69488 69594
72299 79309 94543 94988 95982
4th Prize Rs.200/-
1015 1294 4109 5428 5524
6425 6756 7741 8448 8936
5th Prize Rs.100/-
1457 2418 4548 5734 5904
7751 7956 8447 9003 9861
6th Prize Rs.50/-
0025 1500 2862 4587 6383 7792
0131 1525 2876 4727 6442 7811
0400 1547 3003 5091 6489 8054
0406 1569 3062 5104 6630 8077
0466 1597 3066 5150 6660 8188
0577 1629 3115 5294 6684 8244
0747 1745 3300 5330 6793 8266
0858 1848 3384 5368 6874 8390
0912 1969 3404 5687 6888 8517
0942 2056 3704 5743 6901 8674
1036 2209 3784 5840 7233 9318
1208 2403 4028 5866 7276 9392
1248 2525 4140 5871 7301 9395
1262 2531 4229 5989 7531 9436
1278 2638 4409 6039 7605 9548
1468 2645 4474 6078 7675
1497 2666 4540 6125 7687

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 634087
2nd Prize Rs.7000/- 23122
3rd Prize Rs.3500/-
26204 34700 38902 40424 52272
64844 72896 76127 91914 98481
4th Prize Rs.200/-
0720 2059 2553 2752 2920
3408 4591 5659 7200 9861
5th Prize Rs.100/-
0174 0298 0727 1390 3713
4189 6959 7100 7813 8000
6th Prize Rs.50/-
0072 1903 3860 5206 6977 8559
0083 2022 3865 5210 7015 8697
0286 2025 3916 5272 7296 8768
0304 2234 4000 5278 7338 8882
0756 2266 4065 5335 7351 8906
0913 2317 4123 5422 7422 9183
1007 2443 4133 5434 7450 9204
1046 2619 4174 5822 7476 9515
1047 3004 4186 5938 7480 9616
1102 3010 4236 6023 7581 9624
1134 3182 4238 6148 7695 9628
1141 3301 4433 6401 7765 9720
1354 3493 4536 6448 7909 9764
1421 3586 4612 6474 8057 9933
1443 3611 4823 6480 8111 9954
1522 3640 4947 6579 8503
1629 3780 5200 6732 8525

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 175367
2nd Prize Rs.7000/- 43541
3rd Prize Rs.3500/-
11866 13183 26752 44100 53062
61911 76373 81387 83623 94896
4th Prize Rs.200/-
1135 1885 3097 3608 3898
5771 5996 7588 8457 9341
5th Prize Rs.100/-
1400 1903 2991 3108 4854
5216 5470 6562 7993 8736
6th Prize Rs.50/-
0084 1332 3667 5015 7137 8493
0183 1528 3942 5066 7244 8541
0221 1806 3978 5177 7253 8608
0242 1972 4016 5298 7425 8620
0298 2190 4050 5383 7472 8629
0373 2241 4125 5587 7511 8642
0684 2334 4262 5663 7561 8685
0706 2342 4309 5732 7636 8859
0734 2401 4357 5913 7714 8922
0977 2525 4508 6125 7900 8951
1027 2548 4529 6187 7923 8959
1047 2702 4596 6374 8029 9198
1110 2831 4611 6639 8088 9219
1191 2868 4638 6875 8198 9273
1221 3368 4716 6895 8202 9367
1251 3422 4819 6909 8326
1308 3480 4840 6929 8352

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 775131
2nd Prize Rs.7000/- 60247
3rd Prize Rs.3500/-
18138 20286 26628 35258 38341
41300 75090 81022 82712 83329
4th Prize Rs.200/-
1321 5230 5915 6916 7996
8002 8260 8719 9023 9707
5th Prize Rs.100/-
0079 0299 0365 0811 4192
4918 6291 8249 8434 9249
6th Prize Rs.50/-
0062 1830 3733 6541 7746 8767
0122 1834 4214 6567 7867 8920
0131 1949 4255 6677 7992 8970
0252 2186 4396 6701 8057 9009
0296 2256 4502 6796 8083 9013
0353 2692 5036 6846 8086 9184
0355 2713 5372 6925 8163 9385
0578 2746 5640 6935 8276 9493
0816 2783 5723 7000 8287 9499
0880 2806 6002 7144 8300 9522
1098 2820 6083 7207 8337 9755
1131 2854 6094 7256 8488 9835
1182 2937 6332 7321 8544 9858
1492 3226 6386 7326 8661 9923
1545 3269 6422 7388 8670 9950
1652 3303 6474 7646 8714
1669 3603 6523 7656 8737

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 811120
2nd Prize Rs.7000/- 46045
3rd Prize Rs.3500/-
05007 13792 20841 47298 53118
62694 74511 79389 79617 82956
4th Prize Rs.200/-
1337 1664 2423 4754 6011
6826 7209 7770 8408 9716
5th Prize Rs.100/-
1509 1577 2059 4800 5548
6798 6822 6874 7832 8455
6th Prize Rs.50/-
0004 2679 4274 5378 6704 8765
0036 3055 4537 5574 6977 8796
0330 3156 4600 5712 7056 8855
0421 3160 4618 5746 7217 8927
0916 3179 4756 5759 7376 9195
0951 3184 4828 5776 7400 9248
1360 3519 4947 5791 7558 9330
1524 3541 5078 5986 7670 9342
1633 3610 5123 5997 7697 9374
2042 3686 5124 6110 8146 9557
2062 3690 5202 6192 8204 9613
2178 3758 5242 6396 8270 9791
2180 3876 5245 6422 8420 9833
2254 3934 5311 6473 8490 9865
2285 4029 5345 6619 8543 9931
2417 4223 5370 6626 8660
2629 4266 5377 6665 8717

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 989913
2nd Prize Rs.7000/- 48961
3rd Prize Rs.3500/-
07487 13044 24432 29000 35389
37281 52645 59348 59531 81015
4th Prize Rs.200/-
0422 0557 0642 1561 1704
2152 3426 5700 6678 6758
5th Prize Rs.100/-
1859 2379 2426 2679 4199
6007 7215 8417 8640 9423
6th Prize Rs.50/-
0041 1293 3203 5240 6282 7832
0062 1656 3387 5299 6500 7924
0119 1679 3496 5349 6529 8195
0286 1702 3922 5365 6550 8245
0309 1744 3934 5399 6690 8320
0344 1782 4027 5427 6834 8356
0350 2058 4125 5451 6884 8550
0389 2061 4224 5528 7152 8703
0480 2093 4263 5560 7173 8811
0543 2324 4285 5600 7257 9051
0628 2428 4480 5702 7320 9416
0767 2459 4740 5708 7342 9417
0784 2581 4759 5796 7440 9418
0840 2671 4871 5883 7571 9593
0902 2809 4933 6119 7595 9957
1023 3041 5000 6210 7739
1211 3057 5173 6222 7783

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 651732
2nd Prize Rs.7000/- 56336
3rd Prize Rs.3500/-
03707 17533 18604 25034 35006
45795 56543 64918 72298 82557
4th Prize Rs.200/-
0589 2523 3078 3448 4183
5226 5875 7084 8513 9372
5th Prize Rs.100/-
1210 1430 3821 4314 4753
6283 6362 7067 8414 8603
6th Prize Rs.50/-
0068 2388 4374 5785 6891 8496
0135 2728 4425 5982 6935 8610
0212 2801 4435 6019 7025 8613
0295 2890 4451 6045 7087 8665
0405 3058 4477 6117 7161 8668
0652 3069 4502 6139 7213 8809
0707 3072 4503 6152 7224 8872
0948 3157 4516 6157 7269 8902
1048 3186 4518 6401 7322 8946
1418 3256 4651 6580 7399 9062
1640 3325 4677 6598 7665 9135
1717 3641 4730 6602 7849 9279
1774 3912 4801 6621 8115 9456
1785 3913 5299 6752 8168 9821
1934 3917 5650 6772 8261 9860
2120 4236 5660 6847 8262
2258 4351 5673 6876 8399

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 237134
2nd Prize Rs.7000/- 42575
3rd Prize Rs.3500/-
28833 30642 42763 45775 45924
63655 64272 73289 84554 99541
4th Prize Rs.200/-
1414 1733 3818 5070 5632
5745 8234 8487 9191 9376
5th Prize Rs.100/-
0119 1424 4509 4829 6603
7804 8061 8607 8740 9550
6th Prize Rs.50/-
0315 1855 3369 5265 6928 8718
0385 1860 3471 5321 7171 8937
0440 1924 3625 5450 7203 8946
0762 1964 4078 5485 7239 9243
1015 2051 4102 5545 7389 9353
1042 2187 4158 5686 7426 9363
1145 2278 4289 5742 7648 9377
1221 2300 4347 5819 7781 9535
1247 2420 4396 5977 7802 9547
1340 2644 4480 5980 7965 9714
1430 2663 4615 6061 8040 9753
1509 2742 4650 6083 8057 9761
1527 2777 4935 6131 8101 9939
1590 2962 4997 6315 8195 9949
1708 3005 5068 6447 8389 9955
1745 3176 5109 6642 8529
1791 3364 5235 6643 8602

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 653628
2nd Prize Rs.7000/- 73148
3rd Prize Rs.3500/-
02208 03516 04374 10490 13090
39759 41098 47491 57651 92143
4th Prize Rs.200/-
0987 1326 2828 3092 5096
6799 6968 7353 7459 9077
5th Prize Rs.100/-
0258 0435 0479 0957 4720
5063 5621 6276 8693 9721
6th Prize Rs.50/-
0049 1528 3542 4892 6954 8975
0093 1530 3673 5166 6984 9014
0117 1675 3807 5301 7183 9235
0141 1707 3889 5745 7240 9242
0377 1987 3921 6154 7306 9318
0506 2105 3964 6160 7639 9323
0511 2119 4015 6247 7722 9343
0632 2153 4102 6253 7743 9347
0759 2192 4315 6399 7763 9629
0791 2368 4353 6448 8016 9630
0839 2649 4628 6611 8093 9784
0937 2863 4667 6615 8149 9825
1161 2985 4672 6748 8212 9862
1221 3043 4680 6770 8362 9925
1289 3080 4735 6787 8408 9996
1391 3293 4862 6815 8459
1403 3399 4874 6890 8673

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 572339
2nd Prize Rs.7000/- 42162
3rd Prize Rs.3500/-
03476 14200 17637 26587 43428
55498 63632 72497 77456 81793
4th Prize Rs.200/-
0951 1403 2943 3297 3691
5308 6576 7641 9228 9931
5th Prize Rs.100/-
2609 2878 3780 5027 5061
5306 6205 7501 8682 9338
6th Prize Rs.50/-
0036 2381 3693 5178 6574 8319
0085 2423 3728 5185 6747 8349
0100 2457 3873 5272 6781 8406
0293 2483 3874 5536 6869 8523
0323 2725 3947 5598 6903 8593
0384 2729 3952 5634 7136 8627
0623 2743 3966 5717 7508 8915
0824 2766 4056 5748 7573 9030
1010 2820 4382 5824 7710 9050
1144 2946 4517 5878 7733 9290
1270 2988 4590 5916 7826 9337
1471 3061 4784 6033 7905 9357
1508 3089 4902 6082 7929 9390
1528 3166 4984 6155 8028 9618
2210 3242 5081 6257 8059 9910
2311 3379 5105 6384 8078
2356 3412 5174 6498 8163

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 657399
2nd Prize Rs.7000/- 81482
3rd Prize Rs.3500/-
13496 24254 35334 46942 68259
68554 79108 81253 92280 92691
4th Prize Rs.200/-
1142 1320 5736 6918 7073
7145 7631 8056 8684 9621
5th Prize Rs.100/-
0495 0793 3510 3635 3995
5311 7334 9240 9585 9667
6th Prize Rs.50/-
0191 1647 2992 4663 6904 8501
0194 1669 3029 4690 6941 8510
0196 1677 3316 5208 7096 8531
0253 1706 3493 5253 7228 8749
0277 1719 3682 5521 7243 8752
0568 1756 3703 5568 7298 8759
0601 1766 3762 5777 7360 8824
0711 1875 4091 5837 7384 8984
0833 1919 4093 5912 7391 9365
0928 1926 4122 6051 7464 9372
1007 2091 4212 6176 7633 9448
1095 2181 4252 6241 7834 9557
1096 2199 4287 6279 8098 9574
1110 2275 4313 6376 8305 9670
1165 2285 4434 6387 8405 9854
1463 2373 4485 6474 8421
1626 2966 4560 6657 8436

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 523161
2nd Prize Rs.7000/- 67305
3rd Prize Rs.3500/-
12777 23526 34376 45236 45827
56413 56766 78420 78830 91264
4th Prize Rs.200/-
1228 2290 2391 3003 3917
4103 5221 5295 9519 9567
5th Prize Rs.100/-
3361 5475 6323 7050 7386
8043 8126 9161 9180 9865
6th Prize Rs.50/-
0131 1772 3471 4979 7361 8929
0364 1948 3562 4990 7408 8958
0455 2093 3603 5195 7410 9081
0479 2105 3663 5486 7416 9085
0553 2192 3669 5506 7463 9097
0635 2238 3760 5734 7595 9129
0679 2365 3840 5736 7666 9427
0683 2479 3977 6071 7753 9460
0894 2527 4098 6104 7954 9502
1112 2792 4421 6536 7988 9517
1120 2884 4514 6625 8131 9624
1137 2945 4773 6632 8181 9802
1202 2949 4813 6816 8192 9939
1212 3008 4900 6831 8228 9988
1296 3107 4910 6975 8264 9994
1372 3148 4922 7086 8840
1655 3348 4970 7248 8916

# కొత్త నిబంధనలు

>> గించుకుని సవరించుకోవచ్చన్నారు. మున్సి పాలిటీలు, కార్పొరేషన్లు, నగరాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఏవైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్‌ను సందర్శించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. కాగా, తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించింది. మొత్తం 25.70 లక్షల దరఖాస్తులు అందాయి. ఇందులో హెచ్ఎండిఏ పరిధిలో 3.58 లక్షలు, జీహెచ్ఎంసి పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6 లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో 1.35 లక్షల లెక్కన ఉన్నట్లు అధికారికలెక్కలు వెల్లడిస్తున్నాయి.

# గ్రూప్-1 మెయిన్స్

>> స్టేట్ ఫార్మేషన్ సబ్జెక్టులపై వ్యాసరూప విధానంలో పరీక్షలను నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకి సంబంధించి జూన్ 12న ప్రకటించిన వెబ్‌నోట్‌లోని పరీక్షల టైమింగ్స్‌లో మార్పులు చేసినట్టు టిజిపిఎస్‌సి సెక్రటరీ ప్రకటనలో తెలిపారు. అందులో పేర్కొన్నట్టుగా పరీక్షలను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు కాకుండా.. స్వల్ప మార్పులు చేసి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను జూన్ 9న నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం జూన్ 24 సాయంత్రం 5 నుంచి కమిషన్ అధికారిక వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు తమ స్కాన్డ్ ఓఎంఆర్ షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జూన్ 9న రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 897 కేంద్రాల్లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. పరీక్షకి 4,03,667 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,03,645 మందికి హాల్ టికెట్లను జారీ చేయగా.. అందులో 3,02,172 మంది పరీక్షకి హాజరయ్యారు.

# అంతరిక్షంలోకి బుల్లి రాకెట్లు

>> అంతరిక్షం బాట పట్టింది. ఈ మూడు ప్రయోగాత్మక రాకెట్ల పనితీరు సక్రమంగా ఉండటంతో ఇకముందు ఈ సిరీస్‌లో జరిగే రాకెట్ల ద్వారా విదేశీ ఉపగ్రహాలను సైతం ప్రయోగించుకోవచ్చు. శుక్రవారం ఉదయం ముందుగా శాస్త్రవేత్తలు ప్రకటించినట్లే 9.17 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఎస్ఎస్ఎల్‌వి రాకెట్‌ను ప్రయోగించారు. 34 మీటర్ల ఎత్తు, రెండు మీటర్ల వెడల్పు, ప్రయోగ సమయాన 119 టన్నుల బరువు కలిగిన ఈ రాకెట్ అంతరిక్ష కక్ష్యలోకి వడివడిగా దూసుకెళ్లింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో సహా ఇతర శాస్త్రవేత్తలు మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ ప్రయోగాన్ని వీక్షించారు. శాస్త్రవేత్తలు నిర్ధారించినట్లే భూమికి 475 కిలోమీటర్ల తక్కువ దూరంలో కేవలం 16 నిమిషాల 30 సెకన్ల వ్యవధిలో రాకెట్ ఉపగ్రహాలను విడిచిపెట్టింది. శాస్త్రవేత్తలు ముందుగా పేర్కొన్న సమయాని కన్నా కొన్ని సెకన్ల ముందే ప్రయోగం పూర్తి కావడం విశేషం.

**ఎంతో ఉపయోగం.. ఈ ఉపగ్రహం**

ఇస్రో రూపొందించిన ఇఓఎస్ 08 ఉపగ్రహం ఎంతో ఉపయోగరమైనది. బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్లో దీన్ని రూపొందించారు. 175.5 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం ఏడాది పాటు పనిచేస్తుందని శాస్త్రవేత్తలు చెప్పారు. ముఖ్యంగా భూపరిశీలన కోసం ఈ ఉపగ్రహం ఉపయోగపడుతుం దన్నారు. భూమికి తక్కువ ఎత్తులోనే ఉన్న కారణంగా భూపరిశీలన నిశితంగా చేపట్టే అవకాశం దొరికింది. ప్రకృతి విపత్తులు, పర్యావరణ పరిరక్షణ, అడవులు గాలించడం వంటి ప్రయోజనాలు ఈ ఉపగ్రహంతో ఉన్నాయి. దీనితోపాటు కేవలం 0.2 కిలోల బరువు ఉన్న స్పేస్ కిడ్జ్ ఇండియా వారు రూపొందించిన ఎస్ఆర్-0 డెమోశాట్ కూడా అంతరిక్షంలోకి చేరింది. ప్రయోగం జరిగిన 800 సెకన్ల లోపే ఇఓఎస్ 08 ఉపగ్రహం, 950 సెకన్లకు డెమోశాట్ ఉపగ్రహాలు అంతరిక్షంలోకి చేరిన దృశ్యాలు శాస్త్రవేత్తలు ఎంసిసిలోని తెరలపై వీక్షించారు. ప్రయోగం అనుకున్న స్థాయి కన్నా ముందుగానే విజయవంతం కావడంతో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఇతర శాస్త్రవేత్తలను కరచాలనం చేసి అభినందనలు చెప్పారు.

**షార్‌లో కోలాహలం**

శ్రీహరికోటలో శుక్రవారం రాకెట్ ప్రయోగ కోలాహలం కనిపించింది. ఇక్కడ వీక్షకుల గ్యాలరీకి తరలివచ్చిన చిన్న పిల్లలు ఎర్రటి ఎండను భరించి రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు. ఈ ప్రయోగానికి మిషన్ డైరెక్టర్‌గా ఎస్ఎస్ వినోద్, శాటిలైట్ డైరెక్టర్‌గా ఎం.అవినాష్‌లు వ్యవహరించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు వీరిద్దరు యువ శాస్త్రవేత్తలు కూర్చున్నారు. విఎస్ఎస్‌సి డైరెక్టర్ కె.ఉన్నికృష్ణన్ నాయర్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ వి.నారాయణన్, ఎస్‌డిఎస్‌సి డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, యుఆర్ఎస్‌సి డైరెక్టర్ ఎం.శంకర్, గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాకెట్, ఉపగ్రహాల నమూనాలను మీడియాకు ప్రదర్శించిన తర్వాత ఇస్రో ఛైర్మన్ మరో రాకెట్ ప్రయోగం త్వరలో ఉందని, అప్పుడు కలుద్దామని చెప్పి వెళ్లిపోయారు.

## వారం - వర్జ్యం

తేది : 17-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి ఉ.8.06,
త్రయోదశి తె.5.51,
పూర్వాషాఢ ఉ.11.48,
వర్జ్యం రా.7.17-8.46,
దు.ఉ.5.50-7.38
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఉన్నత హోదాలు పొందుతారు.

**వృషభం :** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయి.

**మిథునం:** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయి.

**కర్కాటకం:**రుణబాధలు తీరి ఊరట చెందుతారు. పట్టింది బంగారంగా వుంటుంది.

**సింహం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**తుల :** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక, కళా రంగాలలోని వారికి ప్రభుత్వం నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:** మీ ప్రతిభను గుర్తింపు లభిస్తుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ప్రయాణాలు.

**కుంభం:** స్థిరాస్తి విక్రయ యత్నాలు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**మీనం :** క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




## హేమంత్‌సోరెన్‌కు చంపయి షాక్!

### బిజెపిలో చేరుతున్నట్లు విస్తృత ప్రచారం

**రాంచీ, ఆగస్టు 16:** రాజకీయాల్లో ఎప్పుడేం జరుగుతుందో అందరూ ఊహించలేని విధంగా ఆకస్మిక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అందు లోనూ ఎన్నికలు సమీపించే రాష్ట్రాల్లో మరింత ఎక్కువ కనిపిస్తుంటాయి. ఇపుడలా దేపరిస్థితి జార్ఖండ్‌లోనూ కొనసాగుతోంది. ఎన్నికల వేళ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు మాజీ సీఎం చంపయి సోరెన్ షాక్ ఇవ్వారన్న వార్తలు విస్తృతస్థాయిలో ఉన్నాయి. ప్రస్తుతం హేమంత్‌సోరెన్‌ప్రభుత్వంలో చంపయి సోరెన్ మంత్రిగా ఉన్నారు. బిజెపి నేతలతో ఆయన సంప్రదింపులు జరుపుతున్నారని, ఆయన త్వరలోనే బిజెపిలో చేరిపోతారని ఉద్యుతంగా ప్రచారంజరుగుతోంది. చంపయి సోరెన్‌తోపాటు జార్ఖండ్‌ముక్తి మోర్చా ఎమ్మెల్యే లాబిన్ హెంబ్రోమ్‌కూడా బిజెపిలో చేరతారని అంటున్నారు. పలువురు జెఎంఎం ఎమ్మెల్యేలు కూడా హేమంత్‌ను వదిలేసేందుకు సిద్ధం అవుతున్నట్లు ఇందుకు చంపయి సోరెన్‌నేతృత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. జెఎంఎం నేతలు ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసేందుకు ఢిల్లీకి వెళ్లారని తెలుస్తోంది. అయితే ఇటు జెఎంఎం, అటు బిజెపి అధికారికంగా ధృవీకరించలేదు. చంపయి సోరెన్ గత ఫిబ్రవరిలో హేమంత్ సోరెన్ స్థానంలో ముఖ్యమంత్రిగా పగ్గాలుచేపట్టారు. నాటకీయ పరిణామాలమధ్య ఐదునెలల తర్వాత మళ్లీ హేమంత్ సీఎం పగ్గాలు తన చేతుల్లోకి తీసుకున్నారు. మనీలాండరింగ్‌కేసులో హేమంత్‌సోరెన్‌ను ఈడీ అరెస్టుచేయకముందు చంపయి సోరెన్‌కు సీఎం పగ్గాలు అప్పగించారు. హైకోర్టు బెయిల్ మంజూరుచేయడంతో జూన్28న హేమంత్ విడుదలయ్యారు. ఆ వెంటనే జెఎంఎం శాసనసభా పక్ష నేతగా తిరిగి ఎన్నికవడం, చంపయి సోరెన్ రాజీనామాచేయడంతో హేమంత్ తిరిగి సీఎంగా బాధ్యతలుచేపట్టడంజరిగాయి. జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటుచేయాలంటూ సుదీర్ఘ పోరాటంచేసిన గిరిజన నేతగా జార్ఖండ్ టైగర్‌గా 67 ఏళ్ల చంపయి సోరెన్‌కు పేరుంది.

## 24న విచారణకు రండి

### కెటిఆర్‌కు మహిళా కమిషన్ నోటీసులు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఈ నెల 24న విచారణకు హాజరవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులు పంపింది, మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో తెలంగాణ మహిళా కమిషన్ కెటిఆర్ వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుంది. మహిళల పట్ల తారకరామావు అభ్యంతరకర పదాలు వాడినట్లు మహిళా కమిషన్ అభిప్రాయపడింది. తెలంగాణ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు ఉన్నాయని చెబుతూ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద విచారణకు ఆదేశించింది. కాగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాలపై మంత్రి ధనసరి అనసూయ మాట్లాడుతూ బస్సుల్లో మహిళలు అల్లం, వెల్లుల్లి, కూతలు అల్లికాలు చేసుకుంటే తప్పేంటి అని ప్రశ్నించారు. దానిపై తారకరామావు స్పందిస్తూ బస్సుల్లో కుట్లు అల్లికలే కాదు, అవసరమైతే బ్రేక్ డ్యాన్సులు చేసుకున్నా మాకు అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం కాగా, వీటిపై మహిళా కమిషన్ విచారణకు ఆదేశించింది.

## నారాయణగిరి శ్రీవారి పాదాలకు ఛత్రస్థాపనం

**తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠం నుండి కలియుగవైకుంఠం శేషాచలంలోని నారాయణగిరిశిఖరంపై తొలిసారి పాదం మోపిన శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలకు శుక్రవారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా జరిగింది. ఉదయం తిరుమల శ్రీవారి ఆలయం నుండి మంగలవాయిద్యాల నడుమ పూజాసామాగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో ఆలయ మాఢవీధుల మీదుగా అర్చకులు మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడ నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు శాస్త్రోక్తంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో అభిషేకం చేశారు. అలంకారం, పూజ చేసి నైవేద్యం



సమర్పించారు. వేద పారాయణదారులు ప్ర బందశాత్తుమొర విని పించారు. భక్తులకు ప్రసాద వితరణ చేయడంతో పాదాలకు ఛత్రస్థాపనోత్సవం ముగిసింది. ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి కావున పాదాలకు రక్షణ కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

## మళ్లీ 'ఫోన్ పే' ద్వారా విద్యుత్ బిల్లులు

**విజయవాడ ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు వినియోగదారులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కరెంట్ బిల్లుల చెల్లింపు విషయంలో టీజీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫోన్ పే ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని ప్రకటించారు. ఇటీవల, ఫోన్‌పే గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులకు డిస్కమ్‌లు గుడ్‌బై చెప్పాయి. కానీ నెల రోజుల్లోనే సీన్ మొత్తం రివర్స్ కరెంట్ బిల్లుల చెల్లింపులు భారీగా తగ్గిపోవడంతో అధికారులు అవాక్కయ్యారు. దీంతో ఫోన్‌పే చెల్లింపులను పునరుద్ధరించినట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందిన టీజీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ యాప్, వెబ్‌సైట్‌తో పాటు ఫోన్‌పే ద్వారా ప్రస్తుత చెల్లింపులు చేయవచ్చని అధికారులు తెలిపారు. గతంలో వినియోగదారులు ప్రతినెలా విద్యుత్ కార్యాలయాలకు వెళ్లి గంటల తరబడి క్యూలో నిలబడి బిల్లులు చెల్లించేవారు. ఆ తర్వాత డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించారు. వినియోగదారులు ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా కూడా చెల్లించవచ్చు. అంతా సజావుగా సాగుతున్న తరుణంలో ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం ఫోన్‌పే, గూగుల్‌పే చెల్లింపులు కుదరదని నెల రోజుల క్రితమే డిస్కమ్‌లు నిర్ణయం తీసుకున్నాయి. ఇప్పటి వరకు వినియోగదారులు తమ కరెంట్ బిల్లులను ఫోన్‌పే గూగుల్ పే సహాయంతో సులభంగా చెల్లించేవారు. కొత్త టీజీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ యాప్, వెబ్‌సైట్ ద్వారా చెల్లింపులు చేయడంపై ప్రజలు కొంత గందరగోళానికి గురవుతూన్నరు. ఈ క్రమంలో విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు, కరెంట్ బిల్లులు చెల్లింపు కేంద్రాల దగ్గర మళ్లీ క్యూలైన్లు దర్శనమిచ్చాయి. ఫోన్‌పే, గూగుల్ పే చెల్లింపుల సస్పెన్షన్ కారణంగా సీపీడీసీఎల్‌లో చెల్లింపుల బకాయిలు భారీగా ఉండటంతో ఫోన్‌పే ద్వారా కూడా చెల్లింపులు పునరుద్దరించినట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. రానున్న నాలుగైదు రోజుల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు కూడా గూగుల్ పేతో అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

## ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ ప్రమాణం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 16:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్టు అమీర్ అలీఖాన్ ప్రమాణం చేశారు. మండలి సభ్యుల నియామకంపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధిస్తూ తీర్పును వెలువరించడంతో ఇవ్వాళేకు సందిగ్ధం వీడింది. ఈ మేరకు టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు జర్నలిస్టు అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీలుగా బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం 10–30 గంటలకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వారి చేత ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. మండలి చైర్మన్ ఛాంబర్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్,ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

**ఉద్యమకారుల ఆకాంక్షల మేరకు పనిచేస్తా: ప్రొ. కోదండరామ్**

తాను ఎమ్మెల్సీ కావడంతో ఉద్యమకారులు సంతోషంగా ఉన్నారని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దీన్ని అదనపు బాధ్యతగా మాత్రమే భావిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షల మేరకు పని చేస్తానని అన్నారు. అనేకమంది బలిదానాలు చేయడం వల్లే తాము ఈ స్థానంలో ఉన్నట్లు గుర్తు చేసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండా మీదకు తీసుకురాబోతున్నాం, మండలిలో సభ్యులుగా కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాధ్యతతో ఉద్యమకారులు, ప్రజలు, అమరుల ఆకాంక్షల మేరకు పనిచేస్తానని చెప్పారు.

**సుప్రీంకోర్టు తీర్పుతో మండలి సభ్యులుగా అవకాశం**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై రాష్ట్ర హైకోర్టు ఈ ఏడాది మార్చి 7వ తేదీన ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణలను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించాలంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 జులైలో చేసిన సిఫార్సులను అప్పటి గవర్నర్ తమిళిసై రద్దు చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఈ ఏడాది జనవరిలో ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను ఆ ఎమ్మెల్సీ స్థానాల్లో నియమించడాన్ని హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీనిపై సుప్రీంకోర్టు ధర్మాసనం తాజాగా స్టే ఉత్తర్వులిచ్చింది. ఆ స్థానాల్లో కొత్తవారి భర్తీని నిలిపి వేయాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని తోసి పుచ్చింది. కొత్తవారి నియామకాలను ఆపలేమని తేల్చి చెప్పింది.

## నేడు కాలేజీల్లో చేరకపోతే ఇంజినీరింగ్ సీటు రద్దు

### ముగిసిన ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

### తుది విడతలో 81,904 సీట్ల కేటాయింపు

### కన్వీనర్ కోటాలో 5,039 సీట్లు ఖాళీ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఎప్ సెట్–2024 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సీటు పొందిన విద్యార్థులు నేడు(ఆగస్టు 17) ఆయా కాలేజీల్లో చేరాలి. సీటు పొందిన కాలేజీల్లో నేడు చేరకపోతే ఇంజనీరింగ్ సీటు రద్దు కానుంది. ఎప్ సెట్–2024కి సంబంధించిన ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలోని కన్వీనర్ కోటాలో ఉన్న సీట్లలో 81,904 సీట్లను మూడు విడతల్లో కేటాయించారు. మూడు విడతల్లోనూ సీటు పొందిన విద్యార్థులు ఇప్పటికే సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు నేడు ఆయా కాలేజీల్లో నేరుగా చేరాల్సి ఉంటుంది. అలా చేరని పక్షంలో వారి సీటును రద్దు చేయనున్నారు. మూడు విడతల్లో సీటు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి ఇప్పటికే గడువు ముగిసింది. నేడు విద్యార్థులు సీటు పొందిన కాలేజీల్లో నేరుగా చేరాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 81,904 సీట్లను కేటాయించారు. రాష్ట్రంలో మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 94.20 శాతం సీట్లను కేటాయించారు. రాష్ట్రంలోని 6 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు, 84 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 81,904 సీట్లను తుది విడతలో కేటాయించారు. మరో 5039 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

**81,904 మందికి సీట్ల కేటాయింపు..**

రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా వాటిలో 5933 సీట్లకు గానూ 4877 సీట్లను కేటాయించారు. కోస్గిలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో 198 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 105 సీట్లను కేటాయించారు. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1386 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1367 సీట్లను కేటాయించారు. ఇక రాష్ట్రంలో ఉన్న 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 79,426 సీట్లకు గానూ 75,555 సీట్లను కేటాయించారు.

**కోర్సుల వారీగా సీట్ల కేటాయింపులు..**

కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 61,587 సీట్లు ఉండగా వాటిలో మూడు విడతల్లో 60,362 సీట్ల కేటాయింపు చేశారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్‌లో 16,692 సీట్లు ఉండగా.. వాటిలో 14,907 సీట్లు కేటాయించారు. కోర్ కోర్సులైన సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 7458 సీట్లు ఉండగా.. వాటిలో 5782 సీట్లను కేటాయించారు. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1206 సీట్లు ఉండగా.. వాటిలో 853 సీట్లను కేటాయించారు.

## కూరగాయలకు ఇతర రాష్ట్రాలే దిక్కు

### ఏటా 19 లక్షల టన్నుల కొరత

### రాష్ట్ర అవసరాల్లో 60 శాతం బయట నుండే

### మహారాష్ట్ర క్యాలీఫ్లవర్, యుపి మిర్చి, జైపూర్ టమోట

### కొరత ఉన్న వాటిపై దృష్టిసారించని ఉద్యాన శాఖ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** తెలంగాణలో వినియోగించే కూరగాయలకు సంబంధించి ఉద్యాన శాఖ వైఫల్యంతో ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. జనాభా అవసరాలకు తగినట్లుగా రాష్ట్రంలో కూరగాయల సాగు జరగడం లేదు. రాష్ట్రంలో కొరత ఉన్న కూరగాయలను ప్రోత్సహించి, వాటిని సాగు చేయించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. ఫలితంగా రాష్ట్ర అవసరాల్లో 60 శాతం ఇతర రాష్ట్రాల నుండే దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కూరగాయల సాగు చేసేందుకు ప్రోత్సాహం లేక, తగిన సమాచారం, సలహాలు ఇచ్చేవారు లేక వాటి సాగు పట్ల రైతాంగం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. చివరకు పచ్చి మిర్చికి కూడా ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అగత్యం ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా 3.10 లక్షల ఎకరాల్లో కూరగాయల సాగు అవుతున్నట్లు ఉద్యాన శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో ఏడాదికి 42 లక్షల టన్నుల కూరగాయలు అవసరం కాగా 23 లక్షల టన్నులు మాత్రమే సాగవుతోంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 19 లక్షల టన్నుల కూరగాయల కొరత ఏర్పడుతోంది. ఫలితంగా పంటలు అధికంగా పండే తెలంగాణలో ప్రస్తుతం కాయగూరలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. వేసవిలో అన్ సీజన్‌లో 60 శాతం నుండి 70 శాతం కూరగాయలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి అవుతున్నాయి. సాగు ఎక్కువగా జరిగే అక్టోబరు నుండి మార్చి వరకూ మాత్రమే 50 శాతం కూరగాయలు దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్, రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్ నుండి పచ్చిమిర్చి తెలంగాణ రాష్ట్రంలోకి వస్తోంది. శ్రీలంకలో సంక్షోభం కారణంగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి ఆ దేశానికి టమోటాలు, ఇతర కూరగాయలు సరఫరా అవుతుండడంతో తెలంగాణలో కూరగాయల ధరలు భారీగా పెరిగినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్‌లోని సంబాల్ మార్కెట్ నుండి పశ్చిమిర్చి, మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్ హైదరాదాబాద్‌తో సహా తెలంగాణలోని పలు పట్టణాలకు వచ్చినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూరగాయల ధరలు గత నెలతో పోలిస్తే చెప్పకోదగ్గ స్థాయిలో పెరిగాయి. నెల క్రితం కిలో 10 రూపాయలకు అమ్మిన టమోటా ప్రస్తుతం హైదరాబాద్‌లో క్వాలిటీని బట్టి 150 రూపాయలు పలుకుతోంది. బోడ కాకరకాయలు అయితే కిలో 400 రూపాయలు, మిర్చి 130 రూపాయలు, ఇక బీరకాయ, బెండకాయలు తదితర కూరగాయలు అన్నీ కిలోకు 60 రూపాయల పైబడి ధరలు పలుకుతున్నాయి. ఇక క్యాబేజీ విషయానికి వస్తే అన్ని రాష్ట్రాల నుండి హైదరాబాద్‌కు 1,650 క్వింటాళ్లు వస్తోంది. అయితే ఇటువంటి కూరగాయలను తెలంగాణలోనే పండించే అవకాశం ఉన్నా ఉద్యాన శాఖ నిర్లక్ష్యం కారణంగా ఇతర రాష్ట్రాలే దిక్కవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## రాముని భూములపై రగడ

### ఆక్రమణలు అడ్డుకున్న దేవస్థానం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం



శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు చెందిన ఆలయ భూములపై రగడ చోటుచేసుకుంది. ఆంధ్ర, ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో భద్రాచలం రాముని మాన్యం ఉంది. గోశాలకు ఎదురుగా ఆక్రమణలు చోటుచేసుకోవడంతో శుక్రవారం దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు అక్కడికి చేరుకున్నారు. ఇండ్ల నిర్మాణం చేస్తుంటే వాటిని నిలిపి వేయాలని దేవస్థానం ఈవో రమాదేవి ఆక్రమణదారులకు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు, సిబ్బందికి, ఆక్రమణదారులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒకరికొకరు తోసుకోవడంతో దేవస్థానం సిబ్బందిలో కొద్దిమందికి స్వల్పగాయాలు కూడా చోటుచేసుకున్నాయి. హై కోర్టు పరిధిలో కంట్మెంట్ కేసు ఉందని, ఈ క్రమంలో ఆలయ భూముల్లో ఎలా ఇళ్ళులు కడతారని దేవస్థానం ఈవో ప్రశ్నించారు. రాముని భూములకు న్యాయం లేదా అంటూ ఆమె మండిపడ్డారు. రెవెన్యూ, పోలీసు అధికారులు సైతం ఎందుకు ఆలయ భూముల్లో ఆక్రమణలు జరుగుతున్నా చోద్యం చూస్తున్నారని ఈవో ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ ఆలయ భూములకు సంబంధించి 250 కేసులు ఫైల్ అయ్యాయని ఈవో తెలిపారు. గతంలో 46 కేసులు పెట్టినప్పటికి ఆ కేసులు రిజిష్టర్ కాకపోవడం ఎంతవరకు సమంజసం అని ఈవో ప్రశ్నించారు. ఇదిలా ఉండగా ... ఆక్రమణదారులు కొందరు తమకు కోర్టు ఆర్డర్ ఉందని తెలపడంతో ఆ ఆర్డర్ చూపించాలని రెవెన్యూ, పోలీసు అధికారులు కోరారు. ఆలయ భూములపై గతంలో కూడా ఆక్రమణదారులకు, దేవస్థానం ఉద్యోగులకు ఘర్షణలు జరగగా తాజాగా శుక్రవారం మరోమారు రగడ చోటుచేసుకోవడంతో పురుషోత్తపట్నం గ్రామశివారులో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆలయ భూములకు సంబంధించి కోర్టు కంట్మెంట్ కేసు నడుస్తోందని ఈ విషయంలో అనవసరమైన రాద్ధాంతం సృష్టించవద్దని రామాలయం ఈవో పేర్కొన్నారు.

## ప్రొ.కోదండరామ్‌కు రెవెన్యూ ఉద్యోగుల శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ సారథి ప్రొ.కోదండ రామ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన గుర్తింపు ఇచ్చిందని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామ కృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.రాములు, రమేశ్ పాక పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం ప్రొ.కోదండరాంను కలిసి పుష్పగుచ్ఛం అంద జేసి అభినందనలు తెలియజేశారు. విశ్వవిద్యాలయం ఆచార్యులుగా, తెలంగాణ ఉద్యమ రథసారధిగా తెలంగాణ ప్రజల గుండె చప్పుడైన ప్రొ.కోదండ రామ్‌కు రాష్ట్రంలోని యువకులు, విద్యార్థులు, మహిళలు, ఇతర అన్ని వర్గాల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలిసిన వ్యక్తిగా వారంతా కొనియాడారు.



## రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ సింఘ్వీ

### 19న నామినేషన్ దాఖలు

### ఢిల్లీలో సిఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సింఘ్వీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 16:** తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అభిషేక్ మను సింఘ్వీ ఈనెల 19న నామి నేషన్ వేసే అవకాశం ఉన్నట్లు వశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్ఠానం ఆయన పేరును ఖరారు చేసి ప్రకటించింది. శుక్రవారం ఢిల్లీలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభిషేక్ మనుసింఘ్వీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 18న పిసిసి అధ్యక్షుడు సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఓ ప్రైవేటు హాటల్‌లో సిఎల్పీ సమావేశం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సిఎల్పీ సమావేశం రోజు అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు పరిచయం చేయడంతోపాటు ప్రభుత్వ నిర్ణయాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించే అవకాశం ఉంది. ప్రధానంగా సింఘ్వీ ఒక్కరే నామినేషన్ వేసినట్లయితే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. కానీ,కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానం కావడంతో బిఆర్ఎస్ నుంచి అభ్యర్థిని బరిలోకి దింపినట్లయితే కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకువెళ్లాలన్న దానిపై చర్చించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉపఎన్నికలకు రంగం సిద్ధమైంది. తెలంగాణతో సహా 9 రాష్ట్రాలకు చెందిన రాజ్యసభ స్థానాల ఖాళీలకు సంబంధించి సెప్టెంబర్ 3న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది.

## పిఎసి ఛైర్మన్‌గా కెసి వేణుగోపాల్

### 29 మందితో ప్రజాపద్దుల కమిటీ స్పీకర్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** పార్లమెంటులో ప్రజాపద్దుల సంఘాన్ని ఏర్పాటుచేస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ప్రకటించారు. కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు కెసి వేణుగోపాల్ నాయకత్వాన ఈ సంఘం ఏర్పాటుచేసారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికిగాను ఈకమిటీ ఆడిట్‌నిర్వహిస్తుంది. లోక్‌సభ రాజ్యసభలనుంచి మొత్తం 29 మంది సభ్యులు ఈ కమిటీలో ఉంటారు. నలుగురు తెలుగు ఎంపిలకు కూడా ఈ కమిటీలో చోటు దక్కింది. లోక్‌సభ నుంచి బిజెపి ఎంపి సీఎం రమేష్ టిడిపి సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జనసేన ఎంపి బాలశౌరి, రాజ్యసభ నుంచి బిజెపి సభ్యుడు డా.లక్ష్మణ్‌లకుచోటు దక్కింది. 2025 ఏప్రిల్ 30 వరకూ ఈ కమిటీకి గడువు ఉంటుంది. ప్రజాపద్దుల కమిటీ అంటే పార్లమెంటులో ప్రభుత్వ ఆదాయ, వ్యయాలను ఆడిట్‌చేసే లక్ష్యంతోఎంపికచేసిన సభ్యులతో ఉన్న కమిటీ. ప్రధాన ప్రతిపక్షానికి చెందిన ఒక సభ్యుడు ఈకమిటీకి నేతృత్వం వహిస్తారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) పార్లమెంటు మూడు ఆర్థిక స్థాయీ కమిటీల్లో ఒకటి. వివిధ పనులకు మంజూరయిన నిధులు సరైన పద్దతిలో ఖర్చుచేసిందీ లేనిదీ పర్యవేక్షణచేయడం ఈ కమిటీపని. కాగ్‌నివేదికను పార్లమెంటులోప్రవేశపెట్టిన తర్వాత ఈకమిటీ పరిశీలిస్తుంది. పిఎసిని 1921లో రూపొందించారు. 18వ లోక్‌సభలో కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగాఅవతరించడంతో పిఎసికి నాయకత్వం వహించే అర్హత లభించింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే తర్వాత ఆపార్టీ సీనియర్ నాయకుడు అధిర్‌రంజన్‌చౌదరి 2019 నుంచి పిఎసి ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. తాజాగా అదేపార్టీకి చెందిన సీనియర్ నాయకుడు వేణుగోపాల్‌నిఛైర్మన్‌గా నియమిస్తూ లోక్‌సభ స్పీకర్ ఆమోదించారు.

నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం, #3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. తెలంగాణ రాష్ట్రం.
ఫోన్ నెం.040-29701389. మొబైల్: 7842287168
NFL A Navratna Company

హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ల నియామకం కొరకు టెండర్ (ఇ-టెండర్) ఆహ్వానిస్తూ ప్రకటన

M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL) అత్యంత ముఖ్యమైన CPSU, దిగువ పేర్కొన్న రేక్ పాయింట్స్ వద్ద 2 సంవత్సరాల కాలానికి NFL ఎరువుల రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్ నియామకం ఉద్దేశిస్తోంది. వెబ్‌సైట్: www.nationalfertilizers.com మరియు URL: https://gem.gov.in/ నుండి ఒక్కొక్క రేక్ పాయింట్ టెండర్ వివరాలు చూడవచ్చును మరియు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్‌లు | చివరి తేది |
|---|---|---|
| తెలంగాణ | కరీంనగర్ | 31.08.2024 |
| | మిర్యాలగూడ మరియు జడ్చర్ల | 07.09.2024 |

ఇ-టెండర్‌లు మాత్రమే అంగీకరించబడతాయి. టెండర్‌కు సవరణ / చేర్పు ఏవైనా పై వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రదర్శింపబడతాయి.

జోనల్ మేనేజర్

రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌ల గమనిక కోసం ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన
స్కూటర్స్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ) CIN: L25111UP1972GOI003599
3/481 యొక్క 1వ అంతస్తు, వికల్ప్ ఖండ్, గోమ్టి నగర్, లక్నో, UP 226010, ఇండియా, టెలిఫోన్ నం.0522-3119593
ఇ-మెయిల్: csscootersindia@gmail.com, వెబ్‌సైట్: www.scootersindialimited.com

ఈ ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన **("Exit Offer PA")** నిబంధన 26 మరియు SEBI (ఈక్విటీ షేర్‌ల యొక్క డిలిస్టింగ్) నిబంధనలు 2021 యొక్క వర్తించే ఇతర ఏర్పాట్లు, న్యూఢిల్లీ, భారత ప్రభుత్వ, భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ద్వారా భారత రాష్ట్రపతిచే ఎప్పటికప్పుడు SEBIచే మంజూరు అయిన మినహాయింపులు అనుగుణంగా జారీ చేయబడుతోంది. ప్రస్తుత కంపెనీ యొక్క ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నవీన్ కౌల్ **("Acquirer")** ప్రాతినిధ్యంతో కంపెనీ యొక్క ప్రొమోటర్ స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ **("Company")** యొక్క మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్స్ **("Residual Shareholders")**కు, BSE లిమిటెడ్ **("BSE")** అనగా స్టాక్ ఎక్స్ఛేంజ్ నుండి ఒక్కొక్క- రూ.10/- యొక్క ముఖ విలువతో (ఈక్విటీ షేర్లు) కంపెనీ యొక్క పూర్తి పెయిడ్-అప్ ఈక్విటీ షేర్స్ యొక్క స్వచ్ఛంద డిలిస్టింగ్ సంబంధించి, ఈ ఎగ్జిట్ ఆఫర్ PA, మే 03, 2023 తేదీ గల ఇనీషియల్ పబ్లిక్ ఎనౌన్స్‌మెంట్ **("IPA")** డిసెంబర్ 06, 2023 తేదీ గల పబ్లిక్ ఎనౌన్స్‌మెంట్ డిసెంబర్ 08, 2023న మరియు డిసెంబర్ 09, 2023 **("PA")** ప్రచురింపబడినది. మరియు డిసెంబర్ 20, 2023 తేదీ గల లెటర్ ఆఫ్ ఆఫర్ **("Letter of Offer")** వాటికి కొనసాగింపు అయివున్నది. ఈ ప్రకటనలో నిర్వచించబడకుండా ఉపయోగించబడిన నిబంధనలు IPA, PA మరియు లెటర్ ఆఫ్ ఆఫర్‌లలో ఉద్దేశించబడిన విధంగానే అవే అర్థాలు కలిగి ఉంటాయి.
BSE దాని నోటీస్ నంబర్ 20240605-51 తేది: జూన్ 05, 2024 ప్రకారం, 12.06.2024 నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్‌ల ట్రేడింగ్ (Scrip Code: 505141) నిలిపి వేసిందని మరియు జూన్ 20, 2024 నుండి పైన పేర్కొనబడిన స్క్రిప్ BSE నుండి డిలిస్టెడ్ చేయబడిందని సమాచారం వెల్లడి చేసింది.
డిలిస్టింగ్ ఆఫర్ తర్వాత కూడా ఈక్విటీ షేర్స్ కలిగి ఉండటం కొనసాగిస్తున్న రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లు, వారి ఈక్విటీ షేర్స్‌ను ఒక్కొక్క ఈక్విటీ షేర్ **("Exit Price")** రూ.31.78/- వద్ద ఎక్వైరర్‌కు టెండర్ చేయడం SEBIచే **("Exit Window")** అనుమతింపబడిన అటువంటి ముందు తేదీ లేదా 20.06.2024 నుండి 19.06.2026 వరకు చేయవచ్చును. రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లకు, ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ ఎగ్జిట్ దరఖాస్తు ఫారం **("Exit Letter of Offer")**తోసహా పంపబడుతోంది.
రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లు అవసరమైన డాక్యుమెంట్‌లతో సహా వారి ఎగ్జిట్ దరఖాస్తు ఫారంను ఎటువంటి ఆలస్యం లేకుండా దాఖలు చేయవచ్చును. ఎక్వైరర్‌చే ఎగ్జిట్ దరఖాస్తు ఫారం అందుకొన్న సంబంధిత క్యాలెండర్ నెల ముగింపు నుండి 10 పని రోజులలోగా నెలవారీ ప్రాతిపదికపై ఎక్వైరర్ చెల్లింపు చేస్తారని గమనించ కోరుతున్నాము. **("Monthly Payment Cycle")** ప్రథమ నెలవారీ చెల్లింపు సైకిల్, ఆగస్టు 31, 2024 నుండి 10 పని రోజులలోపుగా చేయబడుతుంది.
ఒకవేళ ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ అందకపోయినా లేదా తదుపరి ఏవైనా వివరాలు లేదా విచారణకైనా, రిజిస్ట్రార్‌కు రాయవచ్చు లేదా కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.scootersindialimited.com వద్ద లేదా క్రింద పేర్కొనబడిన మేనేజర్/రిజిస్ట్రార్ యొక్క వెబ్‌సైట్ నుండి సాఫ్ట్ కాపీ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

ఎగ్జిట్ ఆఫర్‌కు మేనేజర్
Corporate Professionals
కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్
D-28, సౌత్ ఎక్స్‌టెన్షన్ పార్ట్-1, న్యూఢిల్లీ-110049, ఇండియా
సంప్రదించవలసిన వ్యక్తి: Ms. అంజలి అగర్వాల్
ఫోన్: 011-40622230/40622209, ఇ-మెయిల్: mb@indiacp.com,
వెబ్‌సైట్: www.corporateprofessionals.com
SEBI రిజిస్ట్రేషన్ నెం.: INM000011435 చెల్లుబాటు కాలం: శాశ్వతం
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్: U74899DL2000PTC104508

ఎగ్జిట్ ఆఫర్‌కు రిజిస్ట్రార్
Skyline Financial Services Pvt. Ltd.
స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
D-153-A, 1వ అంతస్తు, ఓక్లా ఇండస్ట్రీయల్ ఏరియా, ఫేజ్-1, న్యూఢిల్లీ-110020, ఇండియా
సంప్రదించవలసిన వ్యక్తి: Mr. పవన్ సింగ్ బిస్త్
ఫోన్: 011-26812682/83 & 64732681 నుండి 88
ఇ-మెయిల్: admin@skylinerta.com, వెబ్‌సైట్: www.skylinerta.com
SEBI రిజిస్ట్రేషన్ నెం.: INR000003241 చెల్లుబాటు కాలం: శాశ్వతం
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్: U74899DL1995PTC071324

ప్రదేశం : లక్నో
తేది : ఆగస్టు 17, 2024

ఎక్వైరర్ తరఫున మరియు కొరకు
సం/- నవీన్ కౌల్
(అధీకృత చేవ్రాలుదారుడు)

వార్త

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.

-మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# పటిష్టమైన చట్టంతోనే కల్తీ కట్టడి

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలుఏమాత్రం ఫలించడం లేదు. దేశవ్యాప్తంగా రానురాను కల్తీ మాఫీయా విజృంభించిపోతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, కారంలో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందులో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ ఇదిఅది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ప్రధానంగా పాలల్లో, మందుల్లో కల్తీ ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కనపడుతున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే కల్తీకి అవినీతికి అవినాభావ సంబంధం ఉంది. దీన్ని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. చట్టాలను అమలు చేసి కల్తీ కాకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు జీతభత్యాల రూపంలో చెల్లిస్తున్నారు. కానీ నియంత్రించలేకపోతున్నారు. చట్టాల్లో కూడా లోపాలున్నాయి. ఈ కల్తీ మాఫియాదారులకు భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)లో తగిన శిక్షలు లేవనే వాదనను కొట్టివేయలేం. కల్తీ చేసో, లేక నకిలీ వస్తువులు తయారుచేస్తూ పట్టుబడిన నిందితులను న్యాయస్థానాల ముందు హాజరు పరచకుండానే స్టేషన్ బెయిల్‌పై పంపించే వీలుండే సెక్షన్ 272 లాంటి వాటివల్ల నేరస్తుల్లో భయభక్తులు లేకుండాపోతున్నాయి. ఒకవేళ ఇవన్నీ తట్టుకొని నేరం రుజువైనా శిక్ష ఆరునెలలు జైలు, లేక యాభైవేల రూపాయల జరిమానాకుమించదు. దీనికితోడు ప్రత్యక్షంగా పట్టుబడినవారికి కూడా జైలుకు వెళ్లో, లేక జరిమానా చెల్లించో తిరిగివచ్చి మళ్లీ యధావిధిగా అదే కల్తీ దందాలను కొనసాగిస్తున్నారు. అయితే చట్టాల్లో మార్పులు తేవాలని, మరింత పదును పెట్టాలని ఏనాటి నుంచో చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. కల్తీల వల్ల మరణాలు సంభవిస్తే బాధ్యులకు యావజ్జీవ శిక్ష విధించాలని ఏడెనిమిది నెలల క్రితం కేంద్రానికి న్యాయసంఘం (లా కమిషన్) సిఫార్సు చేసింది. అయినా ప్రతిపాదనలు పరిశీలనలోనే కాలం గడిచిపోతున్నది తప్ప పటిష్టమైన చట్టంవైపు అడుగులు వేయలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీమానవ జీవనానికి సవాలుగా మారుతున్నది. భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇది మూడో కంటికి తెలియకుండా జరగడం లేదు. అంతా బహిరంగ రహస్యమే. అసలు స్వచ్ఛమైన సరుకులు లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. ప్రధానంగా కల్తీ పాలద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధారిత సంస్థ సర్వేలో వెల్లడయింది. చక్కెర, గంజిపొడి, బియ్యం పిండి, గ్లూకోజ్, హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్‌సోడా, వంటసోడా డిటర్జెంట్, మైలమన్ పొడి,నూనె తదితర పదార్థాలతో పాలను తయారు చేస్తున్నారు. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలంగా తీసుకుంటే కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలల్లో చిక్కదనం రావాలని ఇటీవల కాలంలో ప్రొటీన్ శాతం పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ పిండిని కలుపుతున్నారు. గతంలో 2008లో ఈ రసాయనిక పొడులు కలిపిన పాలు తాగి మూడు లక్షల మందికిపైగా పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. అందులో కొందరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. అటు ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ దేశ ప్రభుత్వం ఆనాడు పటిష్టమైన కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. మనదేశంలో మహారాష్ట్రలో 2019లో మైలమన్ పిండి పొడిని కలిపినట్లు పరీక్షల్లో వెలవైంది. ఇక క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన మేతను పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణాలవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో పాడిపశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు టీకాలు ఇచ్చినపిదప పాలు పితకకూడదు.కానీ అవేమీ పట్టించుకోవడంలేదు. ఇలాంటి కారణాలెన్నో. పాలతో రకరకాల వ్యాధులబారిన పడుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులుకూడా ఏర్పడ్డాయి. దేశంలో విక్రయించే పాలల్లో అరవైశాతం పైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్షాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధిక శాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో దేశ సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏంచేస్తున్నారో చెప్పమంటూ నిలదీసి అడిగింది. ఈ దురాగతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలెన్నో ఉన్నాయి. పాలే కాదు అన్నింటిలోనూ కల్తీ విస్తరించిపోతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలకు పదును పెట్టాల్సిన తరుణమిది. పొరుగునున్న చైనాతోపాటు బంగ్లాదేశ్, సింగపూర్ లాంటి దేశాల్లో పటిష్టమైన చట్టాలు అమలుపరుస్తున్నారు. నేర స్వభావం తీవ్రతను బట్టి చైనాలో మరణశిక్ష వేయడానికి కూడా వెనుకాడడం లేదు.యుకెలో ఆహార కల్తీ రుజువైన పక్షంలో విధించే జరిమానాలకు పరిమితిలేదు. ఇలా ఎన్నో దేశాలు ఈ కల్తీపై పటిష్టమైన చట్టాన్ని పెట్టి ఉక్కుపాదం మోపుతుంటే మనదేశంలో కాలం చెల్లిన పాత చట్టాలతో కల్తీకి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఇప్పటికైన పాలకులు ఈ విషయంలో మనసుపెట్టి ఆలోచించాలి. ఈ కల్తీకి మోకాలొడ్డకపోతే జాతి వినాశనానికే ముప్పువాటిల్లే ప్రమాదం ఉంది.



వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.

డబ్ల్యు ఎమర్సన్



సంబంధి కాకపోయినప్పటికీ ఎవడు మిత్ర భావంతో మసలుతున్నాడో అతడే బంధువు. అతడే మిత్రుడు, అతడే గతి, అతడే ఆశ్రయం.

గిబ్బర్

# ఆచరణ సాధ్యంకాని చట్టాలెందుకు?

**భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే అధికంగా ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారుతున్నది. ఇటీవల కాలంలో పదమూడు, పద్నాలుగేళ్ల వయస్సులోనే ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. కేవలం ధూమపానం వల్లనే దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక రోగాల బారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయి. ఇవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయి.**

దామెర్ల సాయిబాబ

మానవజాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాలను పారద్రోలే విషయంలో ఆరాటమే కానీ, త్రికరణశుద్ధిగా పోరాటం చేయడంలేదనే చెప్పాలి. ఈ రెండు వ్యసనాలకు మాదకద్రవ్యాలు తోడు కావడంతో దేశంలో కోట్లాది కుటుంబాలు చితికిపోతున్నాయని, లక్షలాది మంది మంచానికే పరిమితమై కృంగికృశించి మరణిస్తున్నారనే విషయంపాలకులకు తెలియంది కాదు. చట్టాలు చేస్తున్నారు, ఉపన్యాసాలు ఇస్తున్నారు కానీ త్రికరణశుద్ధిగా వీటిని నియంత్రించేందుకు మాత్రం ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయవచ్చు. అందరిని కొంత కాలం మోసం చేయవచ్చు. అందరిని ఎల్లకాలం మోసం చేద్దామనుకుంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసిన వారు, వేధించిన వారు ఎందరో చక్రవర్తులు, రాజులు, మరెందరో నేతలు చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజా అవసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చి ఆదరాభిమానాలు పొంది వారిహృదయాల్లో చోటు సంపాదించుకున్నవారు చిరస్థాయిగా మిగిలిపోతారు. మాదకద్రవ్యాల విషయంలో అటు కేంద్ర, రాష్ట్ర పాలకులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ఎంత మంది అధికారులను నియమిస్తున్నా నిందితులను పట్టుకొని జైళ్లలో పెడుతున్నా అది ఏమాత్రం ఆగడం లేదు. అంతకంతకు పెరుగుతున్నది. యేటా దేశవ్యాప్తంగా వేలాది కోట్లరూపాయల మత్తుపదార్థాలు పట్టుబడుతూనే ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఏమాత్రం తక్కువ లేదు. ఇక మద్యం విషయంలో పాలకులు పైకి ఏమి చెప్తున్నా ఆదాయం కోసం ప్రోత్సహిస్తున్నారనేది కాదనలేని వాస్తవం. గతంలో దశలవారీగా తగ్గిస్తామని చెప్పుకున్న పెద్దలే అంచెలంచెలుగా పెంచుతున్నారు. ఒక నాడు కేవలం వందకోట్ల ఆదాయంతో ప్రారంభమైనమద్యం వ్యాపారం నేడు రెండు రాష్ట్రాల్లో కలిసి యాభై, అరవై వేల కోట్లకుపైగా చేరుకుంటున్నది. ఈ యేడాది తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం వస్తున్న ఇరవైఐదువేల కోట్లకు అదనంగా ఐదువేల కోట్ల రూపాయలకుపైగా ఆదాయాన్ని పెంచుకోనున్నట్లు మొన్నటి బడ్జెట్ అంచనాలు స్పష్టం చేస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలకు మద్యం ఆదాయమే మహాప్రసాదంగా పరిణమించింది. ఇక మద్యం సరే. సారాను నిషేధించారు.కానీ ఏమాత్రం అమలవుతున్నది? మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉండొచ్చు.కానీ సారా దొరకని గ్రామంలేదు.గుడుంబ, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా రూపుదిద్దుకున్నది. ఈ అక్రమ సారాను నియంత్రించేందుకు పాలకులే చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టారు. ప్రజారోగ్యానికి అత్యంత హాని చేస్తున్నది ఈ చీప్ లిక్కరే. ముఖ్యంగా పేదల జీవితాలు ఈ చీప్ లిక్కర్‌తో చితికిపోతున్నాయి. లక్షలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. మద్యనిషేధం గురించి ఒకసారి గతంలోకి వెళ్లితే మద్యానికి బానిసై అనారోగ్యంపాలై కుటుంబాలకు కుటుంబాలే బజారునపడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచిమద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగానే స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత1947 అక్టోబరు ఒకటోతేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యాన్ని నిషేధించింది. అందులో భాగంగానే ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మద్యనిషేధాన్ని విజయవంతంగా అమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించడంలో, మరోకపక్క అక్రమ మద్యాన్ని తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలో ఆనాటి పాలకులు ఎంతో సమర్థవంతంగా వ్యవహరించారు. ఎక్కడో రహస్యంగా మద్యం సేవించాలనుకున్నా, తాగి పదిమందిలోకి

## ఒక్క మాట

రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులంటే ప్రజల్లో ఒక హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి ప్రభుత్వాలు ఎంతో సమర్థవంతంగా వ్యవహరించాయి. కానీ 1960 ప్రాంతంలో రాజకీయ జోక్యం పెరగడంతో మద్య నిషేధం అమలు చేయడం కష్టతరంగా మారింది. సారా తయారీదారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవడం ప్రారంభించారు. మద్య నిషేధం వల్ల రాష్ట్రప్రభుత్వం కోట్లాది రూపాయల ఆదాయం కోల్పోతుందనే వాదనను లేవనెత్తి దశలవారీగా మద్యం వ్యాపారాన్ని విస్తరించారు. మధ్యలో ఒకటి,రెండు సందర్భాల్లో సంపూర్ణ మద్యనిషేధానికి శ్రీకారం చుట్టినా అది ఎక్కువ రోజులు నిలువలేదు. మద్యపానాన్ని ఆదాయం దృష్ట్యా నియంత్రించలేకపోతున్నారనేది అందరికి తెలిసిందే. ధూమపానాన్ని నియంత్రించే విషయంలో కూడా పాలకులు విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్,గుండె జబ్బులు, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని ఎందరో వైద్యనిపుణుల అధ్యయనంలో వెల్లడయింది. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే అధికంగా ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారుతున్నది. ఇటీవల కాలంలో పదమూడు, పద్నాలుగేళ్ల వయస్సులోనే ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. కేవలం ధూమపానం వల్లనే దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగు వేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయి. ఇవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయి. బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని వాస్తవం. అడవుల్లోఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లోఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం వివేకం అనిపించుకోదు. కానీ పాలకపెద్దలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోకుండా పొగాకు ఉత్పత్తులను నిషేధించేందుకు ప్రయత్నాలకు దాదాపు మూడు దశాబ్దాల క్రితం నుంచే శ్రీకారం చుట్టారు. దీంతో బీడీ కార్మికులు, కాంట్రాక్టర్లు, అందరూ ఏకమై ఎదురుతిరగడం, ఒత్తిడిలు తోడుకావడంతో విరమించుకోవాల్సి వచ్చింది. మళ్లీ బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధించారు. బహిరంగ ప్రదేశాలు అంటే ఏమేమీ వస్తాయో విశదీకరించారు. హోటళ్లు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, ఆడిటోరియంలు, ఆస్పత్రులు,ఆరోగ్య సంస్థలు వినోదకేంద్రాలు, న్యాయస్థానాలు, విద్యాసంస్థలు, సినిమా థియేటర్లు, కాఫీ హౌస్‌లు, తదితరాలు బహిరంగ ప్రదేశాల పరిధిలోకి వస్తాయని వివరించారు. హోటళ్లు, కార్యాలయాలలో పొగ తాగేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేసుకోవాలని కూడా స్పష్టం చేశారు. అయితే ఈ ఉత్తర్వులు అమలు చేయడం సాధ్యం కాదని అప్పట్లో బీహార్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు తేల్చి చెప్పేశాయి. మరికొన్ని రాష్ట్రాలు గడువును పొడిగించుకున్నాయి. చట్టంలో కూడా కొన్ని లోపాలు ఉన్నట్లు విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో రోడ్లు లేకపోవడం పెద్దలోపంగా కొట్టొచ్చినట్లు కనపడింది. హోటళ్ల ముందు, కార్యాలయాల ముందు రోడ్లపైకి వచ్చి తాగితే ఈ చట్టం ఏమీ చేయలేదని ధూమపాన ప్రియులు అంటున్నారు. చట్టం అయితే చేశారు కానీ దాన్ని అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు, యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. అంతా అయోమయ పరిస్థితి. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. లక్షలాది మంది రైతులు మరెందరో కూలీలు పొగాకుసాగుపై ఆధారపడి ఉన్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. పాలకులకు చిత్తశుద్ధి ఉండే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను,వినియోగాన్ని భూటాన్ దేశంలోలాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి ఒక పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ ఆచరణ సాధ్యంకానీ అమలు చేయలేని చట్టాలు చేస్తే పాలకులు నవ్వులపాలౌతారు. ●

# అధిక ధరలతో అప్పులపాలవుతున్న ప్రజలు

జోస్యుల వేణుగోపాల్

బియ్యం, పప్పు,ఉప్పులతోపాటు నిత్యావసర వస్తువుల ధరలన్నీ చుక్కలనంటుతున్నాయి. కూరగాయలు కొనే పరిస్థితి లేదు. నలుగురు ఉన్న కుటుంబానికి నెలకు వెచ్చాలకే సుమారు పదివేల రూపాయలు ఖర్చుపెట్టాల్సివస్తోంది. ఇంకా అద్దె, కరెంటు, వగైరా ఖర్చులు అదనం. సంవత్సర కాలంలోనే జీవన వ్యయంరెట్టింపు అవుతోంది. ఇది ఏఒక్క దేశానికి పరిమితమైనది కాదు. ప్రపంచవ్యాప్తంగా ఇదేపరిస్థితి. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్, డీజిల్ ధరలకు అనుబంధంగా పెరుగుతున్న రవాణా ఛార్జీలు, ముఖ్యంగా వంటగ్యాస్‌పైన మిగతా అన్ని సరుకులపైన ప్రభావాన్ని చూపుతున్నాయి. కొవిడ్ సమయంలో అనేక ఉత్పత్తి సంస్థలు మూతపడడం, పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల్లో మెయింటినెన్స్ పెరుగుదలతో వారి ఉత్పత్తుల రేటు పెరుగుతున్నాయి. చాలాదేశాల్లో వాతావరణ అసమతుల్యంతో జరుగుతున్న ప్రకృతి విధ్వంసాలలో ఆర్థిక వనరులన్నీ నాశనమై ఆ ప్రభావం మిగతా వాటిపై పడి అది ధరల దుర్భరమవుతోంది. మన దగ్గర ఉత్పత్తికాని విదేశీ వస్తువులపై విపరీతంగా పెరుగుతున్న దిగుమతి సుంకాలు మనకు భారం అవుతున్నాయి.అన్ని దేశాల్లో పెరిగిన ప్రభుత్వ యంత్రాంగాల నిర్వహణ ఖర్చు సామాన్య ప్రజలకు గుదిబండలా మారింది. జీతాలు పెంచమని, ఉద్యోగాలు కల్పించమని జరిగే ఉద్యమాలు ఆస్థాయిలో ధరలు తగ్గించమనేందుకు జరగడం లేదు. అధిక ధరలవల్ల దేశఅభివృద్ధి రేటు మందగిస్తుంది. దేశ రాజకీయ భౌగోళిక పరిస్థితుల్లో మార్పుల కారణంగా ఇనుము, ఉక్కు, ప్లాస్టిక్, వ్యవసాయం, ఇతరత్రా అన్ని రంగాల్లో పెరిగిన ఉత్పత్తి వ్యయంతో చిన్న పరిశ్రమల లాభాలు హరించుకుపోయి మూతపడుతున్నాయి. మనదేశంలో కూడా ఓడరేవులు, రైల్వేలు, రోడ్ల నిర్వహణ కోసం అధిక నిధులు కేటాయిస్తున్నా నిర్వహణ అమలులో అలసత్వంతో ఏయేటికాయేడు నిర్మాణ వ్యయం పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని చోట్ల యుద్ధ వాతావరణం, మరికొన్ని చోట్ల ప్రకృతి విధ్వంసాలు, రాజకీయ ప్రేరేపిత కారణాలతోను, నష్టాలను చవిచూస్తున్న ప్రైవేట్‌రంగ వాళ్లు, పెట్టుబడులకు ముందుకు రాకపోవడం,డిమాండు సరిపడా ఉత్పత్తి జరగకపోవడం కూడా అధిక ధరలకు కారణం. రష్యా, ఉక్రెయిన్ యుద్ధ కారణంగా ఆగిపోయిన ప్రపంచవ్యాప్త సరఫరా ధరలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది.అంతర్జాతీయ మార్కెట్ల హెచ్చుతగ్గులవుతున్న బంగారం, వెండిధరలు,దేశాల్లోని రాజకీయ అధికార మార్పిడి సందర్భంలోను, విపరీతమైన హెచ్చుతగ్గులకు లోనవుతున్న షేర్ మార్కెట్లు దేశాల ఆర్థికవ్యవస్థను కృంగదీస్తున్నాయి.మొత్తం కలిపి సామాన్యుల జీవితాలు దుర్భరంగా మారడానికి కారణమవుతున్నాయి. ఉత్పత్తి పెంచడానికి ధరలు తగ్గించడానికి ప్రభుత్వాలుఅంకుశంలా పనిచేసినప్పుడు మాత్రమే సామాన్యుడు బతగ్గలుగ్గుతాడు.టమాటాలు,ఉల్లిపాయల పప్పులు, నూనెలు,మాంసాహారాల ధరలకు నియంత్రణేఉండదు. ప్రపంచం మొత్తం ఆహారసంక్షోభం దిశగాపయనిస్తోందేమోననిపిస్తోంది. చాలాచాలనీ జీతాలతో నెట్టుకొస్తున్నవారు కొందరైతే ఆహారం కోసంఆకలికేకలు వేస్తున్నవారు మరికొందరు.ప్రభుత్వాలు ధరలు నియంత్రణ చేయలేనిఅశక్తతతో ఉన్నంతకాలం ఈ బ్లాక్ మార్కెటింగ్‌రేట్లతో జనమంతా భూలోక నరకంలోఉన్నట్లే. ●

# ఆడపిల్లలపై ఆగడాలను ఆపేదెలా?

డి.జె.మోహన్‌రావు

మొన్న ఈ మధ్యన ఇరాక్ బాలికల వివాహ వయస్సును తగ్గించింది. ఇజ్రాయిల్ పిల్లలు చదివే పాఠశాల మీద బాంబుల దాడి జరిపింది. ఉక్రెయిన్ దేశంలో రష్యా కొనసాగిస్తున్న మారణహోమంలో ఎంతో మంది పిల్లలు అసువులు బాస్తున్నారు. మనదేశంలో పసిమొగ్గలపై అత్యాచారం జరిపి హత్య చేస్తున్నారు. మొన్న అన్నమయ్య జిల్లాలో బాలిక పరువు హత్యకు గురికాబడింది. ఇవన్నీ పిల్లలపై జరుగుతున్న ఆకృత్యాలే. ఈ దేశం, ఆ దేశం అనే బేధం లేకుండా ప్రపంచవ్యాప్తంగా పిల్లలు హానికి, వివిధ రకాల హింసకు,అనేక రకాలుగా శారీరక, మానసిక హింసకు గురవుతున్నారు. ఇవి చూస్తే మనమున్నది ఆధునిక సమాజంలోనేనా? లేదా ఆటవిక సమాజంలోనా? అనే సందేహం కలుగుతుంది. నేటి పిల్లలే భవిష్యత్ నిర్మాతలని మనకు తెలియదా? లేదా తెలిసే చేస్తున్నామా? దేశాల మధ్య ఆధిపత్యపోరులో ఎక్కువగా బలవుతున్నది పిల్లలనేది కాదనలేని నిజం. లైంగిక వేధింపులు, దోపిడీ, అక్రమ రవాణా, అపహరణ ఇవి నేడు ప్రపంచవ్యాప్తంగా పిల్లలు ఎదుర్కొంటున్న కొన్ని ప్రమాదాలు.ఈ మధ్యన ఇజ్రాయిల్ దేశం గాజా నగరంలో ఉన్న చాలా పాఠశాలల మీద దాడులు జరుపుతూనే ఉంది. దీని కారణనా అభమూ శుభమూ ఎరుగని పిల్లలు బలైపోతూనే ఉన్నారు. ఇది అంతర్జాతీయ యుద్ధ నియమాలను ఉల్లంఘన కిందకే వస్తుంది. 7అక్టోబరు 2023 నాటి నుండి నేటి వరకూ పాలస్తీనాలో సుమారు 21వేల మంది పిల్లలు చనిపోయారు. వందల మంది పిల్లలు భవనాల దిగువన శిథిలమైపోయారు. అనేకమంది గాయాలపాలయ్యారు. ఎంతో మంది వారి తల్లిదండ్రులకు దూరమయ్యారు. అలాగే ఉక్రెయిన్ మీద రష్యా కొనసాగిస్తున్న యుద్ధంలో కూడా సుమారు రెండు వేలకుపైగా పిల్లలు మరణించారు. ఇంకా సూడాన్ లాంటి దేశాల్లో అంతర్గత పోరులో చాలా మంది పిల్లలు బలైపోతున్నారు. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా సంఘర్షణ ప్రాంతాలలో నివసిస్తున్న సుమారు మూడు కోట్లకుపైగా పిల్లలు అధికస్థాయి ఒత్తిడిని అనుభవిస్తున్నారు. తేలికపాటి నుండి మితమైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉన్నారని, అదనంగా ఏడు లక్షల మంది పిల్లలు తీవ్రమైన మానసిక ఆరోగ్య రుగ్మతలకు గురవుతున్నారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. వీటి మూలాన వారు పాఠశాలలకు దూరమైపోతున్నారు. అనేకరోగాలకు దగ్గరవుతున్నారు.గాజాలో విద్యపూర్తిగా లేకపోవడంతో 625,000 మంది పిల్లలు పాఠశాలకు దూరంగా ఉన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరూ పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఆహార అభద్రత లేదా అధ్వాన్నమైన సంక్షోభ స్థాయిలను ఎదుర్కొంటున్నారు. నిరంతర బాంబుదాడులు, ఆంక్షలు ఆహారం, నీటికి అత్యంత పరిమితమైన ప్రాప్యతతో పోషకాహార లోపం విపరీతమైన పెరుగుదలకు పరిస్థితులను సృష్టించాయి. గాజాలో దాదాపు అందరు పిల్లలు కరవు బారిన ఉన్నారు. ఈ జూన్ నాటికి ఉక్రెయిన్‌లో పిల్లలు నాలుగు విద్యాసంవత్సరాలు కోల్పోయారని దేశవ్యాప్తంగా దాదాపు ఒక పది లక్షలకుపైగా పిల్లలు అభద్రత కారణంగా



వ్యక్తిగతంగా నేర్చుకోలేకపోతున్నారని యూనిసెఫ్ తెలిపింది. ఉక్రెయిన్‌లోని దాడులు పిల్లల మానసిక ఆరోగ్యం, శ్రేయస్సును హానికరంగా ప్రభావితం చేశాయి. పిల్లల్లో సగం మంది నిద్రలేమి సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. ఐక్యరాజ్యసమితి బాలల హక్కులు పుస్తకాల్లో తప్ప నిజజీవితంలో మాత్రం అమలవడం లేదు. అంతర్జాతీయ స్థాయిలో పిల్లల కోసం అనేక సంస్థలు ఉన్నా ఏమి లాభం? కేవలం చర్చించడానికి నీతులు చెప్పడానికి మాత్రమే ఉన్నాయా? ఈ విషయాలన్నీ పెద్దన్న దేశానికి తెలియదా? లేదా వాళ్లకు తెలిసే జరుగుతుందా?నిజాలు బహిరంగ రహస్యాలే. ఇరాక్ దేశంలో బాలికల కనీస వివాహ వయస్సును తొమ్మిది సంవత్సరాలకు తగ్గించాలని అక్కడ ప్రభుత్వం భావిస్తోంది. దేశ పర్సనల్ స్టేటస్‌లాను సవరించాలని ఇరాక్ న్యాయ మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన ఈ వివాదాస్పద బిల్లు ప్రయత్నిస్తోంది. జులై చివరిలో చట్టసభల సభ్యుల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు రావడంతో ప్రతిపాదిత మార్పులను పార్లమెంటు ఉపసంహరించుకుంది. ఛాంబర్లో గణనీయమైన ఆధిపత్యం ఉన్న ప్రభావవంతమైన షియా కూటముల మద్దతు పొందిన తరువాత ఆగస్టు 4న జరిగిన సెషన్లో ఈ బిల్లు తిరిగి కనిపించింది. ప్రస్తుతం 1959 పర్సనల్ చట్టం ప్రకారం బాలికల చట్టబద్ధ వివాహ వయస్సు 18యేళ్లుగా ఉంది. ఇరాక్‌లో రాచరికం పతనమైన తరువాత ఈ చట్టం కుటుంబ విషయాలను నిర్ణయించే అధికారాన్ని మత పెద్దల నుండి ప్రభుత్వానికి, దేశంలోని న్యాయవ్యవస్థకుమార్చింది. ఇరాక్‌లో 28శాతంమంది అమ్మాయిలకు 18 యేళ్లు నిండక ముందే పెళ్లిళ్లు అయ్యాయని యూనిసెఫ్ తెలిపింది. ప్రతిపాదిత బిల్లులో వివాహం,విడాకులు, పిల్లల సంరక్షణవంటి కుటుంబ విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని మతపరమైన అధికారులు లేదా పౌర న్యాయ వ్యవస్థలో ఒకదాన్ని ఎంచుకోవడానికి పౌరులను ఈ బిల్లు అనుమతిస్తుంది. ఈ ప్రతిపాదిత బిల్లుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ప్రజలు ఇప్పటికే నిరసనలు చేపట్టారు.ఇది వారసత్వం, విడాకులు, పిల్లలసంరక్షణ వంటిరంగాలలో హక్కులను వారిస్తుందని విమర్శకులు ఆందోళన చెందుతున్నారు. మహిళా హక్కుల న్యాయవాదులు ఈ బిల్లు ఆమోదించినట్లయితే 'బాలఅత్యాచారాలను చట్టబద్ధం చేసినట్లేనని' మహిళా హక్కుల న్యాయవాదులు ఆందోళనచెందుతున్నారు. ఈ మార్పు మహిళల హక్కులకు భంగంకలిగిస్తుందని, దేశంలోని పితృస్వామ్య సమాజంలో బాల్యవివాహాలు పెరగడానికి దారితీస్తుందని హక్కుల న్యాయవాదులు హెచ్చరిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఈ చట్టాన్ని సమర్థించే పురుష ఎంపిలు మైనర్‌ని పెళ్లి చేసుకోవడంలో తప్పుఏముందని అడుగుతున్నారు. మనదేశంలో జాతీయ నేర గణాంక సంస్థ ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం గతరెండేళ్లలో భారతదేశంలో పిల్లలపై నేరాలు62శాతం పెరిగాయి. దేశవ్యాప్తంగా 2020లో చిన్నారులపై నేరాలకు సంబంధించి 1.28 లక్షల కేసులు నమోదు చేయగా 2022లో 1.62 లక్షలకుపైగా కేసులు నమోదయ్యాయి. ప్రతిలక్ష మంది పిల్లల జనాభాకు నమోదైన నేరాలరేటు 2021లో 33.6తోపోలిస్తే 2022లో 36.6గా ఉంది.నివేదిక 2022లో 83,350 మందిపిల్లలు తప్పిపోయారు.వీరిలో 20,380మంది బాలురు, 62,946 మంది బాలికలు కాగా 24మంది ట్రాన్స్‌జెండర్లు.ఇప్పటికీ 2,946మంది బాలికల ఆచూకీతెలియడం లేదు. 2021లో తప్పిపోయిన పిల్లల సంఖ్య 77,535 నుండి 2022లో 7.5 శాతం పెరిగింది. పోక్సో చట్టం అమలులో ఉన్నా నేరాలు తగ్గడం లేదు. బాలికలపై జరుగుతున్న హత్యాచారాల కారకులను తక్షణమే శిక్షించాలి. శిక్షలు ఎలా ఉండాలంటే పిల్లలపై హింస జరపాలంటే భయం వేయాలి. ●

## ప్రజావాక్కు



### దేవుని దర్శనాలు అందుబాటులో ఉండాలి

దేశవ్యాప్తంగా ప్రసిద్ధిపొందిన దేవాలయాల్లో సామాన్యులు దైవదర్శనార్థం గంటల తరబడి లేదా రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. పేరుకు స్వయం పాలక వ్యవస్థలుగాకనపడుతున్నా మొత్తంవ్యవహారమంతా ప్రభుత్వాల కనుసన్నలలోనే జరుగుతుంది. 1933 దశకంలో సదుద్దేశ్యంతో ప్రారంభమైన ఈ పాలక మండళ్లు విస్తరించి దేవస్థానాల్లో అనేక మంది ఇఒలు, ఛైర్మన్‌లు, మెంబర్లు అధికారులు ఇలాఎన్నోవేల మందికిపూజాద్రవ్యాలు, ప్రసాదాల కొనుగోలు,హుండీలో సమర్పణల ఆదాయం ద్వారానే ఉపాధి కల్పిస్తున్నా సామాన్యుడికి మాత్రం దర్శనాన్ని ఒక పద్మవ్యూహంలా కఠినతరం చేస్తున్నారు. చాలా దేవాలయాల్లో ఆదాయం నుండి విద్య, వైద్యం కోసం సహాయ కార్యక్రమాలు చేపడుతున్నా దానికి కారణమైన భక్తులకుదైవ దర్శనభాగ్యానికి మాత్రం ప్రాధాన్యత లేదు. ఈ విషయాలన్నీ ఆలయ పాలకవర్గాలు గుర్తించకపోతే 'దేహమేరా దేవాలయం జీవుడే సనాతనదైవం' అని భక్తులు భావిస్తే దర్శనానికి వచ్చే పని ఉండదు.

-జి. వేణు, హైదరాబాద్

### గురువులకు బోధనేతర పనులొద్దు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గురుకులాలలో ఆధునిక సంస్కరణలను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించడం చాలా సంతోషకరం. గురుకులాలలోని గురువులకు రాత్రి డ్యూటీలు, ఆదివారం డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలి. వీళ్లను కేవలం విద్యాబోధనకు మాత్రమే ఉపయోగించాలి. బోధనేతర పనులలోవార్డెన్, ఫిజికల్ డైరెక్టర్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఇతర పనులు చూసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. గురుకులాలలోపరిసరాలశుభ్రత,తాగునీరు,ఫ్యాన్లు,లైట్లు, తదితర వసతుల కల్పన గురించి పర్యవేక్షించాలి.

-రాపాక రవీందర్, జనగార్

### చర్యలు తీసుకోవాలి

వాయుకాలుష్యానికి, ఆత్మహత్యలకు మధ్య సంబంధం ఉన్నట్లు అమెరికా పరిశోధకులు చైనాలో చేపట్టిన అధ్యయనంసూచిస్తుంది.చైనాప్రభుత్వ వాయుకాలుష్య నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడటం వల్లే బలవన్మరణాలుతగ్గుముఖం పట్టాయని పరిశోధకులు విశ్లేషించారు.ఇకనైనా ప్రభుత్వాలు మేల్కోవాలి.

-ఎన్. నాగేంద్ర, నాగర్ కర్నూల్‌జిల్లా

### నిరాశపరిచిన అథ్లెట్లు

తాజాగా ముగిసిన ఒలింపిక్స్‌లో పతకాలపరంగా చూస్తే నిరాశ కలిగిస్తోంది. కానీ ప్రదర్శన మాత్రం ఏమంత తీసికట్టుగా లేదు. పతకాలు అనుకున్నన్ని సాధించలేకపోయినా ప్రదర్శన మాత్రం గతంకంటే మిన్నగా ఉందని చెప్పొచ్చు. ఏడు ఈవెంట్లలో భారత అథ్లెట్లు నాలుగో స్థానంలో నిలిచి తృటిలో పతకాలు సాధించే అవకాశాలను కోల్పోయారు. గత ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన వారుఈసారి పతక వేటలో వెనుకబడ్డారు. ఈసారి కచ్చితంగా పతకాలు సాధిస్తారని అనుకున్న వారు కూడా నిరాశపరిచారు. దేశంలో 150కోట్లమంది జనాభా ఉన్నప్పటికీ పతకాలు సాధించలేకపోతున్నారు. వాస్తవానికి 150 కోట్లమందిలో ప్రతిభ ఉన్నవ్యక్తులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించలేకపోతున్నాయన్నది పలువురి అభిప్రాయం. ఈ విషయంలో మాత్రం చైనా,అమెరికా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలు భారత్ కంటే చాలా మెరుగ్గా ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాన్, శ్రీకాకుళం

### ఆలోచించి మాట్లాడాలి

ఒక సీనియర్ నాయకుడు మాజీ మంత్రి కెటిఆర్ మహిళలను అవమానించడం దారుణం. ఆయన భారాసా ఓటమి నుండి చాలా ఫ్రస్టేషన్‌లో ఉన్నారు. అందుకే ఆయన ఆవేశంలో నోరు జారారు. బస్సులో బ్రేక్ డాన్సు రికార్డింగ్ డాన్సులు చేయండి అని మహిళలను ఉద్దేశించి నోరు జారారు. ఇది ఒక ఆవేశంలో వెలువడిన మాటనో లేదాఅహంకార ధోరణిలో అనడమో ఆయనకే తెలియాలి. దీనివల్ల మహిళల మనసులు గాయపడతాయి. పెద్ద పదవిలో ఉన్నవారు కూడా నోరు అదుపులో పెట్టుకోలేకపోవడం ఇటీవల కాలంలో పెరుగుతున్నాయి. ఈ విషయాన్ని మహిళ కమిషన్ సీరియస్‌గా తీసుకొని ఆయనపై సుమోటోగా ఆదేశించడం జరిగింది.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పర్యావరణానికి ప్లాస్టిక్ ముప్పు

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్‌ల వినియోగం అసలు తగ్గడం లేదు. ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణానికి చాలా ముప్పు ఉన్నప్పటికీ వాటినే యధేచ్ఛగా వాడుతున్నారు. ఈ ప్లాస్టిక్ కవర్లను తిన్న మూగజీవాలు మృత్యువాతపడుతున్నాయి. ప్లాస్టిక్ కవర్ల స్థానంలో బట్టసంచులు, జూట్ బ్యాగులు, పేపర్ కవర్లను వినియోగించే అలవాటు చేసుకోవాలి. ఈ తరహా బ్యాగుల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి.

-ఎం.రాజేష్‌కుమార్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆందోళనలతో బెంగాల్ ఉక్కిరి బిక్కిరి

## లేడీ డాక్టర్ హత్యాచారంపై రోడ్డెక్కిన అధికార, ప్రతిపక్షాలు






**కోల్‌కతా, ఆగస్టు 16:** కోల్‌కతాలోని ఆర్‌జికర్ ఆసుపత్రిలో జూనియర్ మహిళా డాక్టర్‌పై జరిగిన దారుణ ఘటన యావత్ దేశాన్ని కుదిపేసింది. దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి ఆ తర్వాత హత్య చేయడంపై బెంగాల్ నుంచి ఢిల్లీ వరకు నిరసనలు వ్యక్తమవుతున్నాయి. బాధితురాలికి న్యాయం చేయాలని ఎక్కడికక్కడ సమ్మెలు, భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని ఎక్కడికక్కడ సమ్మెలు, భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. బాధితురాలికి న్యాయం చేయాలనే డిమాండ్ ప్రతి ఒక్కరి నుంచి పెద్ద ఎత్తున వినిపిస్తోంది. మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారపక్షంతో పాటు ప్రతిపక్షాలు, వైద్యులు ఆందోళనబాట పట్టారు. కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో బాధితురాలికి న్యాయం జరగాలనేది మొదటి డిమాండ్‌గా వినిపిస్తోంది. అన్ని ఆసుపత్రుల్లో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు భద్రత కల్పించాలని వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. చనిపోయిన వైద్యురాలి కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించి ఈ విషయంలో సత్వరమే న్యాయం చేయాలనే డిమాండ్ ప్రధానంగా వినిపిస్తోంది. మరోవైపు సెంట్రల్ హెల్త్‌కేర్ ప్రొటెక్షన్ యాక్ట్‌ని తీసుకురావాలని వైద్యులు కోరుతున్నారు. కోల్‌కతా ఆసుపత్రిలో జరిగిన దారుణ ఘటనపై ప్రతిపక్షాలు మమత ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నాయి. మమత ప్రభుత్వంపై బిజెపి నిరంతరం నిరసనలు తెలుపుతోంది. మరోవైపు నిందితులను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పేర్కొంది. సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకే ఆసుపత్రిని ధ్వంసం చేశారని బెంగాల్ బిజెపి అంటోంది. ఇక్కడ అక్కాచెల్లెళ్లు, కూతుళ్లకు భద్రత లేదని, సాక్ష్యాలను తారుమారు చేయకుండా ఆర్‌జికర్ ఆసుపత్రిలో కేంద్ర బలగాలను మోహరించాలని బిజెపి నాయకుడు సువేందు అధికారి కేంద్ర హోంకార్యదర్శి అజయ్ భల్లాకు లేఖ రాశారు. ఈ ఘటనపై పశ్చిమబెంగాల్ సిఎం మమత మాట్లాడుతూ తాను సిఎంగా విద్యార్థులను నిందించడంలేదన్నారు. సిపిఎం, బిజెపి కలిసి బెంగాల్‌లో విధ్వంసం సృష్టిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన చాలా దురదృష్టకమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. పశ్చిమబెంగాల్ గవర్నర్ సివి ఆనంద్ బోస్ బెంగాల్‌లో జరిగిన ఘటన మానవత్వానికి సిగ్గుచేటని అభివర్ణించారు. ఆయన ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తాను విన్నది చూశానని చెప్పాడు. చట్టాన్ని కాపాడే వారే ఈ కుట్రలో భాగస్వాములయ్యారన్నారు.

బెంగాల్‌లో తల్లులకు, కూతుళ్లకు రక్షణలేదని, దీనిని మొదటి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ విచారణ జరుపుతోంది. గతంలో ఈ కేసును కోల్‌కతా పోలీసులు విచారించారు. కోల్‌కతా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ మొత్తం కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించారు. కోల్‌కతా పోలీసుల నుంచి అన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్న తర్వాత, సిబిఐ తన దర్యాప్తును ప్రారంభించింది. బాధితురాలికి న్యాయం చేసేందుకు సిబిఐ మూడు వేర్వేరు బృందాలను ఏర్పాటు చేసి, వివిధ కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తోంది.



### హిందూ మైనార్టీల రక్షణ, భద్రతకు

# కట్టుబడి ఉన్నాం

### ప్రధాని మోడీకి హామీ ఇచ్చిన బంగ్లా సారథి యూనస్

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** తమ దేశంలో నివసిస్తున్న హిందువులు ఇతర అన్ని మైనార్టీ వర్గాలప్రజల రక్షణ,భద్రతకు ఆదేశ చీఫ్ అడ్వయిజర్ తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్ హామీ ఇచ్చారు. శుక్రవారం ప్రధానిమోడీతోజరిగిన టెలిఫోన్ సంభాషణలో ఆయన మాట్లాడుతూ తమ దేశంలో నివసిస్తున్న అందరూ సమానమేనని, వారుకూడా తమ ప్రజలేనని, వారి భద్రత, రక్షణకు పూర్తి హామీ ఇస్తున్నట్లు ప్రకటించారు. ముందురోజు జరిగిన పంద్రాగస్టు సందేశంలో ప్రధానిమోడీ బంగ్లాదేశ్‌లో హిందువులు, మైనార్టీలపట్ల జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తంచేసారు. 140కోట్ల భారతీయులు బంగ్లాదేశ్‌లోని మైనార్టీ వర్గాల భద్రతపై ఆందోళన చెందుతున్నారని ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై పీఎంఒ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రొఫెసర్ మహ్మద్‌యూనస్ నుంచి టెలిఫోన్ కాల్ అందుకున్నాం. ఇరువురు ప్రస్తుత పరిస్థితిపై చర్చలు జరిపాం. ప్రజా స్వామ్యయుతమైన, సుస్థిర, శాంతియుత, ప్రగతిశీల బంగ్లాదేశ్‌కు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని కూడా మోడీ హామీ ఇచ్చారని పిఎంఒ కార్యాలయం ప్రకటన జారీచేసింది. అంతేకా కుండా మహ్మద్‌యూనస్ కూడా బంగ్లాదేశ్‌లోని మైనార్టీల రక్షణకు కట్టుబడి ఉన్నట్లు హామీ ఇచ్చారని ప్రధానిమోడీ తన ఎక్స్‌పోస్ట్‌లో వివరించారు. ఇటీవలి జరిగిన హింసాకాండలో మైనార్టీల ఆస్తులు ధ్వంసం, వారిపై దాడులు చేసిన వారిని ఉపేక్షించబోమని కఠినంగా శిక్షిస్తామని యూనస్ కూడా అన్నారు. హిందూస్ ఉంటున్న ప్రాంతాలను పర్యటించి ఢాకేశ్వరి దేవాలయానికి వెళ్లినయూనస్ హిందువులతో చర్చలు జరిపారు. హిందువులు, ఇతర మైనార్టీలపై ఇప్పటికీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయని ఈసందర్భంగా వారు యూనస్‌కు వివరించారు. భారతీయ సాంస్కృతిక కేంద్రాన్ని ధ్వంసం చేసారని, అనేక హిందూ సంస్థలను విధ్వంసానికి గురిచేసారని ఇస్కాన్ మందిరం కూడా ధ్వంసం అయిందన్నారు.

రెండు రోజులక్రితమే బంగ్లాదేశ్ ఆర్మీ సిబ్బంది, మైనార్టీ హిందూ వర్గాలమధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఒక హిందూ కుటుంబం తమ కుటుంబసభ్యులు అదృశ్యం అయ్యారని పోస్టర్లతో నిరసన ప్రదర్శన చేసింది. జమునా ప్రభుత్వ అతిథిగృహం బయట ఈ ధర్నాలు నిర్వహించింది. 15 ఏళ్లపాటు బంగ్లాదేశ్‌ను యధేచ్ఛగా పాలించిన హసీనా ఉవ్వెత్తున ఎగిసిన కోటా మంటలతో రాజీనామా చేసి వైదొలిగారు. రిజర్వేషన్ల ఆందోళన ముసుగులో ఉగ్రవాదులు చొర బడ్డారని ఇప్పటికీ ఆమె ఆరోపిస్తూనే ఉన్నారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో పాల్గొన్న అమరులు, సైనికుల కుటుంబాలకు 30శాతం రిజర్వేషన్ల ప్రకటించడంపైనే విద్యార్థులు ఆందోళన లేవనెత్తారు. సుప్రీంకోర్టు రిజర్వేషన్లు కుదించినా కూడా ఆందోళన ఎక్కడా సద్దుమణగలేదు.



# మూడు విడతల ఎన్నికల నిర్వహణ విడ్డూరం

## ఎన్నికల సంఘం నిర్ణయంపై మాజీ సిఎం ఓమర్ అబ్దుల్లా

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించడంపై మాజీ సీఎం ఓమర్ అబ్దుల్లా తీవ్ర ఆక్షేపణ వ్యక్తంచేసారు. 1987-88 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తోందని, అయినా కూడా మేం ఎన్నికలకు సిద్ధమేనని పార్టీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీచేసేందుకు సమాయత్తం అయిందని ఆయన అన్నారు. దశాబ్దకాలం తర్వాత అయినా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహిస్తున్నారని, ఈనిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. 2018 నుంచి రాష్ట్రపతి పాలనలో ఉన్నదని కనీసం ఇప్పటికయినా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. అయితే ఎన్నికల నోటిఫికేషన్‌కు రెండురోజుల ముందు ఇంటెలిజెన్స్ చీఫ్ దగ్గర్నుంచి సీనియర్ పోలీస్ అధికారులు అందరినీ బదిలీలు చేయడంతో ఎన్నికల నిర్వహణపై ఓమర్ అబ్దుల్లా సందేహాలు వ్యక్తం చేసారు. ఈ బదిలీలు కేవలం బిజెపి ప్రయోజనాల కోసమేనని అన్నారు. జమ్ముకాశ్మీర్ పాలనాయంత్రాంగం స్వాతంత్ర్య దినోత్సవం రోజున విధులకు రావాలని ఉత్తర్వులు జారీ చేసినపుడే తనకు అనుమానం వచ్చిందని, సామూహిక బదిలీలపై ఎంతమాత్రం బయటకు పొక్కకుండా లీక్ అవకుండా అంతా గోప్యంగా చేసారని అన్నారు. బిజెపి నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్ తన పార్టీ,ఎన్డీయే మిత్ర పక్షాల మేలు కోరి ఇదంతా చేసారని ఆయన ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా బదలీలు జరిగాయని, వాటిని వెంటనే నిలిపివేయాలని కోరారు. ప్రధాన పార్టీలకు సెక్యూరిటీ కల్పించడంపైనా ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. కొన్నింటికి తొలగించారని, మరికొన్ని పార్టీలకు తగ్గించారని వెంటనే యధావిధిగా పునరుద్ధరించాలనికోరారు. గడచిన నాలుగునెలల్లో ఉగ్రవాదం మరింతగా పెరిగిందని, ఇపుడు ఎన్నికల తరుణంలో కేంద్రం మరింతగా భద్రతను పెంచాల్సినఅవసరం ఉందని అన్నారు.

**ఎన్నికలు స్వాగతించిన జమ్ముకాశ్మీర్ బిజెపి**

జమ్ముకాశ్మీర్ బిజెపి ఇన్‌ఛార్జి తరుణ్‌చుగ్ మాట్లాడుతూ ఎన్నికల తేదీలు స్వాగతిస్తున్నామని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో హోంమంత్రి అమిత్‌షాల ఆధ్వర్యంలో జమ్ముకాశ్మీర్ ఎన్నికలు జరుగుతున్నాయని, ప్రజలకు ప్రధాని మోడీపై ఎంతో నమ్మకం ఉందన్నారు. బిజెపి ఈ ఎన్నికల్లో పోటీచేసి గెలుస్తుందన్న ధీమాను వ్యక్తం చేసారు. కాగా గత ఏడాది డిసెంబరులోనే సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి డెడ్‌లైన్ విధించింది. సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. 370వ అధికరణం రద్దును సవాల్‌చేస్తూ ఒకటి, జమ్ముకాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం మరో పిటిషన్ దాఖలయిన సంగతి తెలిసిందే. ఎక్కువ సంఖ్యలో దాఖలయిన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.అలాగే కొన్ని వారాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన తరుణంలో లడక్‌కు కేంద్ర పాలితప్రాంతం చేసే నిర్ణయాన్ని కూడా సుప్రీంకోర్టు సమర్థించింది.



## మహావికాస్ అఘాడి సిఎం అభ్యర్థిని ప్రకటించాలి

### శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే




**ముంబయి, ఆగస్టు 16:** ఈ యేడాది చివరిలో జ రిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు విపక్ష మహా వికాస్ అఘాది (ఎంవిఎ) సన్నద్ధమవుతున్నది. ఏక్‌నాథ్ షిండే సర్కారుపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను సొమ్ముచేసుకొని అధికారంలోకి రావాలని పావులు కదుపుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు సిఎం అభ్యర్థిని ప్రకటించి ఆపై ప్రచా రానికి శ్రీకారం చుట్టాలని శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే విపక్ష కూటమికి పిలుపు ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్, శరద్ పవార్ ఎన్సీపి ప్రకటించే సిఎం అభ్యర్థికి తమ పార్టీ బేషరతుగా మద్దతు ఇస్తుందని ఠాక్రే స్పష్టం చేశారు. ఎంపిఎ సమావేశంలో ఠాక్రే ఈ విషయాన్ని నొక్కి చెప్పారు. రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ఈ ఎన్నికల్లో ఎంవిఎ పోరాడుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఎంవిఎ సిఎం అభ్యర్థిని ప్రకటించాలని, పృథ్వీ రాజ్ చవాన్ లేదా శరద్‌పవార్ సిఎం పదవికి వారి ప్రతిపాదనలు ప్రకటిస్తే వారికి తాము బేషరతుగా మద్దతిస్తామని ఠాక్రే స్పష్టం చేశారు. అత్యధిక సీట్లు గెలిచిన పార్టీ నుంచి సిఎం అభ్యర్థిని ప్రకటించాలనే పద్ధతిని గతం నుంచి అనుసరించడం జరుగుతున్నదని చెప్పారు. గత కూటముల్లోనూ తాము ఇదే ఫార్ములా అనుసరించామని గుర్తు చేశారు. పార్టీ గుర్తును ఏక్‌నాథ్ షిండే శివసేన దక్కించుకోవడంపై ఠాక్రే స్పందిస్తూ వారు నా 'విల్లుబాణం' చిహ్నాన్ని దొంగిలించినా, నేను వారి వెన్నులో మంట పెట్టడానికి 'లైటింగ్ టార్చ్'ను గుర్తుగా తీసుకున్నానని చెప్పారు.


## ఇక ప్రతి నెలా 'కిసాన్ కీ బాత్' శివరాజ్‌సింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** రైతులకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించేందుకు ఇకపై ప్రతి నెలా రేడియోలో కిసాన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహిస్తామని కేంద్రవ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. జాతీయ తెగుళ్ల నిఘా వ్యవస్థను ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. కిసాన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా వ్యవసాయ మంత్రి, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరిస్తారని తెలిపారు. తగు అవగాహన లేకపోవడంతో రైతులు ఇష్టం వచ్చినట్లు క్రిమిసంహారక మందులు వాడుతున్నారని, దీనిపై చైతన్యం కలిగించాల్సి ఉందని చెప్పారు. కృషి విజ్ఞాన కేంద్రాల నిర్వహణను మరింత మెరుగుపరిచి రైతులకు అందుబాటులోకి తేవాల్సి ఉందన్నారు.

# మహారాష్ట్రలో మహిళల ఖాతాల్లోకి రూ.1500

## 'లడ్కీ, బహెనా యోజన' కొత్త పథకం ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

**ముంబయి, ఆగస్టు16:** మహారాష్ట్రలో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారంలో ఉన్న బిజెపి శివసేన ఎన్సీపి కూటమి ప్రభుత్వం మహిళలకు శుభవార్తను చెప్పింది. ముఖ్యమంత్రి లడ్కీ బహెన యోజన కింద నెలకు రూ.1500 అకౌంట్లలో వేసే కొత్త పథకాన్ని శనివారం నుంచే అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తాజాగా ప్రకటించారు. అయితే అర్హులైన మహిళలు ఇప్పటికే బ్యాంక్ అకౌంట్ వెరిఫై చేయించుకున్నవారికి రెండు నెలలకు కలిపి ఒకేసారి ఖాతాల్లో రూ.3 వేలు వేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కోటిమందికిపైగా మహిళలకు ఆర్థిక సహకారం అందించేందుకు షిండే సర్కార్ ఈ ముఖ్యమంత్రి లడ్కీ బహీన్ యోజనను తీసుకువచ్చింది. మహారాష్ట్రలో నివసించే మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే మహిళల శాశ్వత నివాసం మహారాష్ట్ర అయిఉండాలి. ఈ పథకం కింద 21 ఏళ్ల నుంచి 65ఏళ్ల వయసు మధ్య ఉన్న మహిళలు అర్హులు. పెళ్లి అయిన మహిళలు, పెళ్లికాని వారు, భర్త విడిచిపెట్టిన వారు, విడాకులు తీసుకున్న వారు, నిరుపేద మహిళలు అర్హులు. దరఖాసుదారుల పేరు మీద ఏ బ్యాంకులోనైనా అకౌంట్ కలిగి ఉండాలి. దరఖాస్తుదారుల కుటుంబ ఆదాయం ఏడాదికి రూ.2.5 లక్షల కంటే ఎక్కువ ఉండకూడదు. పథకం దరఖాసునతకు ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు, బ్యాంక్ అకౌంట్, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, వయసు ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆదాయ ధృవీకరణ పత్రం, జనన ధృవీకరణ పత్రం, ఓటర్ ఐడి కార్డు ఉండాలి. కుటుంబ ఆదాయం రూ.2.5 లక్షలకు మించి ఉండకూడదు. మహిళ కుటుంబసభ్యుల్లో ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లిస్తుంటే అర్హతకు అనర్హులు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వం నుంచి రిటైర్మెంట్ పెన్షన్లు పొందేవారు ఇందుకు అర్హులు కారు. ప్రస్తుత, మాజీ ఎంపి, ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులు కూడా ఈ పథకం కిందకు రారు. రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన చైర్మన్, వైస్‌చైర్మన్, డైరెక్టర్, బోర్డు మెంబర్ కుటుంబసభ్యులు, ట్రాక్టర్ మినహా ఇతర 4 చక్రాల వాహనాలు కలిగి ఉన్నవారు, వారి కుటుంబ సభ్యులు ఈ పథకం కిందకు రారు. ముఖ్యమంత్రి లడ్కీ బహీన్ యోజన కింద అప్లై చేసుకునేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒక యాప్‌ను తీసుకు వచ్చింది. నారీ శక్తి దూత్ యాప్‌లో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించింది. ఆండ్రాయిడ్, ఐఒఎస్ డివైజ్‌లలో డౌన్‌లోడ్ చేసుకునేందుకు ప్లే స్టోర్, యాప్ స్టోర్‌లలో ఈ నారీ శక్తి దూత్ యాప్ అందుబాటులోకి తీసుకు వచ్చారు.




## పాలస్తీనియన్ల వీసాలు తిరస్కరించిన ఆస్ట్రేలియా..

**సిడ్నీ, ఆగస్టు 16:** పది వేలమంది పాలస్తీనియన్లు గత 10నెలలుగా వీసాకు దరఖాస్తు చేసుకున్నారని ఆ దేశ హోంమంత్రి టోని బుర్కో పేర్కొన్నారు.ఇజ్రాయెల్-గాజా మధ్య జరుగుతున్న యుద్ధంలో వేలాదిమంది పాలస్తీనీయులు మరణించారు.కొంతమంది శరణార్థులుగా పునరావాసం కోరుతూ పలు దేశాలకు వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాకు చేరుకున్న వీసా దరఖాస్తులు ఎక్కువ తిరస్కరణకు గురవుతున్నాయని తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్ పౌరులు వీసాలు ఆమోదం పొందటం గమనార్హం. ఇప్పటివరకు 10 వేల మంది పాలస్తీనియన్లు ఆస్ట్రేలియా వీసాకు దరఖాస్తు చేసుకున్నారని ఆ దేశ హోం శాఖ మంత్రి టోనీ బుర్కో పేర్కొన్నారు. మీడియా సంస్థ కథనం ప్రకారం 10,033 మంది పాలస్తీనియన్లు ఆస్ట్రేలియా వీసాకు దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 2,922 వీసాలు ఆమోదంపొందగా 7,111తిరస్కరణకుగురయ్యాయి. ఇక ఇజ్రాయెల్ పౌరుల వీసాల్లో 235 తిరస్కరించగా, 8,646 ఆమోదం పొందాయి. ఇటీవల ఆస్ట్రేలియా సంకీర్ణ పార్లమెంటు సభ్యులు నిర్వహించిన సమావేశంలో హమాస్‌కు మద్దతు ఇవ్వటంలేదని నిర్ధారించాలనుకున్నారు. గాజా నుంచి వచ్చే వీసా దరఖాస్తుల మూల్యాంకనాన్ని కఠినతరం చేయాలని నిర్ణయించారు. పాలస్తీనియన్ల ప్రవేశం జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని ఆ దేశ ప్రతిపక్షనాయకుడు పీటర్‌డటన్ ఆ సమాశంలో పేర్కొన్నారు.

## కెబిసిలో 'సంజూ శాంసన్‌పై ప్రశ్న.. రెండు లైఫ్‌లైన్‌లు వాడినా నిష్ప్రయోజనం



**ముంబయి, ఆగస్టు 16:** 'కౌన్ బనేగా కరోడ్‌పతి' కార్యక్రమం ఎన్నో సీజన్లుగా ప్రేక్షకుల ఆదరాభిమానాలను చూరగొంటుంది. వ్యాఖ్యాతగా అమితాబ్ బచ్చన్ తనకంటూ ప్రత్యేకముద్ర వేసుకున్నారు. కాగా 'కౌన్ బనేగా కరోడ్‌పడి 16' తాజా ఎపిసోడ్‌లో పోటీదారు రామ్‌కిషోర్ పండిట్‌ను అమితాబ్ రూ. 80,000 విలువైన క్రికెట్ సంబంధిత ప్రశ్న అడిగారు. దీనికి ఆయన రెండు లైఫ్‌లైన్లు వినియోగించుకున్నప్పటికీ సమాధానం చెప్ప లేకపోవడంతో పోటీనుంచి తప్పుకోవాల్సి వచ్చింది. '2024లో ఐపిఎల్ కెప్టెన్‌లుగా ఉన్న ఈ ఆటగాళ్లలో భారత్ కోసం ఎన్నడూ టెస్ట్ మ్యాచ్ ఆడనివారుఎవరు? అని అడిగారు. ఆప్షన్ గా ఎ-శ్రేయస్ అయ్యర్, బి-హార్దిక్ పాండ్య, సి-సంజు శాంసన్, డి-రిషబ్ పంత్ ఇచ్చారు. దీనికి రామ్ కిషోర్ ఆడియన్స్ పోల్ ఉపయో గించుకున్నా సమాధానం చెప్పకపోవడంతో అమితాబ్ మరో లైఫ్‌లైన్ ఫోన్ ఎ ఫ్రెండ్, డబుల్ డిప్ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పోటీదారు ఇందులో స్నేహితుడికి కాల్ చేసే ఆప్షన్‌ను ఎంచుకున్నారు. అయినా సమాధానం తెలియకపోవడంతో డబుల్ డిప్ లైఫ్‌లైన్‌ను ఎం చుకొని ఎ-శ్రేయస్ అయ్యర్ పేరును స మాధానంగా ఎంచుకున్నారు. కానీ కంప్యూటర్ స్క్రీన్ అది తప్పుడు సమాధానం అని చెప్ప డంతో అతడు రూ.80వేలను కోల్పోవాల్సి వచ్చింది. రెండు లైఫ్‌లైన్లు ఉపయోగించుకున్నా ఫలితం లేకుండాపోయింది. సరైన సమాధానం సి-సంజు శాంసన్ అని బిగ్ బీ తెలిపారు. ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఉన్న సంజు టీమ్ ఇండియా తరఫున ఇంకా టెస్టుల్లోకి అరంగేట్రం చేయలేదని వివరించారు.



## మంత్రి జెపి నడ్డా ఎదుట వైద్యుల 'ఆరు డిమాండ్లు'

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జి కార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో దేశవ్యాప్తంగా వైద్యులు ఆందోళన బాట పట్టారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డాతో ఆందోళనకు దిగిన వైద్యులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా ఎదుట వైద్యులు తమ ఆరు డిమాండ్లను ఉంచారు. ఈ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు ఈ సందర్భంగా మంత్రి జెపి నడ్డాను డిమాండ్ చేశారు. ఆగస్టు 9వ తేదీ కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచార కేసుపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలన్నారు. అలాగే ఆరోగ్య రంగంలో విధులు నిర్వహిస్తున్న వారి సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందుకు సంబంధించిన ఆర్డినెన్స్ 48 గంటల్లో తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్డినెన్స్ బిల్లును వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి జెపి నడ్డాకు సూచించారు. ఇక ట్రైయినీ వైద్యురాలు హత్యాచారానికి గురైన ఆర్‌జి మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో సిఐఎస్ఎఫ్ బలగాలను మోహరించాలని విజప్తి చేశారు. అలాగే బాధితురాలి కుటుంబానికి నష్టపరిహారాన్ని సైతం చెల్లించాలని ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డాను డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో తమ ఆందోళనలు, నిరసనలు తీవ్రతరం చేయడం తప్ప, తమకు మరో మార్గం లేదని ఆ డిమాండ్ పత్రంలో వైద్యులు స్పష్టం చేశారు.

# ట్రంప్ ప్రచారానికి సీక్రెట్ సర్వీసెస్ ప్రత్యేక భద్రత



**వాషింగ్టన్, ఆగస్టు 16 :** అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై ఇటీవల జరిగిన దాడి నేపథ్యంలో సీక్రెట్ సర్వీసెస్ ఆయనకు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు భద్రత పెంచినట్లుగా అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఆయన బహిరంగ సభలపై సీక్రెట్ సర్వీసెస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఫ్లోరిడా, వాషింగ్టన్‌లో ఉన్న ట్రంప్ కార్యాలయాల వద్ద కూడా సాయుధ భద్రతను పెంచినట్లుగా అధికారులు పేర్కొన్నారు. భద్రతా ప్రమాణాల దృష్ట్యా అధ్యక్షుడు బైడెన్‌తో సహా ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేస్తున్నవారి భద్రతను సైతం పెంచినట్లు ఇతర అధికారులు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఓ సమావేశానికి ఆయన భారీ భద్రతో వచ్చారు. ట్రంప్‌నకు అభిమానులు కరచాలనం ఇవ్వడానికి, సెల్ఫీలు దిగడానికి అధికారులు అనుమతించలేదు. చుట్టూ బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్ వలయం ఏర్పాటు చేశారు. సెక్యూరిటీని బలోపేతం చేశారు. దీనిపై ప్రచార ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ మీడియా ప్రశ్నించగా ఆయన మాట్లాడుతూ భద్రతా వ్యవహారాల వివరాలను వెల్లడించడం కుదరదన్నారు. కాగా అమెరికాలో ఈ ఏడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష రేసులో దిగిన ట్రంప్ విజయం కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడు తుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో మాజీ అధ్యక్షుడి కుడి చెవికి గాయమైంది. భద్రతా వైఫల్యం వల్లే ఇలా జరిగిందని పలువురు విమర్శలు వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు వారి కుటుంబ సభ్యులతో పాటు, అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు రక్షణ కల్పించే బాధ్యత యునైటెడ్ స్టేట్స్ సీక్రెట్ సర్వీస్‌దే అని పేర్కొన్నారు.

## థాయ్‌లాండ్ నూతన ప్రధానిగా పేటోంగ్టార్న్ ఎన్నిక

**రెండో మహిళా ప్రధానిగా రికార్డు!**



**బ్యాంకాంక్,ఆగస్టు 16 :** మాజీ ప్రధానమంత్రి తక్సిన్ షినవత్ర కుమార్తె పేటోంగ్టార్న్ థాయ్‌లాండ్ నూతన ప్రధానిగా ఎన్నికయ్యారు. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోవడంతో 37 ఏళ్ల పెటోంగ్టార్న్ అభ్యర్థిత్వానికి పాలక ఫ్యూ థాయిపార్టీ నేతలు, సంకీర్ణ భాగస్వాములు మద్దతు ప్రకటించాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం పార్లమెంట్ ఓటింగ్ ద్వారా ఆమె అభ్యర్థిత్వం ఖరారైంది. దీంతో థాయ్‌కి రెండో మహిళా ప్రధానిగా ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. అదే విధంగా షినవత్ర కుటుంబం నుంచి మూడో ప్రధానిగా, దేశంలో అతిపిన్న ప్రధానిగా కూడా పెటోంగార్న్ రికార్డు యుంగ్లక్ షినవత్ర ప్రధాని బాధ్యతలు నిర్వర్తించారు. వారి తర్వాత ఆ కుటుంబం నుంచి తక్సిన్ కుమార్తె థాయ్‌లాండ్ ప్రధానిగా ఎన్నికయ్యారు. కాగా, థాయ్‌లాండ్ రాజ్యాంగ న్యాయస్థానం తీర్పు ఈ దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్‌ను తక్షణం పదవి నుంచి తొల గిస్తూ న్యాయస్థానం ఇప్పుడు మరో సంచలన తీర్పును ప్రకటించింది. ఒక కేసు శిక్షపడిన పిచిట్ అనే వ్యక్తిని స్రెట్టా థావిసిన్ తన క్యాబి నెట్ సభ్యుడిగా నియ మంచడంపై విచారించిన రాజ్యాంగ న్యాయస్థానం ఆయనకు వ్యతిరేకంగా తీర్పును ఇచ్చింది. ఆయన తక్షణం తన కార్యాలయాన్ని వదిలివెళ్లాలని ఆదేశించింది. కోర్టు తీర్పుతో ఆయన పదవీ చ్యుతడయ్యారు.

# కోల్‌కతా తరహా ఘటనలు జరుగకుంగా చర్యలు చేపట్టాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారం తరహా సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ ఆ శాఖ ఉన్నతా ధికారులను ఆదేశించారు. హత్యాచార ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యులు, నర్సులు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం తెలిపారు. శుక్రవారం రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలను అందిస్తున్న వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది భద్రతపై శాఖ ఉన్నతాధికా రులతో మంత్రి చర్చించారు. డాక్టర్లు, నర్సులపై దాడులు చేసే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోల్‌కతా వైద్య విద్యార్థినిపై దారుణానికి పాల్పడిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, సిఇఐ కేసును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితుడిని వెంటనే శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల ప్రిన్సిపల్స్, ఆసు పత్రుల సూపరిం టెండెంట్‌కు డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, వైద్యసిబ్బందికి భద్రత కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలను అందిస్తున్న వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, వైద్య సిబ్బందికి భద్రత కల్పించాలని ఆదేశించారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది భద్రత, సం రక్షణకు సంబంధించిన అంశాలను పొందుపరిచామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళల రక్షణ, భద్రతపై ఇప్పటికే షీ టీమ్స్ కట్టుదిట్టంగా పని చేస్తున్నాయన్నారు. టి జూడా అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిలో భాగంగా వర్క్ స్టేషన్లలో మహిళా డాక్టర్ల భద్రతకు తీసుకోవాల్సిన అంశాలపై కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. కోల్‌కతాలో జరిగిన వైద్య విద్యార్థిని హత్యాచార ఘటన అనంతరం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వం ఆసుపత్రుల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని ఈ సందర్భంగా మంత్రి దామోదర స్పష్టం చేశారు.

**కొనసాగుతున్న జూనియర్ వైద్యుల నిరసన**

**ప్రైవేట్‌ఆస్పత్రుల్లో 24గంటలు ఒపి సేవలు బంద్**

కోల్‌కతాలో పీజీ వైద్య విద్యార్థిని హత్య ఘటనకు నిరసనగా తెలంగాణలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనను నిరసిస్తూ రాష్ట్రంలోని ప్రధాన ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో జూనియర్ వైద్యులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) పిలుపు మేరకు ఇప్పటికే సమ్మె కొనసాగిస్తున్న వైద్యులకు ఎస్ఆర్ డిఏ, జూడా సంఘాలు పూర్తి మద్దతు ప్రకటించాయి. అలాగే, శనివారం తెలంగాణ ప్రభుత్వం వైద్యులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేద రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా 9 గంటల నుంచి 10 గంటల వరకు ఒక గంట పాటు మాత్రమే నిరసన ప్రదర్శనలు చేయాలని విజ్ఞప్తి చేసింది. జూనియర్ వైద్యులు ఇప్పటికే సమ్మెలో ఉన్నందున అవసరమైతే ఒక గంట ఎక్కువగా పనిచేసి ఒపిని క్లియర్ చేయాలని తెలం గాణ ప్రభుత్వ వైద్యుల సంఘం విజ్ఞప్తి చేసింది.



పరీక్ష రాసేందుకు హాల్లోకి వెళుతున్న మంత్రి సీతక్క

## ఎల్ఎల్ఎం పరీక్షకు హాజరయ్యేందుకు ఒయుకు వచ్చిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 16, ప్రభాతవార్త:** నిత్యం వివిధ పనుల్లో బిజీగా ఉండే మంత్రి సీతక్క శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీకి ఎల్ఎల్ఎం రెండో సంత్సరం సెమిస్టర్ పరీక్షలు రాసేందుకు వచ్చారు. శాఖ సమీక్షలు, జిల్లా పర్యటనలు, అధికారిక కార్యక్రమాలు, సమావేశాలు, సభలు, అభివృద్ధి పనుల పరిశీలన,సందర్శకుల సమస్యల పరిష్కారం వంటి కార్యక్రమాలతో అనునిత్యం బిజీగా ఉండే మంత్రి సీతక్క నిత్య విధ్యార్థిగా నిలుస్తున్నారు. సారంలేని భూమి చదువులేని జీవితం ఒక్కటే అని బలంగా నమ్మే సీతక్క... అధ్యయనం పోరాటం అనే సూత్రాన్ని అనుసరిస్తున్నారు. అధికారిక భాధ్య తలు నిర్వర్తిస్తూనే చదువుకు ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రజా సేవలోనే ఉంటూ ఎల్ఎల్‌బీ చేస్తున్నారు. రాజనీతి శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసిన సీతక్క తాగాగా నేటి నుంచి ప్రారంభమవుతున్న ఎల్ఎల్ఎమ్ రెండో సంవత్సరం సెమిస్టర్ పరీక్షలకు హాజరవుతున్నారు. తన అధికారిక నివాసమైన ప్రజాభవన్‌లో ఎల్ఎల్ఎం పుస్తకాలను చదువుతున్నారు.

## సింగరేణిలో 56 మంది అధికార్ల బదలీ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌లో 56 మంది అధికార్లను బదిలీ చేస్తూ ఆ సంస్థ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. సింగేణి తవ్యాప్తంగా బొగ్గు గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో వీరంతా వివిధ విభాగాల్లో అధికారులుగా పనిచేస్తున్నారు. ఇల్లెందు ఎస్ఓ టు జీఎంగా పని చేస్తున్న ఎం మల్లయ్యను మందమర్రి కెకె ఓపెన్ కాస్ట్‌కు, అక్కడ డీజీఎంగా పనిచేస్తున్న ఎల్ రమేశ్ ఆర్జీ 1 ఏరియా జీడీకే 1కి, కొత్తగూడెం సేఫ్టీ డీజీఎంగా పని చేస్తున్న ఎం వెంకటేశ్వరావును మందమర్రి సేఫ్టీ వింగ్‌కు, అక్కడ పనిచేస్తున్న ఎం రవీందర్‌ను కొత్తగూడెం సేఫీన వింగ్‌కు బదిలీ అయ్యారు. అలాగే బెల్లంపల్లి కార్పొరేట్ కార్యాలయం ఎస్ఎంటీసీ డీజీఎంగా ఉన్న జీవీఎన్ విజయకుమార్‌ను ఆర్జీ 2 ఏరియా కార్పొరేష్ ఎంఎస్‌టీసీకి, జీడీక 1 ఇంక్లైన్ మేనేజర్ డి రమేశ్‌బాబును జీడీకే 2వ గనికి, మణుగూరు ఎస్ అండ్ పీసీ అడిషనల్ మేనేజర్ అబ్దుల్ షాబీరుద్దీన్ ఆర్జీ 3 ఏరియా ఎస్ అండ్ పీసీకి, జీడీకే ఓసీపీ 5లో మేనేజర్‌గా పనిచేస్తున్న జె తిరుపతిని శ్రీరాంపూర్ ఆర్‌కే 7 మైన్‌కు బదిలీ చేస్తూ సింగరేణి కాలరీస్ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. వీరితో పాటు, బదిలీ అయిన వారిలో ఇంకా అడిషనల్ మేనేజర్లు, డిప్యూటీ మేనేజర్లు, ఎస్ఈలు, డిప్యూటీ ఎస్ఈలు, సీనియర్ అండర్ మేనేజర్లు, అండర్ మేనేజర్లు ఉన్నారు.

# కెటిఆర్ ట్విట్టర్‌లో క్షమాపణ చెపితే సరిపోదు

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** తెలంగాణ మహిళలను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్, ప్రెస్ మీట్‌లో క్షమాపణ చెప్పినంత మాత్రాన సరిపోదని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కేటీఆర్ తెలంగాణ మహిళా సమాజం ముందకు వచ్చి బహిరంతంగా క్షమాపణలు చెప్పి తీరాల్సిందేనని స్పష్టం చేశారు. ఈమేరకు శుక్రవారం ఆమె మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో బ్రేక్ డ్యాన్సులకు అలవాటుపడిన వారే ఈ రకమైన వ్యాఖ్యలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగంపై బీఆర్ఎస్ నేతలు కపట ప్రేమను కనబరుస్తున్నారనీ, కార్యకర్త నుంచి ముఖ్యమంత్రిగా స్వయం కృషితో ఎదిగిన గొప్ప నేత రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. తెలంగాణ మహిళలను నోటికొచ్చినట్లు దుర్భాషలాడి యథాలాపంగా చేసిన వ్యాఖ్యలంటూ విచారం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేసి ప్రెస్ మీట్‌లో విచారం వ్యక్తం చేసినంత మాత్రాన తెలంగాణ మహిళా సమాజం ఆ వ్యాఖ్యలను మరచిపోదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మహిళలను అవమానించారని బీఆర్ఎస్ చేసిన కుట్ర వికటించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అహరహం శ్రమించి బీఆర్ఎస్ కుట్రలను ఛేదించి కార్యకర్త నుంచి ముఖ్యమంత్రి దాకా ఎదిగారనీ, అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలేదని ఈ సందర్భంగా కొండా సురేఖ వ్యాఖ్యానించారు.



ప్రజావాణిలో దరఖాస్తుదారుల సమస్యలు వింటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి. ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య

## ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులు 319

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 16, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 319 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూపరమైన సమస్యలకు సంబంధించిన 50దరఖాస్తులు,మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 61 దరఖాస్తులు,పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 27 దరఖాస్తులు,విద్యుత్ శాఖకు సంబంధించి 81 దరఖాస్తులు,ఆరోగ్యశ్రీకి సంబంధించి 21 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 79 దరఖా స్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్య క్షుడు డా.జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్య క్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ఇంటర్మీడియట్ బోర్డు ఎదుట గెస్ట్ లెక్చరర్ల ఆందోళన

**హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త:** రాష్ట్రంలో గెస్ట్ లెక్చరర్స్ ఆందోళన బాటపట్టారు. గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవరం నాంపల్లిలోని బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎదుట ఆందోళన చేశారు. అతిథి అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళణకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలనుంచి పెద్దఎత్తున గెస్ట్ లెక్చరర్లు తరలివచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. జెఎల్ నోటిఫికేషన్‌తో సంబంధం లేకుండా రూ.42వేల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 1654మంది గెస్ట్‌లెక్చరర్లకు భద్రత కల్పించి రెన్యూవల్ చేసి విధుల్లో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సజయ

## 31 నుంచి పిఒడబ్ల్యు రాష్ట్ర 7వ మహాసభలు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 16, ప్రభాతవార్త:** ప్రగతిశీల మహిళా సంఘం (పివొడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభలు ఈ నెల 31, సెప్టెంబరు 1, 2 తేదీలలో నగరంలో నిర్వహిస్తున్నామని సంఘం తెలిపింది. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మహాసభలు విజయవంతం కోసం సామాజిక కార్యకర్త సజయ, పివొడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ, సమున్నత తదితరులు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభల సందర్భంగా 31వ తేదీన వివిఎస్‌టి నుంచి ఇందిరాపార్కు వరకు మహిళలు భారీగా ప్రదర్శన నిర్వహిస్తారని, అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. సెప్టెంబరు 1, 2 తేదీలలో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రతినిధుల సమావేశాలు జరుగుతాయన్నారు. మహాసభల్లో పద్మశ్రీ శాంతాసిన్హా ప్రారంభోపన్యాసం చేస్తారని, ప్రొఫెసర్ రమామెల్కోటే, ప్రొఫెసర్ మేరీ జాన్, కల్పనా కన్నాభిరాన్, ప్రొఫెసర్ పద్మజాషా, ప్రొఫెసర్ సురేపల్లి సుజాత తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ సమావేశంలో అరుణక్క, అనసూయ, వై.గీత తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో రెసిడెంట్ డాక్టర్ల విధుల బహిష్కరణ

### నిరాశతో వెనుదిరిగిన దూరప్రాంత రోగులు

### కోల్‌కతాలో ఘటనకు నిరసనగా పంజగుట్టలో ర్యాలీ

### సంఘీభావంగా విధులు బహిష్కరించిన ఫ్యాకల్టీ అసోసియేషన్ ఉద్యోగులు



ఆందోళన చేస్తున్న రెసిడెంట్ డాక్టర్లు

**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 16, ప్రభాతవార్త:** కోల్‌కతా మెడికల్ కాలేజీలో జరిగిన అమానవీయ సంఘటనను ముక్తకంఠంతో ఖండిస్తూ నిమ్స్ రెసిడెంట్ వైద్యులు శుక్రవారం నుండి రెండు రోజులు విధులు బహిష్కరించారు. వీరికి మద్దతుగా ఫ్యాకల్టీ ఉద్యోగులు కూడా సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వైద్యులు శుక్ర వారం ఉదయం పంజగుట్ట ప్రధాన రహదారిలో పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. సభ్యసమాజం తల దించుకునేలా జుగు ప్సాకర పనిచేసిన నరరూప రాక్షసులకు ఉరి తీసేంత వరకు ఉద్యమించాలని వారు నినదిం చారు. ప్రాణాలు రక్షించే వైద్యులకే మాన ప్రాణరక్షణ లేకుంటే ఎలా అని వారు ప్రశ్నించారు. ఇది మొదటి సంఘటన కాదు, ఇలా జరుగుతూనే ఉన్నాయని, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందిపై దాడులు జరుగుతూనే ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రాణాలు కాపాడా ల్సిన దుస్థితి ఆసుపత్రుల్లో నెలకొందని వైద్యులు వ్యాఖ్యానించారు. ఏదో సంఘటన జరిగినపుడు కంటితుడుపు చర్యలు చేపట్టి హడావుడి చేసి సద్దుమణిగాక షరా మామూ లుగానే జరుగుతుందని, ఈ పరిస్థితికి చెక్ పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆరోగ్య సిబ్బందిపై చేయివేస్తే చికిత్స మానెయ్యాలి, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల సిబ్బందికి రక్షణ కల్పించే బాధ్యత ప్రభు త్వాలు తీసుకో వాలన్నారు. దౌర్భాగ్యులు నిర్భయంగా చేసే పనులు చేస్తూనే ఉన్నారని చట్టాల లొసుగులతో చుట్టాల్లా బయటకు వస్తూనే ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఆసుప త్రులలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ర్యాలీలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. రెసిడెంట్ డాక్టర్లు విధులు బహిష్క రించడంతో నిమ్స్‌కు వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# కామారెడ్డి డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలి

### కులగణన చేయకుండా స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇస్తే 'ఆమరణ నిరాహారదీక్ష'

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి.ఆర్.కృష్ణయ్య



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, రాజారాంయాదవ్, నరేందర్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** కులగణన చేయకుండా స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే.. ఆదేరోజు అమరణ నిరాహార దీక్షకు దిగుతానని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య ప్రకటిం చారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వివిధ బిసిసంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు విలేకరుల సమావేశం నిర్వహించగా దీనికి కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని అన్నారు. ఇప్పటికే ఎంపి, ఎమ్మె ల్యేల సీట్ల కేటాయింపుల్లో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిం దని కనీసం బిసిలకు సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పీటిసిలు అయ్యే అర్హత కూడా లేదా అని ప్రశ్నించారు. కులగణణ చేయకుండా ప్రభుత్వం సాకులు చెబితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్‌కు ఏమాత్రం చిత్తశుద్ధిఉన్నా తక్షణమే కులగణన చేసి, స్థానిక సంస్థల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. నా ఆరోగ్యం బాగా లేకపోయినా ఆమరణ దీక్షకు దిగుతానని కృష్ణయ్య ప్రకటించారు. అధికార పార్టీలో ఉన్న బిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు సమగ్రకులగణనపై ఆయా పార్టీలపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు. కాబట్టి కులాలు, సంఘాలు, పార్టీలకు అతీతంగా తెగించి పోరాడాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు. బిసి జనభ అధ్యక్షులు రాజారాం యాదవ్ మాట్లాడుతూ మాట ఇస్తే కాంగ్రెస్ పార్టీ చేసి తీరుతుందని చెబుతున్న సిఎం రేవంత్‌రెడ్డి ..కామారెడ్డి డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ఫీజు చెల్లింపునకు 30 వరకు గడువు

### 22 నుంచి చెల్లించడానికి అవకాశం

### అక్టోబర్‌లో పరీక్షలు.. త్వరలో షెడ్యూల్ జారీ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఓపెన్‌స్కూల్ సొసైటీ ద్వారా టెన్త్, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే వారికి ఫీజు చెల్లించడానికి గడువును ప్రకటించారు. ఈ నెల 22 నుంచి 30 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు తెలంగాణ ఓపన్ స్కూల్ సొసైటీ(టాస్) డైరక్టర్ శ్రీహరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం రూ. 25తో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 4 వరకు, రూ. 50 అపరాధ రుసుంతో సెప్టెంబర్ 5 నుంచి 9 వరకు అవకాశం కల్పిం చారు.

అక్టోబర్‌లో పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటి స్తామని తెలిపారు. గతంలో పరీక్షలకి హాజరై పరీక్షల్లో ఫెయిలైన వారు.. గతంలో రిజిస్టర్ చేసుకొని పరీక్షలకి హాజరుకాని టెన్త్, ఇంటర్ అభ్యర్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి అర్హులని తెలిపారు. ఈ నెల 22 నుంచి ఓపెన్ స్కూల్ సొసైటీ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు.

# సర్దార్ సర్వాయిపాపన్న పోరాట స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం బహుజనులంతా ఏకం కావాలి

### కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి ఈటల, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీనివాస్‌గౌడ్, బాలగౌని బాలరాజ్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 16, ప్రభాతవార్త:** సర్వార్ సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కోసం బహుజనులంతా ఏకం కావాలల్సిన పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. జనాభాలో సగభాగంపైగా ఉన్న బహు జనులు రాజ్యాధికారం సాధించినప్పుడు పాపన్నకు నిజమైన నివాళులు అర్పించినట్లవుతుందన్నారు. తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బహుజన విప్లవవీరుడు, స్వయం పరిపాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న 374 జయంతి వేడుకలు శుక్రవారం చిక్కడపల్లిలో కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ ఆధ్వర్యం లో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, మల్కాజిగిరి లోకసభ సభ్యుడు ఈటల రాజేం దర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్, ముషీరా బాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎంపి వి.హన్మంత రావు,బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్సీ స్వామిగౌడ్, పూర్వ ఐఎఎస్ అధికారి చిరంజీవులు, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి హాజరై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పాపన్న ఆశయ సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గౌడ కులస్తులకు కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ బీసీలు ఏకమై రాజ్యాధికారాన్ని కైవసం చేసుకునే దిశగా ఎదగాలన్నారు. మాజీ మంత్రి. వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాపన్న జయంతి వేడుకలు అధికారికంగా నిర్వ హించిందఎని, పాఠ్యపుస్తకాలలో పాపన్న జీవిత చరిత్రను రూపొందించామన్నారు. ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు కోసం జీవో ఇచ్చి స్థలం కేటాయించడంతో పాటు జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పేట్టాలని నిర్ణయిం చామన్నారు. మాజీ ఎమ్మెల్యే స్వామిగౌడ్ మాట్లాడుతూ పాపన్న స్ఫూర్తితో గౌడ కులసు లందరు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని సూచించారు. మాజీ ఎంపి వి.హన్మంతరావు మాట్లా డుతూ పాపన్న చేసిన పోరాటం బీసీలలో స్ఫూర్తి నింపిందన్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం బీసీలందరు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బీసీలందరూ పాపన్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల సమయంలో రాజాకీయాలకతీతంగా బీసీలందరు తమ ఓటును బీసీలకు వేసి గెలిపించాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన బాలగౌని బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ పాపన్న పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గౌడ కల్లుగీత కార్మిక సంఘాల సమాఖ్య తరఫున పదేళ్లుగా పాపన్న జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.



పేదబ్రహ్మణ మహిళలకు కెవిఆర్స్ కిట్‌లను పంపిణీ చేస్తున్న కెవి రమణాచారి, భరత్ తదితర సంస్థ సభ్యులు

## పేదబ్రాహ్మణ మహిళల కోసం కెవిఆర్స్ కిట్

### విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 16, ప్రభాతవార్త :** సర్వసాధారణంగా బ్రాహ్మణులు గొప్ప మేధస్సులైనా మొదటి నుండి ధనం, డబ్బులున్నవారు కాదని, పేదరికంలో మగ్గుతూనే ఆత్మాభిమానంతో తమలోతాము కుమిలి పోతారు తప్ప బయటకు చెప్పుకోలేని దుస్థితిని నేటికీ అనుభవిస్తున్నారన్న ఆవేదన వ్యక్తపరిచిన విశ్రాంత ఐఎఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఒకనాడు అన్నం కోసం ఇబ్బందిపడిన రోజుల్లో నుండి పదిమందికి అన్నంపెట్టే స్థితికి శ్రీవేంకటేశ్వరస్వామి చేర్చారని, తనవంతు సహాయార్థం సుమారు 50మంది పేదబ్రాహ్మణ మహిళలకు అన్నం పరబ్రహ్మస్వరూపం పేరిట నిత్యావసర వస్తువులతో కూడిన కెవిఆర్స్ కిట్స్‌ని సంస్థ బాధ్యులు భరత్, వెంకట సుధాకర్, రాధమ్మ, సునీత, గోపాల్‌లతో కలిసి పంపిణీచేస్తూ అన్నారు. తెలంగాణలోని పేద బ్రాహ్మణ స్వచ్ఛంద సంస్థ బ్రాహ్మణ సేవావాహిని ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో వరలక్ష్మిదేవి వ్రతమహోత్సవాన్ని పురస్కరించుకొని పేదబ్రాహ్మణ మహిళలకు కెవిఆర్‌కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి వారు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీదేవి వ్రతాన్ని జరుపుకొని, ముత్తయిదువులుగా కుటుంబ సభ్యులతో భాసిల్లాలని ఆకాంక్షించారు.



భర్త ఇంటిముందు న్యాయం కోసం కొడుకుతో బైటాయించిన భార్య అలేఖ్య

## మంటగలిసిన మానవత్వం

### దివ్యాంగుడికి జన్మనిచ్చిందని భార్యకు దూరం

### న్యాయం చేయాలంటూ ఆమె ఆందోళన

**హైదరాబాద్ (అత్తాపూర్) ఆగస్టు 16, ప్రభాతవార్త :** మానవుల్లో మానవత్వం రోజురోజుకూ మంటగలిసిపోతోంది. భార్య దివ్యాంగుడికి జన్మనిచ్చిందని భర్త దూరం పెట్టిన అమానుష ఘటన రాజేంద్రనగర్ హైదర్‌గూడలో చేటు చేసుకుంది. గురువారం రాత్రి నుండి భార్య తన కొడుకుతో కలిసి భర్త ఇంటి ముందు న్యాయం కావాలని బైఠాయించింది. అయినా భర్త, కుటుంబ సభ్యులు కనికరించకపోగా ఏదైనా ఉంటే కోర్టులో తేల్చుకుందామని చెబు తున్నట్లు వాపోయింది. శుక్రవారం ఉదయం భార్య కుటుంబసభ్యులు అక్కడకి చేరుకొని న్యాయం చేయాలని పెద్దఎత్తున్న నినాదాలు చేయడంతో స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రభాతవార్తతో భార్య అలేఖ్య మాట్లాడుతూ 2014లో భర్త బీటుకూరి ఉదయ్‌భాస్కర్‌తో వివాహమైందని, కొన్నాళ్లు సాఫీగానే తమ జీవితం సాగిందని, తాను దివ్యాంగ కొడుకుకి జన్మనివ్వడంతో తనను భర్త దూరంగా ఉంచడం మొదలుపెట్టారని, తన కుమారుడిని వదిలేసి రావాలని, లేకుంటే నువ్వు కూడా రావొద్దు అంటూ బెదరింపులకు పాల్పడుతున్నారని 8 యేళ్ల నుంచి న్యాయం కోసం కోర్టు చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని పలుమార్లు పెద్దల సమక్షంలో రాజీ కుదుర్చుకునేందుకు పిలిచిన రాకుండా కాలయాపన చేస్తున్నారని వాపోయింది. తన కుమారుడుతో ఎలాంటి ఇబ్బంది రాకుండా నేను చూసుకుంటానని పలుసార్లు చెప్పినా భర్త మారడంలేదని తాను అవిటివాడైన కుమారుడికి జన్మనివ్వడం నేను చేసిన పాపమా అని విలపించింది. తనకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేదిలేదని భర్త ఇంటిముందు కుటుంబ సభ్యులతో బైఠాయించింది. భర్త వచ్చి హామీ ఇవ్వాలని పేర్కొంది.

# 26 లేదా.. ఆ తరువాత ఎప్పుడైనా డిఎస్సీ ఫలితాలు!

## అభ్యంతరాల స్వీకరణకు గడువు పెంచే అవకాశం

### ఫైనల్ కీతోపాటే ఫలితాలు ప్రకటన

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన డిఎస్సీ-2024 పరీక్షలకి సంబంధించిన ఫలితాలను ఈ నెల 26న లేదంటే ఆ తరువాత ఎప్పుడైనా ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే డీఎస్సీ-2024కి సంబంధించిన ప్రాథమిక కీని పాఠశాల విద్య శాఖ అధికారులు విడుదల చేశారు. స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్(ఎల్పీ), సెకండరీగ్రేడ్ టీచర్(ఎస్జీటీ), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) పోస్టులకి సంబంధించి వేర్వేరుగా ప్రాథమిక కీని విడుదల చేశారు. అభ్యర్థుకి సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ని కూడా పాఠశాల విద్య శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఈ నెల 20వ తేది సాయంత్రం 5 గంటల వరకు ప్రాథమికి కీపై అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం ఫైనల్ కీని, ఫలితాలను ఒకేసారి ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఫైనల్ కీని విడుదల చేసి తరువాత కొద్ది రోజులు సమయం తీసుకొని ఫలితాలను ప్రకటిస్తే.. ఆ లోపు ఫైనల్ కీపై ఎవరైనా కోర్టును ఆశ్రయిస్తే మళ్లీ తుది తీర్పు వచ్చే వరకు ఆగాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఫైనల్ కీతోపాటు ఫలితాలను కూడా ఒకేరోజు ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఈ నెల 20 వరకు స్వీకరిస్తామని ఇప్పటికే అధికారులు ప్రకటించినప్పటికీ.. ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరించడానికి వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తినట్టు పాఠశాల విద్య శుక్రవారం(ఆగస్టు 16) సాయంత్రం ప్రకటించింది. సమస్య ఆగస్టు 19 వరకు కొనసాగుతుందని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరించడానికి మరో రెండు, మూడు రోజుల గడువును పొడిగించే అవకాశం ఉంటుందనే అభిప్రాయం డిఎస్సీ రాసిన అభ్యర్థుల నుంచి వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక కీ పై అభ్యంతరాలను ఈ నెల 22 లేదా 23 వరకు స్వీకరించే అవకాశం వారు చెబుతున్నారు. దీంతో ప్రాథమిక కీ పై అభ్యంతరాలను స్వీకరించి .. అనంతరం ఫైనల్ కీని దాంతోపాటు ఫలితాలను అవకాశం ఉంటే ఈ నెల 26న ప్రకటించే అవకాశం ఉన్నట్టు అభ్యర్థుల్లో ప్రచారం సాగుతోంది. ఒకవేళ 26న ప్రకటించకపోతే ఈ నెలాఖరు నాటికి ఫలితాలను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఫలితాల ప్రకటన అనంతరం .. వారం, 10 రోజుల్లో 1:3 మెరిట్ జాబితాను విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఫైనల్ కీ తరువాతఫలితాలను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# 60 యేళ్లు దాటినా వర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల కొనసాగింపు

## యూనివర్సిటీలకు ఆదేశాలు ఇచ్చిన ఉన్నత విద్యామండలి

## సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన యుటిఎసిటిఎస్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లను 60 సంవత్సరాలు దాటినప్పటికీ కొనసాగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఆదేశాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి యూనివర్సిటీలకీ జారీ చేసింది. యూనివర్సిటీల్లో ప్రస్తుతం కాంట్రాక్ట్ విధానంలో కొనసాగుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లను 60 సంవత్సరాలు నిండినప్పటికీ వారిని కొనసాగించాలని ఆదేశాల్లో ఉన్నత విద్యా మండలి పేర్కొంది.

నాణ్యమైన విద్యను విద్యార్థులకి అందించాలను ఉద్దేశంతో విద్యార్థుల చదువులకి విద్యా సంవత్సరం మధ్యలో ఆటంకం కలగకుండా ఉండాలనే ఉదేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఉన్నత విద్యా మండలి తమ ఆదేశాల్లో పేర్కొంది. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకి 60 సంవత్సరాల రిటైర్‌మెంట్ వయస్సుతో సంబంధం లేకుండా.. 60 ఏళ్ల తరువాత కూడా వారి సేవలను కొనసాగిస్తూ ఉత్తర్వులను జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(సీ) తెలంగాణ స్టేట్(యుటీఏసీటీఎస్) హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ పరశురామ్, డాక్టర్ జితేందర్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సాధు రాజేష్, డాక్టర్ శివారెడ్డి, సురేష్ నాయక్, శ్రీనివాస్ అంబటి తెలిపారు. ముఖ్యమంత్రిపాటు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌కి ధన్యవాదాలు తెలిపారు.

# రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటు పనులు వేగంగా పూర్తి చేయాలి

## పరిశీలించిన మంత్రులు పొన్నం, పొంగులేటి

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** తెలంగాణ సచివాలయం ముందు ఏర్పాటు చేయతలపెట్టిన రాజీవ్‌గాంధీ విగ్రహ పనులను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రాంగ ణాన్ని పరిశీలించారు. ఈ నెల 20న మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సచివాలయం ముందు ఏర్పాటు చేస్తున్న పనులను మంత్రులు పరిశీలించారు. ఇప్పటికే విగ్రహ ఏర్పాటు పూర్తయినందున ల్యాండ్ స్కేపింగ్ తోపాటు ఇతర పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహ ప్రాంగణ మ్యాప్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మంత్రుల వెంట ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్ ఉన్నారు.



# తెలంగాణలో పర్యటించనున్న సోనియా, రాహుల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 16:** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈనెల 24 లేదా ఆ తర్వాత ఇద్దరూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రానున్నారు. తొలుత ఈనెల 20న రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సచివాలయం ముందు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు సోనియాగాంధీని సిఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఆమెతో పాటు రాహుల్‌గాంధీ కూడా వస్తున్నందున అదే రోజున వరంగల్‌లో రైతు రుణమాఫీ విజయోత్సవ సభను నిర్వహించాలని భావించారు. కానీ, కొన్ని అనివార్య కారణాలతో ఈ నెల 20వ తేదీన సోనియాగాంధీ,రాహుల్‌గాంధీ రావడానికి వీలుపడదన్న సమాచారం వచ్చింది. దీనికి బదులుగా ఈనెల 24 లేదా ఆ తర్వాత అనుకూలమైన తేదీల్లో రావడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. కానీ నిర్దిష్టమైన లేదీలను మాత్రం కాంగ్రెస్ అగ్రనేతలు ఇంకా ఖరారు చేయలేదు. రాజవ్‌గాంధీ జయంతి(ఆగస్టు 20) సందర్భంగా సోనియాగాంధీ రావడానికి మూడు రోజులే ఉండటంతో వేర్వేరు కారణాలతో సమయాభావాన్ని దృష్టిలో పెట్టుకుని మరో తేదీన వస్తామని సంకేతం ఇచ్చినట్లు సమాచారం.

## రికార్డింగ్ డ్యాన్సులు తెలంగాణ సంస్కృతి కాదు

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** కెటిఆర్‌కు ఆంధ్రా చదువుతోపాటు ఆంధ్రా సంస్కృతి రికార్డింగ్ డ్యాన్సులు వంటపట్టాయని తెలంగాణ లేని సంస్కృతిని ఇక్కడి మహిళపై ఆపాదించి సంస్కారహీనంగా అనుచిత వ్యాఖలు చేశారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి విమర్శించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రికార్డింగ్ డ్యాన్సులు తెలంగాణ సంస్కతికాదు కేటీఆర్ అని శ్రీనివాసరెడ్డి హితవు చెప్పారు. కెసిఆర్ ఫాంహౌజ్‌లో కూర్చొని కొత్త వేషంలో ప్రజలను ఎలా మోసం చేయాలని ఆలోచిస్తున్నారని హరీష్‌రావు, కెటిఆర్‌లు బరితెగించి కాంగ్రెస్ ఏ మంచి పనిచేసినా విషం చిమ్ముతున్నారని అన్నారు. కెటిఆర్, హరీష్‌రావులకు ఫ్రస్టేషన్ పెరగడంతో చివరకు మహిళలపై కూడా కెటిఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు.

## దేవినేని అవినాష్‌ను అడ్డుకున్న శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు

### ప్రయాణ అనుమతి లేకపోవడంతో తిరిగి వెళ్లాడు



ఎపి వైసిపి నాయకుడు దేవినేని అవినాష్

**శంషాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఎపి వైసిపి నాయకుడు దేవినేని అవినాష్ విదేశాలకు వెళ్లిడానికి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకోగా ఎయిర్‌పోర్టు అధికారులు అతనికి అనుమతి ఇవ్వలేదు. దీంతో తీవ్ర నిరాశకు గురైన అవినాష్ అక్కడినుంచి తిరిగి వెళ్లిపోయారు. ఈ సంఘటన గురువారం రాత్రి హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. ఎపి మాజీమంత్రి దేవినేని నెహ్రూ కుమారుడు దేవినేని అవినాష్ ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు ఇంటిపై దాడిచేసిన కేసులో నిందితు డుగా ఉన్నాడు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అవినాష్ మరి కొంతమంది నాయకుల ప్రోత్సాహంతో అప్పటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి జరిగిందని కేసు నమోదు అయింది. ఈ కేసులో ప్రధాన ముద్దా యిగా ఉన్న అవినాష్ దుబాయ్ వెళ్లడానికి గురువారం సాయంత్రం ఎయిం్‌పోర్టుకు చేరుకున్నారు. అతని పాస్‌పోర్టు పరిశీలించిన అధికారులు విమా నాశ్రయంలోకి అనుమతించలేదు. ఎయిర్‌పోర్టులోనికి వెళ్లే ప్రధానగేటు దగ్గర తనిఖీచేసి అధికారులు అడ్డుకున్నారు. వెంటను వారు మంగళగిరి పోలీసులకు సమాచారం ఇవ్వ డంతో అతనిపై పలు కేసులు ఉన్నాయని అతని ప్రయాణానికి అనుమ తించ కూడదని వారు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో ఎయిర్ పోర్టు అధికారులు అవినాష్‌ను అడ్డుకుని తిరిగి పంపించేశారు.

# జాతీయ చలనచిత్ర పురస్కారాలు

>> 2022 డిసెంబరు 31 నాటికి సెన్సార్ అయిన చిత్రాలకుగాను ఈ అవార్డులనుప్రకటించారు. కేంద్రం ప్రకటించిన అవార్డుల వివరాల్లోకి వెళితే..

| | | |
|---|---|---|
| ఉత్త చిత్రం | : | ఆట్టం (మళయాళం) |
| ఉత్తమ నటుడు | : | రిషబ్‌శెట్టి (కాంతార, కన్నడ) |
| ఉత్తమనటి | : | నిత్యామేనన్ (తిరుచిత్రంబళం-తమిళం), మానసిపరేఖ్ (కచ్‌ఎక్స్‌ప్రెస్, గుజరాతి) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం | : | కార్తికేయ 2 (తెలుగు) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం | : | కెజిఎఫ్2(కన్నడ) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం | : | పొన్నియన్ సెల్వన్-1 (తమిళం) |
| ఉత్తమ దర్శకుడు | : | సూరజ్ బర్జాత్యా (ఊంచాయి-హిందీ) |
| బెస్ట్ ఫిలిం ప్రమోటింగ్ నేషన్, సోషల్ ఎన్విరాన్‌మెంటల్ వాల్యూస్ | : | కచ్ ఎక్స్‌ప్రెస్(గుజరాతి) |
| ఉత్తమ హోల్‌సమ్ ఎంటర్‌టైన్‌మెంట్ | : | కాంతార (కన్నడ) |
| ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ | : | బ్రహ్మాస్త్ర పార్ట్ 1 శివ(హిందీ) |
| ఉత్తమ దర్శకుడు (డెబ్యూ) | : | ప్రమోద్‌కుమార్ (ఫౌజా) హరియాన్వీ |
| ఉత్తమ సహాయ నటి | : | నీనా గుప్తా (ఊంచాయి..హిందీ) |
| ఉత్తమ సహాయ నటుడు | : | పవన్ రాజ్ మల్హోత్రా (ఫౌజా,..హరియాన్వి) |
| ఉత్తమ సినిమాటోగ్రఫీ | : | పొన్నియన్ సెల్వన్ : పార్ట్-1 (తమిళం), సినిమాటోగ్రాఫర్ రవివర్మన్ |
| బెస్ట్ ఫిమేల్ ప్లేబాక్ సింగర్ | : | అర్జిత్‌సింగ్ (కేసరియా) బ్రహ్మాస్త్ర పార్ట్-1 శివ (హిందీ) |
| ఉత్తమ బాలనటుడు | : | శ్రీపాథ్ (మలికాపురమ్-- మళయాళం) |
| ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ | : | నిక్కీజోషి (కచ్ ఎక్స్‌ప్రెస్-గుజరాతీ) |
| ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ | : | ఆనంద ఆద్య (అపరాజితో) |
| ఉత్తమ ఎడిటింగ్ | : | ఆట్టమ్, ఎడిటర్: మహేశ్ భువనేండ్ |
| ఉత్తమ సౌండ్ డిజైన్ | : | పొన్నియన్ సెల్వన్-1(తమిళం), డిజైనర్ ఆనంద్‌కృష్ణమూర్తి |
| ఉత్తమ స్క్రీన్‌ప్లే(ఒరిజినల్) | : | ఆట్టం: ఆనంద్ ఏకార్షి |
| ఉత్తమ మాటల రచయిత | : | అర్పితా ముఖర్జీ, రాహుల్ వి చిట్టెల (గుల్‌మొహర్) |
| ఉత్తమ యాక్షన్ డైరెక్షన్ | : | అన్బరివు (కెజిఎఫ్-2) |
| ఉత్తమ కొరియోగ్రఫీ | : | జానీ మాస్టర్,సతీష్‌కృష్ణన్ మాస్టర్ (తిరుచిత్రంబళం:-తమిళ్) |
| ఉత్తమ లిరిక్స్ | : | ఫౌజా (హరియాన్వీ), రచయిత నౌషద్ సదర్‌ఖాన్ |
| ఉత్తమ సంగీతం | : | (పాటలు) బ్రహ్మాస్త్ర పార్ట్ 1: శివ హిందీ- ప్రీతమ్ |
| ఉత్తమ నేపథ్య సంగీతం | : | పొన్నియన్ సెల్వన్-1 (తమిళం) దర్శకుడు ఎఆర్ రెహమాన్ |
| బెస్ట్ మేకప్ | : | సోమనాథ్ కుందు (అపరాజితో-బెంగాలి) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (ఒడియా) | : | దమన్ |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (మలయాళం) | : | సౌది వెళ్లక్క సిసి 225/2009 |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (మరాఠి) | : | వాల్వీ (ది టెర్మైట్) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (హిందీ) | : | గుల్‌మొహర్ |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (బెంగాలీ) | : | కబేరి అంతర్ధాన్ |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (పంజాబీ) | : | బాగీ డి దీ |
| బెస్ట్ టివా ఫిల్మ్ | : | సికాసిల్ |
| స్పెషల్ మెన్షన్ | : | గుల్‌మొహర్(హిందీ) నటుడు మనోజ్‌బాజ్‌పాయ్, కదికన్(మళయాళం) |
| సంగీత దర్శకుడు | : | సంజోయ్ సలీల్ చౌదురి |

**నాన్‌ఫీచర్ సినిమాలు**

| | | |
|---|---|---|
| బెస్ట్ డాక్యుమెంటరీ | : | మర్మర్స్ ఆఫ్ ది జంగిల్ - మరాఠి |
| బెస్ట్ ఆర్ట్స్/కల్చర్ ఫిలిం | : | రంగ విభోగ (టెంపుల్ డ్యాన్స్‌ట్రెడిషన్) (కన్నడ) |
| బెస్ట్ ఆర్ట్స్/కల్చర్ ఫిలిం | : | వర్స(లెగసీ) మరాఠీ |
| బెస్ట్ డెబ్యూ ఫిలిం ఆఫ్ ఎ డైరెక్టర్ | : | మధ్యంతర (ఇంటర్‌మిషన్) కన్నడ, దర్శకుడు బస్తీ: దినేశ్ షెనోయ్ |
| బెస్ట్ నాన్ ఫీచర్ ఫిలిం | : | అయనా (మిర్రర్) |
| బెస్ట్ డైరెక్షన్ | : | ఫ్రమ్‌ది షాడో (బెంగాలీ, హిందీ, ఇంగ్లీష్) దర్శకుడు మిరియం చాండీ మినాచెరి |
| బెస్ట్ షార్ట్ ఫిలిమ్ | : | ఉన్యుత (వాయిడ్) అస్సామీ |
| బెస్ట్ యానిమేషన్ సినిమా | : | ఎ కోకోనట్ ట్రీ (సైలెంట్) |
| బెస్ట్ నాన్‌ఫీచర్ ఫిలిం ప్రమోటింగ్ సోషల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్‌వాల్యూస్ | : | ఆన్‌ది బ్రింక్ సీజన్-2-ఘరియాల్) ఇంగ్లీష్ |
| బెస్ట్ ఎడిటింగ్:(ఇంటర్‌మిషన్) | : | కన్నడ, ఎడిటర్ సురేష్ యుఆర్ఎస్ |
| బెస్ట్ సౌండ్ డిజైన్ | : | యాన్ (వెహికల్), హిందీ/మాల్వి, సౌండ్ డిజైనర్ మానస్ చౌదరి |
| బెస్ట్ సినిమాటోగ్రఫీ | : | మోనో నో అవేర్(హిందీ-ఇంగ్లీష్), సినిమాటోగ్రాఫర్: సిద్ధార్థ్ దివాన్ |
| బెస్ట్ నేరేషన్/వాయిస్ ఓవర్ | : | మర్మర్స్ ఆఫ్ ది జంగిల్ (మరాఠి) వాయిస్ ఓవర్ : సుమంత్ షిండే |
| బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ | : | పుర్సత్ (లీజర్)-విశాల్ భరద్వాజ్ |
| ఉత్తమ స్క్రిప్ట్ | : | మోనో నో అవేర్ (హిందీ-ఇంగ్లీష్) రచయిత: కౌశిక్ సర్కార్ |
| స్పెషల్ మెన్షన్ | : | బిరుబాలా విచ్‌టు పద్మశ్రీ(అస్సామీ) దిగ్రేటర్ అడ్జుటెంట్ స్టార్క్ (అస్సామీ) |
| బెస్ట్‌బుక్ ఆన్ సినిమా | : | కిశోర్‌కుమార్ (ది అల్టిమేట్ బయోగ్రఫీ)- ఇంగ్లీష్ రచయితలు అనిరుద్‌భట్టాచార్జీ, పార్థీవ్‌ధార్ |
| ఉత్తమ క్రిటిక్ | : | దీపక్ దుహా (హిందీ) |

# గచ్చిబౌలిలో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

## ముగ్గురు విక్రయదారులు, ఐదుగురు కొనుగోలుదారులు అరెస్టు

## రూ.4.65 కోట్ల విలువైన హెరాయిన్ స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 16, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలో భారీ డ్రగ్స్ ముఠాను సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. నిషేధిత హెరాయిన్ డ్రగ్స్‌ను విక్రయిస్తున్న ముగ్గురు విక్రయదారులతోపాటు ఐదుగురు కొనుగోలు దారులను పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ. 4.65 కోట్ల విలువైన హెరాయిన్ పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శుక్రవారం గచ్చిబౌలిలోని మాదాపూర్ డిసిపి కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో డిసిపి వినీత్ వెల్లడించారు... నగరంలోని సైనిక్‌పురికి చెందిన దినేష్ చౌదరి, ఘట్కేసార్‌కు చెందిన గణేష్ చౌదరి, మంగళ్‌రామ్ రాజ స్థాన్‌కు చెందిన సావర్‌జాట్ నుంచి హెరాయిన్‌ను కొనుగోలు చేశారు. గచ్చిబౌలి టెలికంనగర్‌కు చెందిన గణేష్ చౌదరికి చెందిన లైట్‌హౌజ్ ఎల క్ట్రికల్ షాపులో నిల్వఉంచి డ్రగ్స్ విక్రయానికి ప్రయ త్నిస్తున్నారు. ఈ విష యమై విశ్వసనీయ సమా చారం అందుకున్న రాయ దుర్గం పోలీసులు, మాదా పూర్ ఎస్ఓటీ పోలీసులు బుధవారం రాత్రి లైట్ హౌజ్ ఎలక్ట్రికల్ షాప్ మీద దాడి చేశారు. ఈ దాడిలో డ్రగ్స్ విక్రయిస్తున్న విక్రయదారులు దినేష్ చౌదరి, గణేష్ చౌదరి, మంగళ్‌రామ్‌లతో పాటు వీరి వద్ద నుంచి డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న గచ్చిబౌలి టెలికంనగర్‌కు చెందిన నితిన్ గుర్జార్, సైదాబాద్‌కు చెందిన ప్రకాశ్ చౌదరి, అమీన్‌పూర్‌కు చెందిన పన్నరామ్ దేవసీ, సైనిక్ పురికి చెందిన ప్రకాశ్ చౌదరి, బోనగిరి ప్రాంతానికి చెందిన బనారామ్ చౌదరిలను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 4.65 కోట్ల రూపాయల విలువైన 620 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులంతా బంధువులేనని, రాజస్థాన్ నుంచి తెలంగాణకు వచ్చి వివిధ ప్రాంతాల్లో స్థిరపడి వ్యాపారాలు చేసుకుంటున్నారని పోలీసులు తెలిపారు. వీరికి డ్రగ్స్ సరఫరా చేసిన ప్రధాన నిందితుడు సావర్‌జాబ్ పరారీలో ఉన్నాడని తెలిపారు. డ్రగ్స్ కొనుగోలు దారులు ఐదుగురికి డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా, హెరాయిన్ పాజి టివ్ వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. సమా వేశంలో మాదాపూర్ అడిష నల్ డిసిపి జయరాం, ఎస్ఓటీ అడిషనల్ డిసిపి శ్రీనివాస్‌రెడ్డి, మాదా పూర్ ఏసిపి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్స్‌లో హిమ్‌టెక్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

## 19 వరకు మూడు దిగ్గజ తయారీరంగ సంస్థల సంయుక్త ఎగ్జిబిషన్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఇంటర్‌నేషనల్ మెషిన్ టూల్ అండ్ ఇంజనీఇరర్ ఎక్స్‌పో(హిమ్‌టెక్స్) మెషిన్ టూల్ ఇండస్ట్రియల్ మెషనరీ ఇంజనింగ్ టెక్నాలోజీలో తాజాగా వస్తున్న నూతన రీతులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పరిచయం చేడయంతోపాటు యువకుల్లో ఉండే కొత్త ఆవిష్కరణ ఆలోచనలకు ఉత్ప్రేరకంగా పనిచేయడానికి హైటెక్స్‌లో ఎగ్జిబీషన్ శుక్రవారం ప్రారంరభమైంది. హిమ్‌టెక్స్, ఐపిఇసి, ఎకోసస్టైన్ ఎక్స్‌పో సెట్ హైదరాబాద్ కేంద్రంగా ప్రాంతీయ అతిపెద్ద మెషిన్‌టూల్ అండ్ ఇంజనీరింగ్ ఎక్స్‌పో టూల్ ప్రదర్శన శుక్రవారం హైటెక్స్‌లో ఔత్సాహిక యువకుల్లో అత్యంత ఆసక్తినెలకొల్పేలా ప్రారంభమైంది. ఈనెల 19వరకు ఈ ఎగ్జిబీషన్ ఉంటుంది. హైదరాబాద్ భవిష్యత్ దిక్సూచిగా తయారీరంగంలో విప్లవాత్మకమార్పులు ఈ ప్రదర్శనతీసుకొస్తుంది. పరిశ్రమల ఆవిష్కరణకు సహకారం, పారిశ్రామిక వేత్తలు స్థిరత్వంసాధించడానికి ఈ మూడు దిగ్గజ తయారీ సంస్థలు ఆగస్టు 16 నుంచి 19వరకు హైటెక్స్ ఎగ్జిబీషన్ సెంటర్ ఇండియా ప్రాసెస్ ఎక్స్‌పో యొక్క 8వ ఎడిషన్ సాంకేతిక పురోగతికి స్థిరమైన పరిష్కారాలు అందించడానికి వీలుగాఉంది.

హెచ్ఐఎంటిఇఎక్స్ 2024 మెషిన్ టూల్ మరియు ఇంజనీరింగ్ టెక్నాలోజిలలో అత్యాధునిక పురోగతలు ప్రదర్శనలతో అందరిని ఆకట్టుకొంటున్నది. మూడు వందల మంది ఎగ్జిబీటర్లు తమ తాజా ఆవిష్కరణలను ఇందులో ప్రదర్శిస్తున్నారు. మెషినరీపరికారాలు మరియు మెటల్ వర్కింగ్ ఆటోమేసన్,రోబిటిక్స్,టూలింగ్ మరియు ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ వంటి ప్రత్యేక పారిశ్రామిక ఔత్సాహికులకు ఇది మార్గం సూచిస్తుంది. హైటెక్స్ బిజినెస్ హెడ్ శ్రీకాంత్ మాట్లాడుతూ వైవిద్యకరమైన అన్ని రంగాలను మేము ఒక చోట ప్రదర్శిస్తున్నామని తెలిపారు. నూతన తయారీ రంగాలకు చెందిన సమాచారం ఇక్కడ లభ్యం అవుందని ఆయనతెలిపారు.

హిమ్‌టెక్స్ ప్రాజెక్టు హెడ్ వినోద్ శశిధర్ మాట్లాడుతూ వివిధ తయారీ రంగాల నిపుణులు ఒక్క చోటచేరి అత్యంత ప్రభావితమైన ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా చేయడానికి జ్ఞానం విస్తృతం చేస్తున్నారని అన్నారు. తయారీరంగం పారిశ్రామిక వేత్తలను అనేక కొత్త అవకాశాలు వెతుక్కోవడానికి వీలుగాఈ ప్రదర్శన ఉంటుందనిఅన్నారు. ఈ ఎగ్జిబీసన్‌తోపాటు వృత్తిపరమైన అభివృదిదన బిజినెస్,మార్కెటింగ్ తయారీరంగ ప్రణాళికలు అంతేకాదు ప్రదర్శకులు సందర్శకుల మధ్య సాంకేతిక విలువైన ప్రయోజనాలు పొందే సమావేశాలు చేపడుతామనితెలిపారు.

## విద్యుత్ కమిషన్ విచారణ ప్రారంభం

**హైదరాబాద్, అగస్టు 16, ప్రభాతవార్త:** చత్తీసగఢ్‌తో చేసుకున్న విద్యుతన సరఫరా ఒప్పందాలతోపాటు, తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అక్రమాలు, లోటుపాట్లపై మరల విచారణ ప్రారంభమైంది. విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్తగా నియమితులైన చీఫ్ జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ విచారణను మొదలుపెట్టారు. వారం రోజులుగా విద్యుత్ విచారణ కమిషన్ మాజీ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి చేసిన విచాణ నివేదికలను కొత్త చీఫ్ పరిశీలిస్తున్నారు. వీటికి సంబం ధించిన డాక్యుమెంట్ల పరిశీలన పూర్తి అయిన తర్వాత తదుపరి విచారణపై ముందుకు వెళ్లనున్నారు.

## ఉరివేసుకొని బీహారీ కూలీ ఆత్మహత్య

**ఘట్‌కేసర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఓ బిహారీ వలసకూలీ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకు ఒంది. బిహార్ రాష్ట్రం సీతామర్హి జిల్లా రన్నిసైదాపూర్ మండలం రాంపూర్‌తోల గ్రామానికి చెందిన అభిషేక్‌కుమార్ (20) ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో ఉంటూ గత సంవత్సరకాలంగా దమ్మాయిగూడలో కూలీ పనిచేస్తున్నాడు. గురువారం శివారెడ్డిగూడలో పులుసూరి శ్రీనివాస్‌రావు వద్ద పని చేశాడని పని ముగిసిన అనంతరం రాత్రి 9:30గంటలకు షెడ్డుకు వెళ్లి నిద్రపోయాడని తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీనివాస్‌రావు అభిషేక్ కుమార్‌కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో షెడ్డుకు వెళ్లి చూడగా సీలింగ్‌ఫ్యాన్‌కు చున్నితో ఉరివేసుకొని ఉన్నాడు. ఈమేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రకి తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

## సింగరేణి గనుల్లో సిఎండి బలరాం అకస్మిక పర్యటన

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** సింగిరేణి బొగ్గు గనుల ప్రాంతాలపై ఆ సంస్థ యాజమాన్యం దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో సింగరేని సిఎండి ఎన్ బలరాం అకస్మిక తనిఖీలు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు సింగరేణి ఓసీ 2 కొండాపురం ప్రాంతాలను గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం శుక్రవారం ఉదయం కార్మికులతో కలిసి సింగరేణి క్యాంటిన్‌లో అల్పాహారం సేవించారు. తదుపరి కార్మికుల సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు.

# మహిళలను అవమానపరిచిన కెటిఆర్‌పై వెల్లువెత్తిన ఆగ్రహజ్వాల

## రాష్ట్రవ్యాప్తంగా కెటిఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు

## నిజామాబాద్‌లో కెటిఆర్ దిష్టిబొమ్మకు చెప్పలతో సత్కారం అనంతరం దహనం

## మహిళాలోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్



శుక్రవారం కరీంనగర్‌లో మాజీ మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ మహిళలను రికార్డింగ్ డ్యాన్సర్లుగా, బ్రేక్ డాన్సర్లుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఐటి మునిసిపల్‌శాఖ మొదటి మంత్రి కెటిఆర్ చిత్రీకరించి అవమాన పరిచారని కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం రాష్ట్రవాప్యంగా నిరసన ర్యాలీలు చేపట్టి 347 దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. తెలంగాణ తండాల నుంచి మొదలు కొని రాష్ట్ర రాజధాని వరకు పెద్ద ఎత్తున మహిళలు సద్దుల బతుకమ్మరోజు ఇళ్ళ నుంచి బయటకు కదలి వచ్చినట్లు స్వచ్ఛందంగా కదలి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమాలు జరిగాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ నాయకత్వంలో కెటిఆర్ దిష్టబొమ్మనుదగ్ధం చేశారు. వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో పోచమ్మ మైదన్‌లో కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలోని కొత్తబస్టాండ్‌వద్ద కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డిదామోదర్‌రెడ్డి ఆదేశాలమేరకు కెటిఆర్ శవయాత్రను నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధంచేసినారు. మక్తల్ శాసనసభ్యురాలు చిట్టెం పర్ణికారెడ్డి ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టి కెటిఆర్ దిష్టిబొమ్మకు చితిపెట్టారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో మహిళల పట్ల గౌరవం పెరిగేలా కెటిఆర్‌కు గుణపాఠం చెప్పేలా నిరసనలు చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల కెటిఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. మందమల్లమ్మ చౌరస్తాలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మహిళలతో కలిసి కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రోడ్డుడెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి నాయకత్వంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. చార్మినార్ వద్ద హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాలియుల్లా సమీర్ నాయకత్వంలో కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నిజామాబాద్ జిల్లా వాప్యంగా కెటిఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. నిజామాబాద్ నగరంలో ఎన్టీఆర్ చౌరస్తాలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్‌రెడ్డి నాయకత్వంలో మహిళలు కెటిఆర్ దిష్టిబొమ్మను చెపులతో కొట్టి అనంతరం దహనం చేశారు. ఎన్ఎస్‌యుఐ జిల్లాఅధ్యక్షుడు వేణురాజ్, ఆకుల సుజాత, మఠం రేవతి, మల్లైకా బేగం, గాజుల సుజాత, అపర్ణ మీన తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్‌లో సుడా ఛైర్మన్ కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్ల పద్మ నాయకత్వంలో తెలంగాణచౌరస్తాలో కెటిఆర్ దిష్టిబొమ్మకు శవయాత్రచేసి దగ్ధం చేశారు.

# 'హరి హర వీర మల్లు' షూటింగ్ షురూ



పవన్ స్టార్ పవన్‌కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్రం ప్రకటించిన నాటి నుంచే అంచనాలు ఉన్నాయి. అయితే అనుకోని కారణాలతో గత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న చిత్ర బృందం ఇప్పుడు వరుస అప్డేట్లను ప్రేక్షకుల కోసం విడుదల చేస్తూ వస్తోంది. అందులో భాగంగా ఒక కీలకమైనా అప్డేట్‌ని తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రానికి సంబం ధించిన రెగ్యులర్ షూటింగ్‌ను ఆగస్టు 14న తిరిగి ప్రారంభించినట్లు తాజాగా చిత్ర బృందం వెల్లడించింది. అలాగే ప్రముఖ యాక్షన్ దర్శకుడు స్టంట్ సిల్వ ఆధ్వర్యంలో ఒక భారీ యుద్ధ సన్నివేశం చిత్రీకరణ ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈ భారీ యుద్ధ సన్నివేశ చిత్రీకరణలో సుమారు 400-500 మంది ఫైటర్లు, జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటున్నారు. పవన్‌కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. జనసేనపార్టీ అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా ఆయన ప్రజాసేవకు తన సమయాన్ని కేటాయిస్తున్నారు. అదే సమయంలో తాను అంగీకరించ సినిమాలను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారు. పవన్ కళ్యాణ్ కూడా మరికొద్ది రోజుల్లో 'హరి హర వీరమల్లు' చిత్రీకరణలో పాల్గొంటారని చిత్ర బృందం వెల్లడించింది. మునుపెన్నడూ చూడని విధంగా పవన్‌కళ్యాణ్‌ని ఒక అద్భుతమైన యోధుడిగా ప్రేక్షకులు ముందుకు తీసుకువచ్చేలా ఈ యుద్ధ సన్నివేశాలు చిత్రీకరించేందుకుగాను నిర్మాణ సంస్థ భారీ షెడ్యూల్‌ను ప్లాన్ చేసింది. పవన్‌కళ్యాణ్ తన నటన జీవితంలో మొదటిసారిగాచారిత్రాత్మక యోధుడుగా కనిపించనున్నారు. త్వరలోనే 'హరహర వీరమల్లు పార్ట్ -1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్‌తో ప్రేక్షకులందరికీ ఒక సరికొత్త అనుభూతిని పంచుకునేందుకు సిద్ధమవుతున్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ ఈ చిత్ర దర్శకత్వ బాధ్యతలను తీసుకున్న తరువాత, ఇటీవల విడుదలైన టీజర్ అభిమానులతో పాటు, సినీ ప్రేమికులలో ఈ చిత్రంపై భారీ అంచనాలను ఏర్పడేలా చేసింది. ఇక ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సంచలనం నటుడు బాబీడియోల్, లెజెం డరీ నటుడు అనుపమ్ ఖేర్ సహా అనేక మంది ప్రముఖ నటీనటులు కూడా భాగమయ్యారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తుండగా, లెజెండరీ కళా దర్శకుడు తోటతరణి ఈ చిత్రం కోసం అద్భుతమైన సెట్‌లను రూపొందిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. లెజెండరీ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్‌రావు ఈ చిత్రాన్ని భారీ వ్యయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' త్వరలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

# ఎంజాయ్ చేసే మూవీ 'ఆయ్'



నిర్మాత బన్నీ వాస్

నార్నే నితిన్, నయన్ సారికలు హీరో హీరోయిన్లు జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలుగా వచ్చిన చిత్రం 'ఆయ్'. ఈ సినిమాకు అంజికే మణిపుత్ర దర్శకత్వం వహించారు. ఆగస్ట్ 15న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేశారు. సినిమా సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ సంద్భంర్భంగా నిర్మాత బన్నీవాస్ మీడియాతో మాట్లాడుతూ 'ఆయ్' సినిమా సంబంధించిన విశేషాలను తెలియజేశారు.

అనీల్ రావిపూడి డైరెక్షన్ టీమ్‌లో డైరెక్టర్ అంజిగారు చాలా సినిమాలకు వర్క్ చేశారు. మా కో ప్రొడ్యూసర్స్ రియాజ్, భాను ఈ స్క్రిప్టును నా దగ్గరకు తీసుకొచ్చారు. అమలాపురం కుర్రాడు కథ వినాలని కో ప్రొడూసర్స్ చెప్పారు. వాళ్లేమో నాకు మంచి మిత్రులు కావటంతో సరే విందామని కూర్చున్నాను. రెండున్నర గంటలు నాన్‌స్టాప్‌గా నవ్వాను కూకట్‌ల రెండున్న గంటలు నాన్‌స్టాప్‌గా నవ్వాను. కూకట్‌పల్లిలో విశ్వనాథ్‌లో సినిమా రిలీజ్ తర్వాత ఆడియెన్స్ తో కలిసి చూస్తున్నప్పుడు నా ఎదురు సీట్‌లో ఉన్న వ్యక్తి నవ్వలేక నిలుచున్నాడు. అప్పుడర్థమైంది. నేను కథ విన్నప్పుడు నేను ఏదైతే ఫీలయ్యానో అది నిజమైందనిపించింది. నేను కథ విన్నప్పుడు ఎలాగైతే ఎంజాయ్ లచేశానో దాన్ని స్క్రీన్‌పై చూసి ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. సినిమాలో పాత్రలంతా డిజైన్ చేసింది అంజిగారే. తనది అమలాపురం దగ్గర్లలోని చిన్నపల్లెటూరు అందువల్ల అక్కడి పాత్రలను సహజంగా ఉండేలా రాసుకున్నారు. నేను కూడా అదే ప్రాంతంలో పుట్టి పెరగటం వల్ల ఆయన చెప్పగానే కనెక్ట్ అయ్యాను. సాధారణంగా మనం సినిమాల గురించి మాట్లాడుకునేటప్పుడు మాట్లాడుకునేటప్పుడు మలయాళం వాళులన చాలా నేచురల్‌గా చేస్తారని అంటుంటాం. అలాంటి సినిమా మనం ఎందుకు చేయకూడదనుకున్నాను అందుకనే అంజి ఈ కథ ఫిబ్రవరిలో చెబితే ఎండాకాలంలో షూట్ చేస్తే ఎండ ఎక్కువగా ఉంటుందిన, వర్షాలు పడే వరకు.. ఆగాను.. ఆగస్ట్‌లో షూటింగ్ స్టార్ట్ చేశాం. సినిమాలో ఎండ ఉంటే అది సినిమాకు కరెక్ట్ కాదని షూటింగ్‌ను ఆపేసిన రోజులు కూడా ఉన్నాయి. చాలా ఎఫర్ట్ పెట్టి చేశాం. సినిమాలో ఎండ ఉంటే అది సినిమాకు కరెక్ట్ కాదని షూటింగ్‌ను ఆపేసిన రోజులు కూడా ఉన్నాయి. చాలా ఎఫర్ట్ పెట్టి చేశాం. సినిమా పక్కా ఎంటర్‌టైనర్. కథ కన్నా ఎంటర్‌టైన్మెంట్, గుడ్ మూమెంట్స్ అన్నీ ఉన్నాయి. అయితే ఈ రోజున్న ట్రెండ్ అవి మాత్రమే సరిపోవు. అమలాపురం వంటి ఏరియాలో సినిమాను చేసేటప్పుడు చిన్న క్లాస్ టచ్ ఉండాలని అందరం అనుకున్నాం. అందుకోసం వర్షం ఉంటే బావుంటుందని నిర్ణయించుకున్నాం. దాన్ని ఒక సబ్జెక్ట్‌గా యాడ్ చేసుకుంటూ వచ్చాం.దీని షూటింగ్‌కు కాస్తా ఎక్కువ రోజులు పట్టింది. మబ్బులో షూటింగ్ చేయాల్సి ఉంటుంది. ఎండ ఎక్కువగా ఉంటే షూటింగ్ వాయిదా వేసుకుంటూ వచ్చాం.

ఆయ్ సినిమా షోస్ పెంచాలని డిమార్ చేస్తున్నారు. మేం కూడా పెంచుతున్నాం. డిస్కషన్స్ జరుగుతున్నాయి.

నాలైఫ్‌లో గ్రేట్ రిలేషన్స్ ఉన్నాయంటే ఫ్రెండ్‌షిప్. నేను ఈ స్టేజీలో ఉన్నానంటే నా స్నేహితులే కారణం. బన్నీకాదు. చాలామంది స్నేహితులు. ఎస్‌కెఎన్. మారుతి వంటి వారున్నారు. చిన్న సినిమా తీసిపెద్ద సక్సెస్ కొట్టినప్పుడు ఈ కిక్ వేరే ఉంటుంది. నార్నే నితిన్ పెద్ద ఫ్యామిలీ నుంచి వస్తున్న హీరో. ఈ సినిమా చేయడానికి ముందు మ్యాడ్ రిలీజ్ కాలేదు. హీరోగా తను చేస్తున్నారంటే వాళ్లకు కమర్షియల్‌గా కొన్ని ఆలోచనలుంటాయని అనుకున్నాను. కానీ తనకు ఏ సినిమా వర్కవుట్ అవుతుందనే విషయం బాగా తెలుసు. గ్రౌండెడ్ పర్సన్. జడ్జ్‌మెంట్ బావుంది.

కథ, జోనర్ బట్టి సినిమా చేయాలి. సినిమా పెద్దదైనా, చిన్నదైనా రెండింటికి కష్టమొకటి. తండేల్ సినిమా షూటింగ్ జరుగుతుంది. డిసెంబర్‌లో రిలీజ్ అనుకున్నాం. తండేల్ సినిమాకు సంబంధించిన సీజీవర్క్ మీద ఫోకస్ చేయాల్సి ఉంది. అన్నీ చూసుకుని రిలీజ్ డేట్ మీద క్లారిటీ వస్తుందనుకుంటున్నాను.

# 23న 'డీమాంటీ కాలనీ 2'



బ్లాక్ బస్టర్ హారర్ థ్రిల్లర్

'డీమాంటీ కాలనీ2' ఈ నెల 23న తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సినిమా అరుల్ నిధి, ప్రియ భవానీశంకర్ జంటగా నటించారు. అన్తి జాస్కెలైనెన్, సెరింగ్ డోర్జీ, అరుణ్ పాండియన్ ఇతర పాండియన్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని జ్ఞానముత్తు పట్టరై, వైట్ నైట్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజ్‌వర్మ ఎంటర్‌టైన్‌మెంట్, శ్రీ బాలాజీ ఫిలింస్ నిర్మిస్తున్నాయి. విజయ సుబ్రహ్మణ్యం, ఆర్.సి.రాజ్‌కుమార్ నిర్మాతలు. దర్శకులు అజయ్ ఆర్ జ్ఞానముత్తు రూపొందించారు. 'డీ మాంటీ కాలనీ2' సినిమా ఈ నెల 15న తమిళంలో రిలీజై మంచి సక్సెస్ అందుకుంది.'తంగలాన్' వంటి పెద్ద సినిమాతో రిలీజై బాక్సాఫీస్ వద్ద పోటీని తట్టుకుని ప్రేక్షకాదరణ పొందుతోంది. 'డీమాంటీ కాలనీ2' తెలుగులో ఈ నెల 23న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. హారర్ థ్రిల్లర్స్‌ను బాగా ఇష్టపడే తెలుగు ప్రేక్షకులు ఈ సినిమాకు ఘన విజయాన్ని అందిస్తారని మూవీ టీమ్ ఆశిస్తోంది. ఇప్పటికే తెలుగులో రిలీజైన 'డీమాంటీ కాలనీ2' ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. థియేటర్స్‌లోనూ ఇదే రిజల్ట్‌ను ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు మేకర్స్.

నటీనటులు: అరుల్‌నిధి, ప్రియ భవానీశంకర్, అన్తి జాస్కెలైనెన్, సెరింగ్ డోర్జీ, అరుణ్‌పాండియన్, ముత్తుకుమార్, మీనాక్షి గోవింద్‌రాజన్, సర్జనోఖాలిద్, అర్చన రవిచంద్రన్.

టెక్నికల్ టీమ్: మ్యూజిక్: సామ్ సీఎస్, సినిమాటోగ్రఫీ: హరీస్‌కన్నన్, ఎడిటర్: కుమారేష్.డి, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్), ప్రొడ్యూసర్స్: బి సురేష్‌రెడ్డి, బి. మానసరెడ్డి, రచన దర్శకత్వం: అజయ్ ఆర్‌జ్ఞానముత్తు.

# సస్పెన్స్ థ్రిల్లర్ 'పార్క్' ట్రైలర్ రిలీజ్



థమన్ కుమార్, శ్వేతా దొరతి లీడ్ రోల్స్‌లో ఇ.కె.మురుగన్ దర్శకత్వంలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్'పార్క్'. ఇప్పటికే తమిళ్‌లో విడుదలైన ఈసినిమా సూపర్ హిట్ అయ్యింది. ఈ సినిమా తెలుగు రైట్స్‌ని నిర్మాత పి శ్రీనివాస్ గౌడ్ సొంతం చేసుకున్నారు. దీప ఆర్ట్స్ బ్యానర్‌పై తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త కుమారులు అనుమానాస్పదంగా హత్య గావించబడి, ఆ మృతదేహాలు గోడాన్‌లో దొరికాయి అనే వాయిస్ ఓవర్‌తో మొదలైన తెలుగు ట్రైలర్ నెక్స్ట్ ఏం జరుగుతుందనే క్యూరియాసిటీ కలిగించింది. మర్డర్ మిస్టరీ, పోలీస్ ఇన్వెస్ట్‌గేషన్, హారర్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ఆద్యంత గ్రిప్పింగ్‌గా సాగింది. యాక్టర్స్ పెర్ఫార్మెన్స్, టెర్రిఫిక్ విజువల్స్, బిజిఎం అన్నీ టాప్ క్లాస్‌లో ఉన్నాయి. ప్రస్తుతం ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ అవు తోంది. సహ నిర్మాత పి.హేమంత్ మాట్లాడుతూ, ఇదొక స్పన్ థ్రిల్లర్ మూవీ. అటు ఫ్యామిలీ ఆడియన్స్‌ని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మించాం. త్వరలోనే భారీస్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాము అని తెలిపారు. నటీనటులు:తమన్ కుమార్, శ్వేత దొర్నే, బ్లాక్ పాన్డి, క్రేన్ మనోహర్, రేఖ సురేష్, కరాటేరాజ, జయంతిమాల, రంజన్ నచియార్, యోగిరామ్, విజయ్ గణేష్. టెక్నికల్ టీం: దర్శకత్వం ఇ.కె.మురుగన్, నిర్మాత: పి.శ్రీనివాస్ గౌడ్, సహ నిర్మాత: పి.హేమంత్ సినిమాటోగ్రఫీ: పాండియన్ కుప్పన్ ఎడిటర్: గురుసూర్య. మ్యూజిక్: హమారా సివి, కొరియోగ్రఫీ: రాబర్ట్ మాస్టర్, సురేష్ సిద్ధి, ఆర్ట్: బాలాజి డి. శ్రీనివాసన్, లిరిక్స్: ఎన్.ఎ.రాస, సింగర్: సుచిత్ర, సరత్ ఎస్.మాధవ్, పద్మలత, కూ కారిక్, ఫైట్స్: ఎస్.ఆర్.హరి మురుగన్, పిఆర్వో: వంశీ శేఖర్.

# శరవేగంగా 'సర్దార్ 2' షూటింగ్



హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రస్తుతం సర్దార్ 2 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్‌గా నిర్మిస్తోంది. ఈచిత్రంలో మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్ ఫిమేల్ లీడ్స్‌గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. తాజాగా మేకర్స్ మరో క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. 'సర్దార్'లో ఆకట్టుకున్న రజిషా విజయన్ ఇప్పుడు సర్దార్ 2లో కూడా క్రూషియల్ రోల్ పోషిస్తున్నారు. మేకర్స్ ఆమె కె వెల్‌కమ్ బ్యాక్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్‌లో తెరకెక్కుతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియన్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్‌నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. ఎపి పాప్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్.లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తారాగణం: కార్తి, ఎస్ జె సూర్య, మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్.

# విడుదలకు సిద్ధం 'పొట్టేల్'


యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న 'పొట్టేల్' రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఫ్రెష్ అండ్ హానెస్ట్ నొవల్ కాన్సెప్ట్ మూవీ. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర కంపోజ్ చేసిన ఆల్బమ్ సూపర్‌హిట్ అయింది. ఇప్పటివరకూ విడుదలైన పాటలన్నీ చార్ట్ బస్టర్ అయ్యాయి. సందీప్ రెడ్డి వంగా విడుదల చేసిన టీజర్ సంచలనం సృష్టించింది. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మించిన పొట్టేల్ విడుదలకు సిద్ధమవుతోంది. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాని దసరా పర్ఫెక్ట్ రిలీజ్ టైం. దసరా తెలంగాణలో అతిపెద్ద పండుగ. సినిమాకి హాలిడేస్ అడ్వాంటేజ్ ఉంటుంది. ఈ చిత్రానికి మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్, నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్.



# సెప్టెంబర్ 7న 'భలే ఉన్నాడే'

యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్ కమింగ్ మూవీ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ భలే ఉన్నాడే రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. వినాయక చవితి సందర్భంగా సెప్టెంబర్ 7న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రాజ్ తరుణ్ లుక్ అండ్ ఎక్స్‌ప్రెషన్ చాలా ఇంట్రస్టింగ్‌గా ఉంది. ఈ చిత్రానికి సక్సెస్ ఫుల్ కంపోజర్ శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తున్నారు. నగేష్ బానెల్లా డివోపిగా పనిచేస్తున్నారు. శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్, సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్, శివ కుమార్ మచ్చ ప్రొడక్షన్ డిజైనర్. బి గోవిందరాజు, ముక్కర మురళీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. తారాగణం: రాజ్ తరుణ్, మనీషా కంద్కూర్, సంగీతం శ్రీనివాస్, అభిరామి, అమ్ము అభిరామి, లీలా శాంసన్, వీటివి గణేష్, హైపర్ ఆది, కృష్ణ భగవాన్, గోపరాజు రమణ, శ్రీకాంత్ అయ్యంగార్, రాచా రవి, సుదర్శన్, శ్రీనివాస్ వడ్లమాని, మణి చందన, పటాస్ ప్రవీణ్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: జె శివసాయి వర్ధన్, ప్రెజెంట్స్: మారుతీ టీమ్, నిర్మాత: ఎన్.వి.కిరణ్ కుమార్: బ్యానర్: రవికిరణ్ ఆర్ట్స్, డిఒపి: నగేష్ బానెల్లా, సంగీతం: శేఖర్ చంద్ర, ఎడిటర్: శ్రీకాంత్ పట్నాయక్ ఆర్. ఆర్ట్: సురేష్ భీమగాని, ప్రొడక్షన్ డిజైనర్: శివ కుమార్ మచ్చ, పిఆర్వో: వంశీ-శేఖర్.





కీర్తి సురేష్ న్యూ లుక్

# ఫ్రిజ్‌ను ఎలా వాడుతున్నారు?



**మారుతోన్న కాలానికి అనుగుణంగా మనలో** చాలామంది ఇళ్లలో ఫ్రిజ్ వాడకం పెరిగింది. తాజా పండ్లూ, కూరగాయలూ, పాలు, మిగిలిన కూరలేవైనా సరే.. మొదట వెళ్లేది ఫ్రిజ్‌లోకే కదా! ఆహారం పాడవకుండా ఉంటుందనుకుంటాం కానీ, దానివల్ల కలిగే నష్టాలూ బోలెడు.. వండిన ఆహారమైనా, వండనిదైనా సరే.. ఫ్రిజ్‌లో పెడితే అందులోని పోషకాలు ముఖ్యంగా విటమిన్-సి, బి లు నాశనమవుతాయట. చల్లని వాతావరణంలో బ్యాక్టీరియా వృద్ధిచెందే అవకాశమూ ఎక్కువే. తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిపోయి జలుబు, దగ్గు, జ్వరం..లాంటి వైరల్ వ్యాధుల బారినపడతాం. మొదట రుచిలో మార్పు కనిపిస్తుంది. ఆ తరవాత వాసన కూడా మారిపోతుంది. దీర్ఘకాలం ఇలానే తింటుంటే అనారోగ్యం పాలవుతామని చెబుతున్నారు నిపుణులు. ఎలా భద్రపరచామనననదీ ముఖ్యమే.. నిజానికి ఒక్కో ఆహార పదార్థాన్నీ ఒక్కో ఉష్ణోగ్రత వద్ద భద్రపరచాలి. వండినవీ, వండకుండా ఉన్నవీ, పాల ఉత్పత్తులు.. వంటివన్నీ వేటికవే వేరుగా ఉంచాలి. వండిన ఆహారాన్ని గ్లాస్ లేదా మెటల్ డబ్బాల్లో ఉంచడం శ్రేయస్కరం. పచ్చి కూరగాయలూ, పండ్లలో నీటిశాతం తగ్గకుండా జాగ్రత్తపడాలి. ఎక్కువగా ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం తినే వాళ్లు తరచూ అనారోగ్యాలకూ గురవుతున్నారట. కమర్షియల్ కంటే ఇంట్లో రిఫ్రిజిరేటర్ వల్ల ఆహారం కలుషితం అయ్యే అవకాశాలు మూడురెట్లు అధికంగా ఉన్నాయని పరిశోధనలూ చెబుతున్నాయి. కాబట్టి, ఫ్రిజ్‌లోని ఆహారానికి సరిగా మూతలు పెట్టడంతోపాటు ఎక్కువరోజులు ఆహారం నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఫ్రిజ్‌ను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి. డైరీ ఉత్పత్తులూ, వండిన ఆహారం, వండని కూరగాయలూ, పండ్లూ వంటి వాటిని విడివిడిగా సర్దుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఫ్రిజ్‌లో అవసరమునననవీ, లేనివీ పెట్టేసి నింపేయ కూడదు. దానివల్ల పోషక విలువలు తగ్గిపోవడమే కాక, నాణ్యతా తగ్గుతుంది. కాబట్టి, అవసరమై నంత మేరకే వండుకోవడం అలవాటు చేసుకోవాలి. ఒక్కోసారి మిగిలినా, వెంటనే తినడానికి ప్రయత్నించాలి. అప్పుడే

# ఎర్రకోటలో తెలుగు మహిళలు

ఊరి బాగుకోసం, జిల్లా అభివృద్ధి కోసం, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించారు. సొంత డబ్బునీ ఖర్చుపెట్టారు. అందుకే ఈ రోజున ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ప్రధాని ఎగరవేయడం మనమంతా టివిల్లో చూసి ఆనందిస్తే.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ మహిళలు నేరుగా పాల్గొనే అరుదైన గౌరవాన్ని అందుకున్నారు.

**మన్యం మెచ్చిన సర్పంచ్..!** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు సమీపంలో ఉంది మినుములూరు పంచాయతీ. 2021 ఫిబ్రవరిలో లంకెలి చిట్టెమ్మ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అప్పటికి కొవిడ్ భయం ఇంకా తగ్గలేదు. దీంతో చిట్టెమ్మ సొంత డబ్బులతోనూ, మన్యంలో సేవలందిస్తున్న ఏకలవ్య ఫౌండేషన్' సహకారంతోనూ 10 టన్నుల నిత్యావసర సరకులు అందజేశారు. ఆ సంస్థ సహకారంతోనే 350 మంది రైతులతో పాడేరు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసి అన్నదాతలకు అండగా నిలిచారు. గ్రామంలో 10 కంప్యూటర్లను ఏర్పాటు చేసి స్థానిక యువతకు శిక్షణ ఇప్పించారు. దాతల



సహాయంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు సదుపాయాలు కల్పించారు. రైతులకు విత్తనాలు, మొక్కలు పంచిపెట్టారు. మహిళలకు కుట్టు మిషన్లపై శిక్షణ ఇప్పించారు. చిట్టెమ్మ పట్టుదల కృషిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల నక్రితం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ అవార్డును రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. రాష్ట్ర ప్రభుత్వం మినుములూరును ఉత్తమ పంచాయతీగా గుర్తించింది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరవ్వాల్సిందిగా పిలుపు రావడం చిట్టెమ్మను ఆనందంలో మునిగి తేలేలా చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ముగ్గురు సర్పంచులకు ఈ గౌరవం దక్కగా ఉత్తరాంధ్ర నుంచి చిట్టెమ్మకు ఈ అవకాశం దక్కింది.

**నమ్మకాన్ని నిలబెడతాను..** చదువుకున్నా.. ఉద్యోగం వైపు కాకుండా, గ్రామాభివృద్ధికి అడుగులు వేశారు కవిత. ఈమె అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం మండలం, గోళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్. ఎంఎ తెలుగు పూర్తిచేశారు. భర్త బొజ్జన్న వ్యవసాయం చేస్తారు. 2021లో



సర్పంచ్‌గా గెలుపొందిన కవిత, గ్రామంలో సొంత నిధులతో బోరు మోటర్లు, పైప్‌లైన్ల లీకేజీల మరమ్మతులు, పారిశుధ్య పనులను చేయించారు. కేరళలో 2022 జులైలో దేశ స్థాయిలో జరిగిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కార్యక్రమానికి గోళ్ల పంచాయతీ కార్యదర్శి హేమలత హాజరయ్యారు. 2022-23 సంవత్సరంలో ఉత్తమ పంచాయతీగానూ ఈ గ్రామం ఎంపికైంది. అంతేకాదు, కేంద్ర ప్రభుత్వం రూ.50వేలు నగదు బహుమతినీ అందించింది. ఈ నెల 15న న్యూఢిల్లీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కవిత 20 నెలల బిడ్డ రుద్వీన్‌తో సహా పాల్గొన్నారు. సర్పంచ్‌గా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నాను. ఈ ఆహ్వానం రావడం ఎంతో సంతోషంగా ఉంది అంటున్నారు. 34 ఏళ్ల కవిత.

**చిన్ననాటి కోరిక.....**
విశాఖకు చెందిన వడిసెల లిఖిత సెయింట్ జోసఫ్



కళాశాలలో బిఎ చివరి ఏడాది చదువుతోంది. అమ్మ భాగ్యలక్ష్మి, నాన్న ఉమామహేశ్వర కొండలరావు కారు డ్రైవర్. తాతయ్య ప్రొఫెసర్ బి.ప్రసాదరావు ప్రోత్సాహంతో పాఠశాల స్థాయి నుంచి చదువుతో పాటు సామాజిక, సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉండేది. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్‌వైకెఎస్) ఆధ్వర్యంలో ర్యాలీలు, తీరప్రాంత పరిశుభ్రతతో పాటు నేవీ, ఇతర మారథాన్‌లలో వలంటీర్‌గా ఉండేది. ఇటీవల విశాఖలో నిర్వహించిన జిల్లా యూత్ పార్లమెంట్‌లో తొలి స్థానంలో నిలిచింది. రాష్ట్రస్థాయిలో విశాఖ తరఫున పాల్గొని మేకిన్ ఇండియా.. విశ్వగురు అనే అంశంపై మాట్లాడి అందరి ప్రశంసలు పొందింది లిఖిత. చిన్నప్పటి నుంచీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలనే కోరిక ఉండేది. ఎన్‌వైకెఎస్ ద్వారా మైభారత్ పోర్టల్ లో నమోదు చేసుకున్నా. అనూహ్యగా స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక అతిథిగా ఆహ్వానం అందింది. వేడుకల్లో నేరుగా పాల్గొంటానని ఎప్పుడూ ఊహించ లేదు. చాలా సంతోషంగా ఉంది అంటోంది 20 ఏళ్ల లిఖిత.

**మాకు దక్కిన గౌరవం...**



దేశరాజధాని ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్యవేడుకలకు పంచాయతీరాజ్ విభాగం నుంచి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనిక్రిస్టినా పాల్గొన్నారు. గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా పలు అభివృద్ధి పనులు చేపట్టాం. గత రెండేళ్లుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివే విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పేరుతో అన్ని పాఠ్యాంశాలకు సంబంధించిన కీలకమైన అంశాలతో తయారు చేసిన పుస్తకాల్ని జడ్పీ నిధుల ద్వారా అందించి విద్యాభివృద్ధికి తోడ్పడ్డాం. ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో జిల్లా పరిషత్ ఆస్తులు, భూములు అన్యాక్రాంతమైన వాటిని స్వాధీనం చేసు కోవడంతో పాటు రక్షణ చర్యలు చేపట్టాం. ఇలా పల్లెప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపట్టడంతో రాష్ట్రంలో మాకు అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లాలో జరిగే కార్యక్రమంలో మాట్లాడే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా అంటున్నారు హెనిక్రిస్టినా.

**మారుమూల ఉన్నా గుర్తించారు...**



గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరగడం, వ్యవసాయ కుటుంబం కావడంతో చిన్నప్పటి నుంచి స్థానిక, రైతు సమస్యలపై అవగాహన పెంచుకున్నారు పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం ఎంపిపి వీరవల్లి దుర్గాభవానీ. అమ్మాయిలకు చదువు ఎందుకనే సమయంలోనూ తన తల్లిదండ్రులు ఆమెను బిఎ వరకు చదివించారు. పెళ్లయిన తర్వాత భర్త వీరవల్లి చంద్రశేఖర్ తోడ్పాటుతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మండలంలో చెరువుల తవ్వకం, పూడికలు తీయించడం, పైపులైను ద్వారా మంచినీటిని అందించారు. మండలంలో ఆయా గ్రామాల్లో అక్షరాస్యత, పరిశుభ్రత, మద్యపాన నిషేధం, మౌలిక వసతుల కల్పన కోసం కృషిచేశారు. ఎక్కడో మారుమూల గ్రామమైన తోలేరు నుంచి నన్ను ఎంపిక చేయడం చాలా ఆనందంగా ఉంది అంటున్నారు దుర్గాభవానీ. □

# కుర్తీపై పూల అందం



సీజన్‌ని బట్టి సౌకర్యవంతమైన దుస్తుల్ని ఎంచుకుంటాం. వాటికి అనుగుణంగానే ట్రెండ్‌లూ పుట్టుకొచ్చేస్తాయి. మొన్నటివరకూ జర్దోసీ మెరుపులు జిగేల్ మంటే, ఆపై సీక్వెన్‌లు సందడి చేశాయి. ఇప్పుడు ఫ్లోరల్ ప్రింట్ల వంతు వచ్చేసింది. అలాగని పూల ఫ్యాషన్ కొత్తది కాకపోయినా బ్లూమింగ్ ప్రింట్స్ అంటూ వచ్చిన ఈ ఫ్లోరల్ డ్రెస్‌లు మాత్రం యువతరం మనసు దోచేస్తున్నాయి. కుర్తీలు, కో ఆర్డ్‌సెట్స్.. ఇలా అమ్మాయిలు ధరించే ప్రతి డ్రెస్‌పైనా కనిపిస్తున్నాయి. అలాగని, దుస్తులపై అక్కడకనచిన్నచిన్నగా ఈ పూలు కనిపిస్తాయనుకుంటే పొరపాటే. ఆర్టిస్టుల ఆబ్‌స్ట్రాక్ట్ ఫ్లోరల్ పెయింట్‌ని తలపిస్తూ పెద్ద పెద్ద పూలతో కనికట్టు చేస్తున్నాయని.. పూలంటే అమితంగా ఇష్టపడే అమ్మాయిలను కట్టిపారేస్తున్నాయి. మీకూ నచ్చాయి కదూ!







**చెలి చిట్కా**

✦ మిక్సీలో ఎండుద్రాక్ష వేసేటపుడు కొద్దిగా నిమ్మరసం కలిపితే ద్రాక్షలు బ్లేడ్‌కు అంటుకోకుండా వుంటాయి.

✦. కొత్తిమీర పొడికి కొద్దిగా ఉప్పు నిల్వవుంచితే ఎక్కువకాలం తాజాగా వుంటుంది.

✦ ఆమ్లేట్ లావుగా రావాలంటే సొన గిలకొట్టాక కొద్దిగా నీరు కలపాలి. □

**ఆరోగ్య భాగ్యం**

# జీర్ణక్రియ మందగించడం




డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

జీర్ణక్రియ ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఆహారం సరిగా జీర్ణం కాక, జీర్ణశక్తి పూర్తిగా తగ్గిపోవడాన్ని జీర్ణక్రియ మందగించడం అంటారు.

**కారణాలు :** అధిక ఆహారం, ఒకే రకమైన ఆహారం తీసుకోవడం, రుచి లేదని తినకపోవడం, టైమ్ ప్రకారం తినకపోవడం పనిలో పడి గబగబ తినడం, సరిగా నమలకపోవడం, కార్బోహైడ్రేట్స్, జింక్‌ఫుడ్, షుగర్, ఉప్పు, మసాలాలు ఎక్కువగా తినడం, హానికరమైన అలవాట్లు, చెడిపోయిన ఆహారాన్ని తినడం, నీళ్ళు సరిగా త్రాగకపోవడం, వత్తిడి, నిద్రలేమి, జీర్ణకోశ ఎంజైమ్స్ లోపం వల్ల, జఠర రసం ఉత్పత్తి ఎక్కువైనా, పండ్లు, కూరగాయలు తినకపోవడం, ఇన్ఫెక్షన్స్, కేన్సర్స్, ఇరిటబుల్ బవల్‌డిసీజ్, సీలియాక్ డిసీజ్ వంటి జీర్ణకోశ వ్యాధులున్న, ప్రేవుల్లో గట్ బ్యాకీరియా సరిగా లేకపోయిన, జీర్ణకోశంలోని జిగురు పొరల సామర్థ్యం లేకపోయిన, తగ్గిన, డైజేషన్ తగ్గి అనేక జీర్ణకోశ సమస్యలు ఉత్పన్నమవుతాయి.

**లక్షణాలు :** కడుపు త్వరగా నిండిపోతుంది. తిన్న తర్వాత పొట్ట ఉబ్బరం, గ్యాస్ ట్రబుల్, అనీజీగా ఉండడం, వికారం, వాంతులు ఎసిడిటీ, ఆసిడ్ రిఫ్లెక్స్, తిన్న ఆహారం తిన్నట్లే మలంలో రావడం మలం జిడ్డుగా, బంకగా, లూజ్‌గా కావడం, మలబద్ధకం వంటి జీర్ణ కోశ వ్యాధులు వస్తాయి, ఐరన్, జింక్, మెగ్నీషియం, బి కాంప్లెక్స్ లోపం ఏర్పడుతుంది. చర్మంపై మంట ఇరిటేషన్, దద్దుర్లు, దురదలు వంటి ఎలర్జీలు ఏర్పడతాయి. ఫుడ్ ఎలర్జీ, నీరసం, అలసట నిద్ర పట్టకపోవడం, మైగ్రేజ్ తలనొప్పి, బరువు పెరగడం లేదా తగ్గడం, రోగ నిరోధక శక్తి తగ్గడం, మూడ్ ఛేంజ్స్, నోరు దుర్వాసన, శరీరం నుండి చెడు వాసన రావడం, రుమాటాయిడ్ ఆర్థ్రయిటిస్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులు సంభవిస్తాయి. ఏదైనా ఆహారాన్ని ఎక్కువగా తినాలనిపించడం, అజీర్తి, పుల్లటి త్రేన్పులు, అపాన వాయువు లెక్కువగా పోవడం వంటి అనేక లక్షణాలు ఆహారం సరిగాఅరగకపోవడం వల్ల వస్తాయి.

**జాగ్రత్తలు :** ✦ సాధారణంగా శీతాకాలంలో, వర్షా కాలంలో జీర్ణక్రియ కొంత మందగిస్తుంది. కాబట్టి ఆయా సీజన్‌ల్లో దొరికే పండ్లు, కూరగాయల్ని తీసుకోవాలి.



✦. ఎడమ వైపు పడుకోవడం వల్ల జీర్ణమైన ఆహారం చిన్న ప్రేగు నుండి పెద్ద ప్రేగుకు గురుత్వాకర్షణ శక్తి వల్ల సులభంగా కదులుతుంది. కడుపు ఎడమవైపే ఉండడం వల్ల వత్తిడి పెరిగి త్వరగా జీర్ణం కావడానికి అవకాశముంది.

✦ ఎక్కువగా పెయిన్ కిల్లర్స్, ఆంటి బయాటిక్స్ మందులు వాడరాదు.

✦ భోజనానికి మధ్య ఎక్కువ, తక్కువ సమయం ఉండరాదు.

✦. భోజనం చేసిన తర్వాత స్నానం చేయరాదు. □

# పదవవాడు



పూర్వకాలంలో ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతానికి వెళ్లాలంటే చక్కటి రహదారులుకాని, వాహనాలు కానీ ఉండేవి కావు. చాలా కొద్దిమంది ధనవంతులు రథాలు, బండ్లు కలిగి ఉండేవారు. అటువంటి రోజులల్లో ఒక అరణ్యంలో పదిమంది ప్రయాణికులు వెళుతున్నారట. వారు కొంతదూరం ప్రయాణం చేసిన తరువాత వారికి ఒక నది అడ్డంగా వచ్చింది. వారిలో ఏ ఒక్కరికి కూడా ఈతరాదు. అందరు ఆ భగవంతుని మీద భారం వేసి జాగ్రత్తగా నదిని దాటాలని నిర్ణయించుకున్నారు. ఒకరి చేయి ఒకరు పట్టుకొని లోతయిన నదిని దాటారు. అవతలి తీరం చేరగానే అందరికి ప్రాణం లేచివచ్చినట్లు అయ్యింది. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే తాము పదిమంది క్షేమంగా చేరామా లేక ఎవరైనా నదిలో మునిగి పోయారా, అని అనుకొని అందులో వారిని అందరిని లెక్కించమని చెప్పారు. అతను లెక్కించి తొమ్మిది మందే ఉన్నారు అని చెప్పాడు. అప్పుడు ఇంకొకడు లెక్కించాడు అతనికి తొమ్మిది మందే వచ్చారు. అట్లా ప్రతి ఒక్కరు లెక్కించారు. కానీ పదవవాని జాడ తెలియలేదు. అప్పుడు అందరు కలిసి తమలో ఒకడు నదిలో మునిగినట్లు నిర్ధారణ చేసుకొని ఏడవటం మొదలు పెట్టారు. ఆ సమయంలో నది ఒడ్డున వెళుతున్న ఒక బాటసారి వారిని చూసి విషయం కనుక్కొని తన ముందు మళ్లీ లెక్కించమని అన్నాడు అందులో ఒకడు తిరిగి లెక్కించి తొమ్మిదిమందే అని తేల్చాడు. విషయం తెలుసుకున్న ఆయన ఈ సారి మీరంతా వరుసలో ఉండండి నేను లెక్కిస్తాను అని చెప్పి గణిస్తే పదిమంది తేలారు. అప్పుడు వారంతా సంతోషించి తమకు ఒకడు తక్కువ ఎందుకు వస్తున్నాడు అని అడిగారు. నాయనలారా మీలో లెక్కించే వాడు తనను తాను లెక్కించుకోలేదు అందుకే ఒకడు తగ్గాడు అని చెప్పి వారికి వివరణ ఇచ్చాడు.

సరిగ్గా ఈ కథలోలాసే మనంకూడా పదవ వాడిని తెలుసుకోవటం లేదు. ఎంతసేపు బయట తొమ్మిది మందిని లెక్కిస్తూ పదవ వానిని లెక్కించకుండా పదవవాడు దొరకటం లేదని బాధపడుతున్నాము. నిజానికి ఆ పదవవాడిని నేనే అనే ఎరుక కలగటమే వేదాంత రహస్యంగా మనకు మన అద్వైత గురువుగారు శ్రీ ఆదిశంకరాచార్యులవాడు వారి అనేక గ్రంధాలద్వారా తెలియ చేశారు. మనం మనలో వున్న భగవంతుని తెలుసుకోక బయట గుడులలో గోపురాలతో వెతుకుతూ అజ్ఞానంలో జీవనాన్ని సాగిస్తున్నాము. క్షేత్రాలు, తీర్థాలు, కేవలం నీకు తాత్కాలిక మానసిక ఆనందాన్ని ఇచ్చే సాధనాలు మాత్రమే. నిజానికి శాశ్వత ఆనందం కేవలం తనలోని పదవవాడని తెలుసుకున్నప్పుడు మాత్రమే కలుగుతుంది.

పై కథలో ఒడ్డున ఉండి వాళ్లను లెక్కించినవాడు ఎవడో కాదు అతనే సత్గురువు. ఆయన సాన్నిధ్యంలోనే మనకు సాధనకు ఊతం లభిస్తుంది. ఆది శంకరాచార్యుల వంటి సద్గురువు మనకు లభించటం మనం చేసుకున్న పూర్వ జన్మ సుకృతం. ఆచార్యుల వారి బాటలో నడుద్దాం. మన జన్మ తరింపచేసుకుందాం. దయచేసి నేనే సద్దురువును నన్ను కొలవండి. ఆరాధించండి అని ఈ రోజుల్లో అనేకమంది తారసపడుతున్నారు. వారి వెంట వెళ్లి మీ అమూల్య జీవిత కాలాన్ని, ధనాన్ని వృధా చేసుకోకండి. ముక్తికి మార్గం కేవలం అద్వైతం ఒకటే. శంకరులను మించిన గురువు లేరు. ప్రతి సాధకుడు ముందుగా శ్రీకృష్ణ భగవానులు మనకు ఇచ్చిన అమూల్య సంపద ఐన శ్రీ భగవత్ గీతను పఠించి అర్థం చేసుకొని గృహస్థాశ్రమాన్ని చక్కగా నిర్వహించి తరువాత ఆది శంకరుల వేదాన్త గ్రంధాలను పఠించి పాఠించిన ముక్తి కలగటం తథ్యం.

**- సి. భార్గవ శర్మ**

ఆధ్యాత్మికం

# రోజ్ కోకోనట్ బర్ఫీ



కావలసినవి : కొబ్బరి తురుము-3 కప్పులు, పంచదార-2 కప్పులు, పాలు-అర కప్పు, పాలపొడి-అర కప్పు, రోజ్ సిరప్-పావు కప్పు, నెయ్యి 2 చెంచాలు, యాలకుల పొడి-అర చెంచా, డ్రైఫ్రూట్స్ పలుకులు- చారెడు.

**తయారీ :** కొబ్బరి తురుమును ఒక పాత్రలోకి తీసుకుని పాలు, రోజ్ సిరప్‌లు వేసి బాగా కలపాలి. చివరోల్ల నెయ్యి యాలకుల పొడి వేసి మరోసారి కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పల్లెంలో వేసి సమంగా సర్ది, డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లాలి. కొంచెం అదిమినట్లు చేసి, ఫ్రిజ్‌లో ఉంచాలి. ఓ అరగంట తర్వాత ముక్కలుగా కట్‌చేసుకోవాలి. ఇలా సులువుగా తయారైపోతుందన్నమాట రోజ్ కోకోనట్ బర్ఫీ. □

# ఈ పెరటి తోటలు ప్రత్యేకం !



బాల్కనీలోనో, పెరట్లోనో కాస్తంత చోటుంది కదా.. నాలుగు పూల మొక్కలో, పండ్ల మొక్కలో పెంచేద్దాం.. అనుకోవడం పాత ట్రెండ్. మహిళల ఆలోచనలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. తాము చేసే పని ఇతరులకన్నా భిన్నంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే పెరటి తోటల పెంపకంలో రకరకాల కాన్సెప్టులూ వచ్చేశాయి. ఒకసారి వాటిని చూసేయండి.

**సలాడ్ గార్డెన్:** మనమంతా కాయగూరలను సలాడ్‌లుగా చేసుకుని తింటాం కదా. అందులో ఎక్కువగా ఉపయోగించే ముల్లంగి, చెర్రీ టమాటా, పాలకూర, క్యారెట్, కీరదోస వంటివి ఒకేచోట పెంచేస్తారు. ఇక వాటి కోసం వెదుక్కునే పని ఉండదన్నమాట.

**హెర్బల్ గార్డెన్:** ఔషధ గుణాలునన మొక్కలనీనన ఒకే వేదికపై పెంచడం కొత్త ట్రెండ్. తులసి, అరిగానో, వాము, పుదీనా, మెంతులు, రోజ్‌మెరీ వంటివన్నీ పెరట్లో పెంచేస్తున్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఏవైనా వచ్చాయనుకోండి పెరట్లోని మొక్కలను ఉపయోగించి చిట్కాలు పాటిస్తే చాలు. ఇంకా వంటల్లోనూ వాటిని వాడుకోవచ్చు.

**సాస్ గార్డెన్:** రకరకాల సాస్‌లు, సూప్‌లలో సాధారణంగా వాడే పదార్థాలను పెరట్లోనే పండించేస్తున్నారు. బుష్ టమాటా, తులసి, ఉల్లి, అరిగానో వంటివి ఈ గార్డెన్ ఉంటాయి.

**ఎడిబుల్ ఫ్లవర్ గార్డెన్ :** కొన్ని పువ్వులు ఇంటికి అందాన్నే కాదు.. ఒంటికి ఆరోగ్యాన్నీ ఇస్తాయి. అలాంటి పూల మొక్కలను ఒకే తోటలో పెంచేస్తే.. కాలెండ్యులా, నాస్టూరియం వంటి పూల మొక్కలు ఈ జాబితాలో ఉన్నాయి. □

# పారా ఒలింపిక్స్‌కు సన్నాహాలు



## 28 నుండి ఆటలు ప్రారంభం

### భారత్ నుండి 84 మంది అథ్లెట్లు

**న్యూఢిల్లీ:** పారిస్ వేదికగా పారా ఒలింపిక్స్ కోసం సన్నాహాలు జోరందుకున్నాయి. ఈ నెల 28వ తేదీ నుండి ఈ క్రీడలు ప్రారంభమై సెప్టెంబరు 8వ తేదీ వరకూ జరగనున్నాయి. ఇక ఈ ఒలింపిక్స్ కోసం భారత్ నుండి 84 మంది అథ్లెట్లు పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో పారా ఒలింపిక్స్ కోసం భారత్ అథ్లెట్లు సిద్ధమవుతున్నారు. గత టోక్యో పారా ఒలింపిక్స్‌లో 54 మంది భారత్ నుండి బరిలోకి దిగగా, అందులో 5 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్యాలు వచ్చాయి. మొత్తం 19 పతకాలతో 24వ స్థానంలో నిలిచింది. ఈ సారి మరిన్ని పతకాలు లక్ష్య సాధన దిశగా భారత్ అథ్లెట్లు బరిలోకి దిగనున్నాయి. ఈ క్రమంలో ఈ క్రీడల ఓపెనింగ్ ఈవెంట్‌కు భారత్ తరపున పతాకధారులుగా భాగ్యశ్రీ జాధవ్, సుమిత్ అంతిల్‌ను ఒలింపిక్ సంఘం ఎంపిక చేసింది.

**అథ్లెటిక్స్‌లో:** దీప్తి జీవాంజి, శైలేష్ కుమార్, సుమిత్ అంతిల్, సందీప్, అజిత్ సింగ్, సుందర్ సింగ్, గుర్జార్, రింకు, నవ్‌దీప్, యోగేశ్ కథునియా, ధరంబీర్, అమిత్ కుమార్, రామ్‌పాల్, మరియప్పన్ తంగవేలు, నిషాద్ కుమార్, రొంగలి రవి, శరద్ కుమార్, సచిన్ సర్జేరావు జలారి, ప్రవీణ్‌కుమార్, మహమ్మద్ యాసెర్, రోహిత్ కుమార్, ప్రీతిపాల్, భాగ్యశ్రీ మాధవ్‌రావు జాదవ్, మను, సందీప్ సంజయ్ గుర్జార్, అరవింద్, దీపేశ్ కుమార్, ప్రవీణ్‌కుమార్, దిలీప్ మహాదుగవిట్, సోమన్ రానా, హొకటో సేమ, సాక్షి కసానా, కరమ్ జ్యోతి, రక్షిత రాజు, అమిషా రావత్, భవనాబెన్, సిమ్రన్, కంచన్ లఖాని ఉన్నారు.
**ఆర్చరీ:** రాకేశ్ కుమార్, శ్యామ్ సుందర్ స్వామి, హర్విందర్‌సింగ్, పూజ, సరిత, షీతల్ దేవి,
**బ్యాడ్మింటన్:** మనోజ్ సర్కార్, కృష్ణ నగర్, నిదీశ్‌కుమార్, శివరాజన్ సొలైమలై, సుహాస్ యతి రాజ్, సుకాంత్ కాదమ్, తరుణ్ మానసి జోషి, మన్‌దీప్ కౌర్, పాక్ కోహ్లీ, మనీషా రామదాస్, తులసిమతి, మురుగేశన్, నిత్యశ్రీ శివన్,
**కనావో:** ప్రాచీ యాదవ్, యశ్ కుమార్, పూజా ఝా,
**సైక్లింగ్:** జ్యోతి గడేరియా, అర్షద్ షైక్,
**బ్లైండ్ జూడో :** కోకిలా, కపిల్ పర్మార్,
**రోయింగ్:** కొంగనపల్లె నారాయణ, అనిత,
**షూటింగ్:** శ్రీహర్ష దేవరద్ది రామకృష్ణ, అమిత్ అహ్మద్ భట్, సిద్ధార్ద్ బాబు, అవని లేఖర, మోనా అగర్వాల్, మనీశ్ సర్వాల్, రుబినా ఫ్రాన్సిస్, రుద్రాంక్ష్ ఖండేల్‌వాల్, స్వరూప్ మహవీర్, నిహాల్ సింగ్,
**స్విమ్మింగ్:** సుయాశ్ నారాయణ్ జాదవ్,
**టేబుల్ టెన్నిస్:** సోనాల్ బెన్ పటేల్, భవినాబెన్ పటేల్



# కాసులు కురిపిస్తున్న కబడ్డీ ఆటగాళ్ల వేలం

### రూ.2.15 కోట్లకు తన్వర్‌ను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీ

**న్యూఢిల్లీ:** కబడ్డీ ఆటగాళ్ల వేలం కాసులు కురిపిస్తోంది. కోట్ల రూపాయలు వెచ్చించి ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) ఆటగాళ్ల వేలంలో కోట్ల రూపాయల కూత కూసింది. దీంతో కబడ్డీ ప్లేయర్ల రాత కూడా రానురాను మారుతోంది. ప్రో కబడ్డీ లీగ్ 11వ సీజన్ నిమిత్తం ఆటగాళ్ల వేలం ప్రక్రియ మొదలయ్యింది. తొలి రోజు ఎ, బి కేటగిరీలకు చెందిన ఆటగాళ్ల వేలం నిర్వహించగా, రాజస్థాన్‌కు చెందిన సచిన్ తన్వర్‌పై ఫ్రాంచైజీలు రెండు కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసేందుకు పోటీ పడ్డాయి. చివరకు తమిళ్ తలైవాస్ అనే ఫ్రాంచైజీ ఈ రెయిడర్‌పై 2.15 కోట్ల రూపాయలు కురిపించి మరీ కైవసం చేసుకుంది. గత సీజన్‌లో పట్నా పైరేట్స్ ఫ్రాంచైజీ తరపున కూత పెట్టిన తన్వర్ అంతకు ముందు గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. తన్వర్ భారత్ జట్టులో కీలక సభ్యుడుగా ఉన్నాడు గత ఏడాది హాంగ్జూలో జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన విజేత జట్టులో సభ్యుడుగా ఉన్నాడు. ఇతనితో పాటు ఎ కేటగిరిలో ఉన్న మరో స్టార్ కబడ్డీ ప్లేయర్, ఇరానియన్ ఆల్ రౌండర్ మొహ్మద్ రెజా కోసం ఫ్రాంచైజీలు ఎగబడి వేలం పాట పాడాయి. దీంతో చివరకు అతడిని 2.07 కోట్ల రూపాయలకు హరియాణా స్టీలర్స్ ఫ్రాంచైజీ చేజిక్కించుకుంది. తొలి రోజు వేలంలో రెండు కేటగిరీల్లో కలిపి 8 మంది ఆటగాళ్లు కోటి రూపాయలకు పైగా ధర పలికారు. రెయిడర్లు గుమన్ సింగ్‌ను 1.97 కోట్ల రూపాయలకు గుజరాత్ జెయింట్స్, మణీందర్ సింగ్‌ను 1.15 కోట్ల రూపాయలకు బెంగాల్ వారియర్స్, అజింక్యా అశోక్‌ను 1.10 కోట్ల రూపాయలకు బెంగుళూరు బుల్స్, ఆల్ రౌండర్లు పవన్ కుమార్ సెహ్రావత్ 1.72 కోట్ల రూపాయలకు తెలుగు టైటాన్స్, భరత్‌ను 1.30 కోట్ల రూపాయలకు యూపీ యోధాస్, డిఫెండర్ మలిక్ 20 లక్షల రూపాయలకు ఫ్రాంచైజీలు వేలంలో కొనుగోలు చేశాయి.

## క్రికెట్ అకాడమీ హెడ్‌గా లక్ష్మణ్ పదవీ కాలం పెంపు



**న్యూఢిల్లీ:** జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఎ) హెడ్‌గా వ్యవహరిస్తున్న భారత్ మాజీ క్రికెట్ వివిఎస్ లక్ష్మణ్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకుంది. లక్ష్మణ్ మూడేళ్ల కాంట్రాక్ట్ కాలపరిమితితో 2021లో నియమించింది. ఈ నేపథ్యంలో ఈ మూడేళ్ల పదవీ కాలం సెప్టెంబరుతో ముగియనుంది. అయితే మరో ఏడాదికాలం పాటు అతడి పదవీకాలాన్ని పొడిగించాలని భారత్ క్రికెట్ బోర్డు తీర్మానించింది. కాగా బెంగుళూరు శివార్లలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కొత్త జాతీయ క్రికెట్‌అకాడమీ 2025లో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే వాటి పనులను పర్యవేక్షిస్తున్న లక్ష్మణ్ అది పూర్తి అయ్యేంత వరకూ పద విలో కొనసాగితే మంచిదనే అభిప్రాయానికి బోర్డు వచ్చింది. కొన్నాళ్ల క్రితం వరకూ లక్ష్మణ్ క్రికెట్ అకాడమీ హెడ్ బాధ్యతల నుండి తప్పుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు విధిగా అకాడమికి హెడ్ పదవిలో మరో ఏడాది కొనసాగాల్సిన పరిస్థితి తప్పనిసరి అయింది.



# ఐపిఎల్ మార్పులు

### 84కు పెరగనున్న మ్యాచ్‌ల సంఖ్య

### 2025 సీజన్ నుండి 10 మ్యాచ్‌లు అదనం

### భారత్ క్రికెట్ బోర్డు ప్రణాళిక రెడీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) మ్యాచ్‌ల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకోనున్నాయి. అభిమానులకు మరింత కిక్కు ఇచ్చేలా మ్యాచ్‌ల సంఖ్య కూడా భారీగా పెరగనుంది. ప్రతీ సీజనుకు అదనంగా 10 మ్యాచ్‌ల చొప్పున రెండు సీజన్లకు 20 మ్యాచ్‌లను పెంచాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రతిపాదించింది. ఇందులో భాగంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజనులో గతం కంటే అదనంగా 10 మ్యాచ్‌లు, 2027లో మరో 10 మ్యాచ్‌లను పెంచాలని భావిస్తోంది. ఈ మేరకు వీటికి సంబంధించి భారత్ క్రికెట్ బోర్డు ప్రణాళికను రూపొందించింది. ఈ లెక్కన ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 టోర్నీలో మొత్తం 84 మ్యాచ్‌లు జరగనున్నాయి. వాస్తవానికి ఇప్పటి వరకూ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్లే ఆఫ్‌లతో కలిపి మొత్తం 74 మ్యాచ్‌లను నిర్వహిస్తుండేవారు. అయితే రానున్న సీజన్లలో అదనంగా మరో 10 మ్యాచ్‌లను నిర్వహించడంపై భారత్ క్రికెట్ బోర్డు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025, 2026 సీజన్లలో మొత్తంగా 84 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. అలాగే ఇండియన్ ప్రీమియర్ లీగ్-2027లో ఈమ్యాచ్‌ల సంఖ్యను 94కి పెంచనున్నారు. దీంతో 2027 సీజన్‌లో లీగ్ ఫార్మాట్‌లో టోర్నీ జరగనుంది. ప్రస్తుతం ఐపీఎల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతోంది. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్-2021లో మొత్తం 60 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో 56 లీగ్ మ్యాచ్‌లు, 4 ప్లే ఆఫ్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ సమయంలో ప్రతీ జట్టు ఇతర జట్లతో ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడింది. దీని ద్వారా, లీగ్‌లోని అన్ని జట్లు ఒకదానితో ఒకటి 2 మ్యాచ్‌ల మాదిరిగా 14 మ్యాచ్‌లు ఆడాయి.
అయితే 2022 నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఫార్మాట్ ఐపిఎల్-2025, ఐపిఎల్-2026లో కూడా కొనసాగనుంది. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్-2027 సీజన్‌ను లీగ్ ప్రాతిపదికన నిర్వహించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్లాన్ చేసింది. అంటే అన్ని జట్లు ఒకదానితో ఒకటి రెండు మ్యాచ్‌లు ఆడతాయి. దీని ద్వారా లీగ్ దశలోనే 90 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రస్తుతం మ్యాచ్‌ల సంఖ్యను పెంచడంపై భారత్ క్రికెట్ బోర్డు చర్చలు జరుపుతుండగా, త్వరలో దీనిపై తుది నిర్ణయం వెలువడే అవకాశాం ఉంది. అయితే రానున్న సీజన్లలో ప్లే ఆఫ్స్ విధానంలో ఎలాంటి మార్పు ఉండదు. ప్రస్తుతం తొలి క్వాలిఫయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్, రెండో క్వాలిఫయర్ మ్యాచ్, ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తోంది. వచ్చే సీజనుల్లో వీటిలో మార్పులు చోటుచేసుకోనున్నాయి.

## ఆల్‌టైమ్ భారత్ టీమ్‌లో ధోనీకి నో ప్లేస్



### 11 మంది ప్లేయర్లతో దినేశ్ కార్తీక్ జట్టు

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తీక్ తన ఆల్‌టైమ్ భారత్ జట్టును ప్రకటించాడు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్ని ఫార్మాట్లలో కలిపి దినేశ్ 11 మంది ప్లేయర్లతో తన జట్టును వెల్లడించాడు. అయితే ఈజట్టులో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి మాత్రం చోటు దక్కకపోవడం గమనార్హం. కాగా ప్రస్తుతం ఉన్న టీమిండియా సీనియర్ జట్టులోంచి మాత్రం ఐదుగురు ప్లేయర్లను ఎంపిక చేశాడు. అలాగే 12వ ఆటగాడిగా స్పిన్ దిగ్గజం హర్భజన్‌ను తీసుకున్నాడు. కానీ కెప్టెన్, వికెట్ కీపర్ ఎవర్నది మాత్రం ప్రస్తావించలేదు. ఓపెనర్లుగా వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్‌శర్మ ఆతర్వాత వరుసగా రాహుల్ ద్రవిడ్, సచిన్ తెండుల్కర్, విరాట్ కోహ్లీని ఎంచుకున్నాడు. యువరాజ్ సింగ్, రవీంద్ర జడేజాకు ఆల్ రౌండర్లుగా జట్టులో స్థానం కల్పించాడు. స్పిన్నర్లుగా రవిచంద్రన్ అశ్విన్, అనిల్ కుంబ్లేను ఎంచుకోగా, పేసర్లుగా జస్ప్రిత్ బుమ్రా, జహీర్ ఖాన్ ఉన్నారు. దినేశ్ కార్తీక్ ఆల్‌టైమ్ ఎలెవన్ టీమ్‌లో వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, సచిన తెండుల్కర్, విరాట్ కోహ్లీ, యువరాజ్ సింగ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అనిల్ కుంబ్లే, జస్ప్రిత్ బుక్రమా, జహీర్‌ఖాన్ ఉండగా, 12వ ప్లేయర్‌గా హర్భజన్ సింగ్ ఉన్నాడు.

# రూ.7 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద జంప్

**ముంబై, ఆగస్టు 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీఉల పరుగులు పెట్టాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు మాంద్యం భయాలను పారదోలింది. ఇది ప్రపంచ మార్కెట్లలో పాజిటివ్ సంకేతానికి కారణమైంది. దీంతో ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1400 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ మళ్లీ 24,500 ఎగువన స్థిరపడింది. ఒక్క సెషన్‌లో ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్ల మేర పెరిగింది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.444.3 లక్షల కోట్ల నుంచి రూ.451 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 79,754.85 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల జోరు కొనసాగింది. దీంతో ఇంట్రాడేలో 80,518.21పాయింట్ల వద్ద గరిష్టానికి చేరగా, చివరికి 1331 పాయింట్ల లాభంతో 80,436.84 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 397 పాయింట్ల లాభంతో 24,541 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంఒల రూపాయి విలువ రూ.83.80 వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, టాటామోటార్స్, మహీంద్రాఅండ్‌మహీంద్రా, టిసిఎస్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు లాభపడ్డాయి. సన్‌ఫార్మా ఒక్కటే స్వల్పంగా నష్టపోవడం విశేషం. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.78 వద్ద, బంగారం ఔన్సు 2,502 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.


భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


## స్వల్పంగా తగ్గిన వంట నూనెల దిగుమతి..

**ముంబై, ఆగస్టు 16:** దేశంలో వంట నూనెల దిగుమతి స్వల్పంగా తగ్గింది. ఇండస్ట్రీ బాడీ సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇఎ) ప్రకారం అక్టోబర్‌తో ముగిసిన 2023-24 మార్కెటింగ్ సంవత్సరంలో మొదటి తొమ్మిదినెలల్లో భారత దేశ వంట నూనెల దిగుమతులు స్వల్పంగా 1.6శాతంతగ్గి 119.35 లక్షల టన్నులకు చేరుకున్నాయి. నవంబర్ 2023- జులై 2024 కాలంలో వంటనూనెల దిగుమతులు 1,19,35,227 టన్నులుగా ఉన్నాయి. అదే 2022-23 మార్కెటింగ్ సంవత్సరంలో 1,21,22,711 టన్నులుగా ఉన్నాయి. వంట నూనెల మార్కెటింగ్ సంవత్సరం నవంబర్ నుంచి అక్టోబర్ వరకు ఉంటుంది. భారతదేశ వంటనూనెల డిమాండ్‌లో 50శాతానికిపైగా దిగుమతుల ద్వారానే సమకూరుతోంది. ఎస్ఇఎ డేటా ప్రకారం నాన్-ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతులు 1,32,242 టన్నుల నుంచి 1,88,955 టన్నులకు పెరిగాయి. ప్రస్తుత సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో కూరగాయల నూనెల మొత్తం దిగుమతి 121.24 లక్షల టన్నులుగా ఉంది. ఇది క్రితం సంవత్సరంతో పోలిస్తే 122.55 లక్షల టన్నులతో పోలిస్తే ఒకశాతం తగ్గింది. 2023-24 చమురు సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో ఇండియా 15,18,671 టన్నుల శుద్ధి చేసిన తినదగిన నూనెను దిగుమతి చేసుకుంది. అంతకుముందు ఇదే కాలంలో దిగుమతి చేసుకున్న 16,40,960 టన్నులతో పోలిస్తే ఇది 7శాతం తగ్గిందని ఇండస్ట్రీ బాడీ సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్‌ఇండియా తెలిపింది. ముడి ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతులు ఒకశాతం తగ్గి 1,04,81,751టన్నులనుంచి 1,04,16,556 టన్నులకు పడిపోయినట్లు వివరించింది. 2023-24 నూనెల సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో, మొత్తం పామాయిల్ దిగుమతులు 4శాతం తగ్గి 68,45,097 టన్నులకు చేరింది. ఇది అంతకుముందు సంవ త్సరంలో 71,17,834 టన్నులుగా ఉంది. అయితే సాఫ్ట్ ఆయిల్ దిగుమతులు 50,04,877 టన్నుల నుంచి 50,90,131టన్నులకు పెరిగాయి. ఇండియాకు ఇండోనేషియా, మలేషియా నుంచి ముడి పామాయిల్, బ్రెజిల్, అర్జెంటినా నుంచి సోయాబీన్ నూనె, రష్యా, ఉక్రెయిన్,రొమేనియా,అర్జెంటీనా నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతి అవుతోంది.



## ఓలా షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 16:** విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ షేర్లు శుక్రవారం పరుగులు తీశాయి. లిస్టింగ్ సమయంలో ఫ్లాట్‌గానే మొదలైన ఈ షేరు కొన్ని రోజులుగా లాభపడుతూ వస్తోంది. తాజాగా విద్యుత్ వాహన విభాగంలో కొత్తగా మోటార్ సైకిళ్లను తీసుకురానున్నట్లు ఆ కంపెనీ ప్రకటించడం స్టాక్ తాజా పరుగుకు కారణమైంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆదాయంలో పెరుగుదల నమోదు చేయడమూ స్టాక్‌లో పెరుగుదల నమోదైంది. శుక్రవారం బిఎస్ఇలో ఈ స్టాక్ 19.99శాతం లాభపడి 132.76 వద్ద అప్పర్ సర్క్యూట్‌కు చేరింది. అటు ఎన్ఎస్ఇలోనూ 20శాతం లాభపడి రూ.133.08 వద్ద అప్పర్ సర్క్యూట్‌ను టచ్ చేసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.58,558.18కోట్లుగా నమోదైంది. ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ షేర్లు ఆగస్టు 9న మార్కెట్‌లో లిస్టయిన విషయంవిదితమే. ఇష్యూధర రూ.76 కాగా, ఓ మోస్తరు ప్రీమియంతో మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత వరుస లాభాలతో స్టాక్ విలువ ఏకంగా 75శాతం మేర పెరిగింది.




# వాణిజ్యం


## పెరిగిన రష్యా ముడి చమురు దిగుమతులు




**మాస్కో, ఆగస్టు 16:** భారత్ గత రెండు నెలల్లో రష్యా నుంచి గరిష్ట స్థాయిలో ముడి చమురును దిగుమతి చేసుకుందని ఒక నివేదిక పేర్కొంది. అత్యధికంగా జూన్‌లో, రోజుకు 1.93 మిలియన్ బ్యారెల్స్ (బిపిడి) ముడి చమురు దిగుమతులు జరిగాయి. అయితే జులైలో ఇది 1.81 మిలియన్ బ్యారెల్స్‌కు తగ్గినప్పటికీ, ఇతర నెలలో పోలిస్తే ఈ రెండు నెలల్లో రష్యా నుంచి భారత్‌కు అధికంగా ముడిచమురు సరఫరా అయింది. మరోవైపు భారత్‌కు అతిపెద్ద సాంప్రదాయ సరఫరాదారులుగా ఉన్న ఇరాక్, సౌదీ అరేబియా నుంచి ముడి చమురు దిగుమతులు కనిష్టస్థాయికి చేరడం విశేషం. డేటా ప్రకారం జూన్ నెలలో సౌదీ అరేబియా నుంచి భారత్‌కు ముడిచమురు సరఫరా 4,54,000 బిపిడిలుగా ఉంది. జులైలో 6,06,000 బిపిడిగా నమోదైంది. అదే ఇరాక్ నుంచి భారత్‌కు జూన్‌లో 8,01,000 బిపిడిలు, జులైలో 6,03,000 బిపిడిల చమురు సరఫరా అయింది. 2022లో ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం ప్రారరంభమైనప్పటి నుంచి రష్యా భారత్‌కు అతిపెద్ద ముడిసరఫరాదారుగా మారింది. పశ్చిమదేశాలు రష్యాపై ఆంక్షలు విధించిన తర్వాత ఆ దేశం భారత్‌కు అతితక్కువ ధరలకు ముడి చమురును అందిస్తోంది. దాంతో భారత కంపెనీలు తమ వ్యయం చాలా వరకు తగ్గుతుందని భావిస్తూ, ఇరాన్, సౌదీ అరేబియా నుంచి కాకుండా రష్యా చమురును కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. దీని ఫలితంగా భారత్‌కు రష్యా ముడిచమురు అధికస్థాయిలో సరఫరా అవుతుంది.

## జులైలో ఫండ్స్ పెట్టుబడుల వెల్లువ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** మ్యూచువల్‌ఫండ్లలో పెట్టుబడులు పెరుగుతోన్నాయి. జులైలో దాదాపు ఎనిమిది ఈక్విటీ, ఈక్విటీ-ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌లోకి రూ.3వేల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయి. ఫండ్స్ నిర్వహించే ఆస్తుల ఆధారంగా అతిపెద్ద మిడ్‌క్యాప్ ఫండ్ అయిన హెచ్‌డిఎఫ్‌సి మిడ్-క్యాప్ ఆపర్చునిటీస్ ఫండ్ నెలవారీ ప్రాతిపదికన అత్యధికంగా రూ.4,812 కోట్ల పెట్టుబడిని ఆకర్షించింది. ఈ పథకం జూన్‌లో రూ.70,569 కోట్ల ఎయుఎంను కలిగి ఉంది. ఇది ఇప్పుడు జులైలో రూ.75,382 కోట్లకు పెరిగింది. పరాగ్ పారిఖ్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ నెలవారీ ప్రాతిపదికన రూ.4,255 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఈ పథకం జూన్‌లో రూ.71,700 కోట్లకుగాను జులైలో రూ.75,956 కోట్లకు చేరింది. జులైలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్‌లోకి రూ.4,145 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ పథకం జూన్‌లో రూ.89,903 కోట్లకుగాను జులైలో రూ.94,048 కోట్లకు పెరిగింది.నిప్పాన్‌ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ నెలవారీ ప్రాతిపదికన మొత్తం రూ.3,903 కోట్ల ఇన్‌ఫ్లోను పొందింది. జూన్‌లో రూ.56,468 కోట్లతో పోలిస్తే జులైలో ఈ పథకం మొత్తం రూ.60,372 కోట్లకు పెరిగింది. కోటాక్ ఈక్విటీ ఆర్బిట్రేజ్ ఫండ్‌ను నెలవారీ ప్రాతిపదికన మొత్తం రూ.3,570 కోట్ల ఇన్‌ఫ్లో వచ్చింది. పథకం ఎయుఎం జూన్‌లో రూ.47,999 కోట్ల నుంచి జులైలో రూ.51,569 కోట్లకు పెరిగింది. ఎస్‌బిఐ కాంట్రా ఫండ్ నెలవారీ ప్రాతిపదికన మొత్తం రూ.3,479 కోట్లను అందుకుంది. ఈ పథకం జూన్‌లో రూ.34,366 కోట్లకుగాను జులైలో 37,845 కోట్ల రూపాయలకు చేరింది.




## మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్

### గీతా గోపీనాథ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత్ ఆర్థికంగా అంచనాలకు మించి అభివృద్ధి చెందుతోందని అంతర్జాతీయ ద్రవ్యనిధి ఫస్ట్ డిప్యూటీ ఎండి గీతా గోపీనాథ్ అభిప్రాయపడ్డారు. ఆమె తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ వృద్ధి వేగానికి వేర్వేరు కారణాలున్నాయన్నారు. 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆమె అంచనా వేశారు. గత ఆర్థిక సంవత్సరంలో అంచనాల కంటే మెరుగైన వృద్ధిరేటును భారత్ నమోదు చేసింది. దానిని కొనసాగించేందుకు తీసుకొనే చర్యలు ఈ యేడాది మా అంచనాలను ప్రభావితం చేస్తాయి. దీంతో పాటు దేశంలో ప్రైవేటు వ్యయాలు కూడా బాగా పుంజుకొన్నట్లు మేం గమనించాం' అని గీతా వెల్లడించారు. 'గతేడాది ప్రైవేట్ వ్యయాల వృద్ధి 4శాతం మాత్రమే ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యయాలు కోలుకొని పెరిగేకొద్దీ ఇది కూడా వృద్ధి చెందుతుంది. ద్విచక్ర వాహనాల విక్రయాలు, ఎఫ్ఎంసిజి విక్రయాలు బాగా పుంజుకొన్నాయి. దీనికివర్షాలు కూడా తోడవడంతో మంచి పంట ఉత్పత్తి సాధ్య మవుతుంది. ఫలితంగా వ్యవసాయ ఆదాయం పెరిగే గ్రామీణ వినిమయం పుంజుకొంటుంది. మా అంచనాలకు మూలాలు ఇవే' అని ఐఎంఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ వెల్లడించారు. భారత్‌లో ఎఫ్ఎంసిజి, ద్విచక్ర వాహన విక్రయాలు, అనుకూలమైన వర్షాల డేటా ఆధారంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఐఎంఎఫ్ భారర వృద్ధిరేటు అంచనాలను 7శాతానికి పెంచింది. ఈ యేడాది ఆర్థిక సర్వేలో ప్రభుత్వం ఇచ్చిన 6.5 శాతం కంటే ఇది అధికం కావడం విశేషం.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.